mn 1 BZ_mn 1 BZ.qxd 11/29/2025 12:48 AM Page 1

epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM
29-11-2025
శనివారం సంపుటి: 31 సంచిక: 298
పేజీలు: 12
వెల: 6.50
విజయవాడ
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
srisharanamedia.in

: fb.com/vaartha Digital



## గోవాలో 77 అడుగుల రాముడి కాంస్య విగ్రహం

ఆవిష్కరించిన ప్రధాని మోడీ, పాల్గొన్న గవర్నర్ అశోక్ గజపతిరాజు, సిఎం ప్రమోద్ సావంత్ 5లో

# మన 'సుదర్శనం' శత్రు సంహారకం

## నయా భారత్ ఎవరికీ తలవంచదు..

ఉడుపిలో శ్రీకృష్ణ మందిరాన్ని సందర్శించి లక్షగళ గీతాపారాయణంలో పాల్గొన్న ప్రధాని మోడీ

ప్రధానికి 'భారత భాగ్యవిధాత' బిరుదు ప్రదానం

**ఉడుపి, నవంబరు 28:** నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. 'ఆపరేషన్ సుదర్శన్ చక్ర' దేశానికి భద్రత వలయాన్ని అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందన్నారు. శుక్రవారం కర్ణాటకలోని ఉడిపిలో ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం. ధర్మో రక్షతి రక్షి తః అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి తాము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను >>2



శుక్రవారం ఉడుపిలోని శ్రీకృష్ణ మఠంలో ప్రధాని మోడీకి 'భారత భాగ్య విధాత' బిరుదు ప్రదానం చేస్తున్న దృశ్యం

# రైతుకు బాసటగా బ్యాంకులు



శుక్రవారం అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి పెమ్మసాని, డి.సీఎం పవన్, లోకేష్ తదితరులు

అమరావతిలో 15పైగా బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపన చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

రాష్ట్ర ప్రభుత్వంతో ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఒప్పందం

అమరావతిలాంటి రాజధాని అసాధారణం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి, విశ్వవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ అవతరించబోతున్నాయని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి అంతా గర్వపడాలని కేంద్ర మంత్రి తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. బ్యాంకు రీజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయటం కాదని, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని సూచించారు. బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఎన్నో సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా బ్యాంకర్లు కృషి చేయాలని వెల్లడించారు. అమరావతిలో 15కుపైగా బ్యాంకులు, ప్రభుత్వ రంగ బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాజధానిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, నాబార్డ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ, ఎల్ఐసీ, న్యూ ఇండియా అసురెన్స్ లిమిటెడ్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. అనంతరం జరిగిన సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషమన్నారు. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదని ప్రశంసించారు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ కూడా సహకరిస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటిదన్నారు. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలువస్తున్నాయన్నారు. 15 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా >>2



శుక్రవారం కేబినెట్ సమావేశ వివరాలు మీడియాకు వెల్లడిస్తున్న మంత్రి పార్థసారథి

అమరావతికి ప్రపంచగుర్తింపు తేవాలి

మార్క్‌ఫెడ్ ద్వారా రూ.5వేలకోట్ల రుణానికి కేబినెట్ ఆమోదం

ఎస్వీ వర్సిటీలో పశుసంపద పరిశోధనా కేంద్రం ఏర్పాటు


## రెండో విడత భూసేకరణకు

# కేబినెట్ ఆమోదం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని తమ ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఏపీ చంద్రబాబునాయుడు అన్నారు. ఎక్కడా అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పం సడలిపోకూడదని ఆయన స్పష్టం చేసారు. రాయలసీమ అభివృద్ధి పట్ల రైతులులో సంతోషకర వాతావరణం ఉండాలన్నారు. రెవెన్యూ వ్యవస్థను మార్చుకోవాలన్నారు. 26 అంశాలకు కీలక అజెండా ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ బేటీలో కీలకంగా రాజధాని అమరావతి పరిధిలో 2వ దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. 7గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది మంత్రి వర్గ సమావేశం అనంతరం కేబినెట్ ఆమోదించిన అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశం నిర్వహించి వివరించారు. ప్రతి ఇంటిపై రూఫ్ టాప్ ఏర్పాటు చేసేందుకు ఏపీ డిస్కంలు రూ.3762.26 కోట్లు రుణం పొందేందుకు ఆమోదం తెలిపింది. భారత్ నెట్ ప్రోగ్రాం అమలు కోసం కొత్త ఎస్పీవీ ఏర్పాటు కోసం త్వరితగతిన టెండర్లు పిలిచే ప్రతిపాదనకు అనుమతిచ్చింది, భారత్ నెట్, ఏపీ ఎస్ఎఫ్ ఎల్‌లు కలిపి అత్యుత్తమ సేవలతో హైస్పీడ్ >>2

## జోగి బ్రదర్స్ కస్టడీ 30 దాకా పొడిగింపు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపానేత, మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాములను సిట్ అధికారులు నిన్న విచారించారు. నాలుగు రోజుల కస్టడీలో భాగంగా విజయవాడలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వీరిని సుదీర్ఘంగా ప్రశ్నించారు. అధికారుల ప్రశ్నలకు జోగి సోదరులు ఉక్కిరిబిక్కిరి అయినట్లు సమాచారం. సిట్ అధికారులు ఇద్దరికీ కలిపి సుమారు 100 ప్రశ్నలు సంధించగా, జోగి రమేశ్ కొన్నింటికి మాత్రమే సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు డొంకతిరుగుడుగా బదులివ్వగా, ఇంకొన్నింటికి పూర్తిగా మౌనం వహించినట్లు సమాచారం. ముఖ్యంగా ఈ కేసులోని ఇతర నిందితులైన అద్దేపల్లి జనార్దనరావు, జగన్మోహనరావులతో జరిపిన ఫోన్‌కాల్స్‌పై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. గత మూడు నెలల్లో జోగి, >>2



## డిసెంబర్ 4న పుతిన్ రాక

రష్యా అధ్యక్షునితో ద్వైపాక్షిక చర్చలు జరుపనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. 23వ ఇండో-రష్యా వార్షిక సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌లో పర్యటించనున్నారు. రష్యా ఇంధనాన్ని దిగు >>2

## కౌన్సిల్ చైర్మన్ చర్య

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా ఆమోదంలో జాప్యంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

కోర్టుకు రూ.10వేలు చెల్లించిన చైర్మన్ మోషేనురాజు

**విజయవాడ.నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖని ఆమోదించడంలో ఏపీ శాసనమండలి చైర్మన్ వైఖరిని రాష్ట్రహైకోర్టు తప్పుబట్టింది. తన పదవికి రాజీనామా చేస్తూ శాసనమండలి చైర్మన్ మోషేనురాజుకు లేఖ రాశారు. అయితే ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడాదిపాటు పెండింగ్‌లో ఉంచడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఆయన చర్యలు చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. విచక్షణాధికారం పేరుతో సహేతుక సమయంలో సరైన నిర్ణయం వెల్లడించకపోవడం విచారణ ప్రక్రియను దుర్వినియోగం చేయడంతో పాటు వెడ్నెస్‌బరీ సూత్రానికి, అధికరణ 14కు విరుద్ధమని పేర్కొంది. జయమంగళ వెంకటరమణ 2024 నవంబర్ 23న చైర్మన్‌కు రాజీనామా సమర్పించారని గుర్తు చేసింది. విచారణ నిమిత్తం 2025 నవంబర్ 28న తన ముందు హాజరు కావాలని చైర్మన్ ఆయనకు సెప్టెంబర్ 8ననోటీసు జారీ చేయడాన్ని >>2



ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట

ప్రభుత్వరంగ సంస్థల కార్యకలాపాలతో ఆర్థిక వృద్ధి: డిసిఎం పవన్

## రాష్ట్ర పునర్నిర్మాణానికి

# కేంద్రం ఎనలేని సాయం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర పురోగతి కోసం వేస్తున్న ప్రతి అడుగులో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం అందిస్తోన్న ప్రోత్సాహం ఎంతో విలువైనదనికేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సాయం కాగితాల లెక్కల్లో కరిగిపోకుండా, జరుగుతున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికీ కనబడేలా జవాబుదారీతనంతో మా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అమరావతిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలు నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఎల్ఐసీ లాంటి 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలు ఒకేసారి, ఒకే చోట కొలువుదీరనుండటం చాలా అరుదు ఆర్థిక కేంద్రంగా అమరావతి అవతరిస్తుంది. **నేడు పునాది వేసిన బ్యాంకింగ్ స్ట్రీట్:** అమరావతి నగరానికి ఆర్థిక శక్తినిచ్చే అతిపెద్ద అడుగు అన్నారు. ప్రధాన బ్యాంకుల కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు ఒకే చోట కొలువుదీరడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపార లావాదేవీలు వేగం పుంజుకుంటాయి అన్నారు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. ఆ విశ్వాసం అమరావతిని ఆర్థిక కేంద్రంగా నిలబెడుతుంది. ఈ ఆర్థిక సంస్థల ఏర్పాటు ద్వారా రాజధానికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు >>2

## పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై

# నిషేధం ఎత్తివేత

తదుపరి ఆదేశాలు వెలువడే దాకా అమలు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకూ ఇవే అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌ను ఆదేశించింది. పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఇందుకు సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ప్రస్తుత పదవీ కాలం 2026 మార్చి నాటికి ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖ సైతం రాశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని ప్రభుత్వానికి ఈ ఏడాది అక్టోబరు 22న లేఖ రాశారు. స్థానిక ఎన్నికలకు ముందు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తుంటారు. కమిషనర్ లేఖపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం ఒక పంచాయతీని రెండుగా చేయడం, ఒక పంచాయతీలో గ్రామాలను మరో పంచాయతీలో కలపడం, రెండు పంచాయతీలను విలీనం చేయడం, పంచాయతీలను సమీప పుర, నగరపాలక సంస్థల్లో కలపడం వంటివి చేస్తారు. ఇందుకోసం పాలకవర్గ సభ్యులు తీర్మానాలు చేయాలి. ప్రస్తుతమున్న లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థలు పంచాయతీల >>2



## ఉత్తరవాయువ్య దిశగా

# 'దిత్వా' తుఫాన్

పుదుచ్చేరికి 410కి.మీదూరంలో కేంద్రీకృతం

దక్షిణకోస్తా వెంబడి గంటకు 70 కి.మీ వేగంతో ఈదురుగాలులు

రేపు నెల్లూరు, కడప, అన్నయ్య, చిత్తూరు జిల్లాలకు భారీ వర్ష సూచన

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ఉత్తరవాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది పుదుచ్చేరికి 410 కి.మీ., చెన్నైకి 510 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. తుపాన్ గడిచిన 6గంటల్లో 3కి.మీ వేగంతో కదిలిందని వెల్లడించారు. ఎల్లుండి తెల్లవారుజామునకు తీవ్రవాయుగుండంగా తమిళ >>2

29-11pg2exHMNWJQE_29-11pg2exHMNWJQE.qxd 11/29/2025 12:56 AM Page 1





గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మొదటి బహుమతి పొందిన రాష్ట్ర శకటం

గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో

# రాష్ట్ర శకటానికి ప్రథమ బహుమతి

## రాష్ట్ర చలన చిత్ర టి.వి,నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గోవాలో ఈ నెల 20 నుండి 28 వరకునిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం2025 లో ప్రదర్శించిన రాష్ట్ర శకటం మొదటి బహుమతిని కైవసం చేసుకుందని రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 20 శకటాలు ఈ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉత్సవాలు ముగింపు రోజైన శుక్రవారం శకటాలకు ప్రద ర్శనల ఆధారంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటిం చారన్నారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మన రాష్ట్ర శకటం ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ నుండి మొట్టమొదటిసారిగా హర్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతి వృత్తం తో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసినందుకు రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి లభించగా, రెండో బహుమతి కర్నాటకకు చెందిన హోంబుల్ మూవీ మేకర్స్ కు, మూడవ బహుమతి గోవాకు చెందిన వేవ్స్ ఓటీటీ శకటాలకు లభించిందన్నారు. మన శకటంలో ముఖ్యంగా రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ ఆఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. రాష్ట్ర శకటం మొదటి బహుమతికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్, సిబ్బంది, శకట రూపకర్త శిరీష అడ్వర్టైజ్ మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గురుబాబు లను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అభినందించారు.

# రైతుకు బాసటగా బ్యాంకులు

>> న్నాయన్నారు.ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయమన్నారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదన్నారు.బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్ధిక ప్రయోజనాలు కల్పించాలన్నారు.25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. మధ్యతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయన్నారు.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి.అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్ధిక ప్రయోజనాలు అందుతాయి అన్నారు.ఏపీలోని రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్‌లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి అన్నారు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని అన్నారు. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి అన్నారు.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి అన్నారు. ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు అన్నారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది అన్నారు.ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం అన్నారు. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ప్లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా అన్నారు. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఏపీఅన్నారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రూ.256 కోట్లతో నిర్మిస్తుండగా 1,000 ఉద్యోగాలు రానున్నాయి అన్నాసె సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.40కోట్లతో నిర్మిస్తుండగా 300 ఉద్యోగాలు లభించనున్నాయి అన్నారు. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) రూ.200కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 400 ఉద్యోగాలు వస్తాయి అన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.40 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా రూ.200 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు.కెనరా బ్యాంక్ రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 300 ఉద్యోగాలు లభిస్తాయిఅన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.300 కోట్లతో నిర్మిస్తుండగా 2,000 ఉద్యోగాలు లభిస్తాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 160 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.60 కోట్లతో నిర్మిస్తుండగా 300 ఉద్యోగాలు లభిస్తాయి అన్నారు. ఇండియన్ బ్యాంక్ రూ.40 కోట్లతో నిర్మిస్తుండగా 105 ఉద్యోగాలు వస్తాయి అన్నారు. నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్) రూ.90 కోట్లతో నిర్మిస్తుండగా 160 ఉద్యోగాలు రానున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.15 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 150 ఉద్యోగాలు రానున్నాయి. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్) రూ.4 కోట్లతో నిర్మిస్తుండగా 65 ఉద్యోగాలు లభిస్తాయి.

ఐడీబీఐ బ్యాంక్ రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా 215 ఉద్యోగాలు రానున్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) రూ.22 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 1,036 ఉద్యోగాలు వస్తాయి. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.93 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 150 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు. ఏపీలో పూర్వోదయ పథకం కింద 9 జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పూర్వోదయ పథకం కింద ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు రూ.39 వేల కోట్ల మేర ప్రణాళికలు ఏపీ ప్రభుత్వం రూపొందించింది.9 జిల్లాల్లోని ఉద్యాన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా బ్యాంకులు సహకరించాలని కేంద్ర ఆర్ధిక మంత్రి సూచించారు.

## 'దిత్వా' తుఫాన్

>> నాడు, పుదుచ్చేరి, దక్షి ణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొ న్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి దక్షి ణకోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దిత్వా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. సహాయక చర్యలకోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచామని ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షి ణకోస్తా తీరం వెంబడి గంటకు 50 నుంచి 70కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న రెండు రోజులు వాతావరణ వివరాలు క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు..ఈ నెల 29న చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు; ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 30నప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

## నిషేధం ఎత్తివేత

>> ప్రగతికి తీవ్ర అవరోధాలుగా మారాయి. ఫలితంగా 48 సంవత్సరాల క్రితం ఉన్న సిబ్బంది నమూనాయే ఇప్పటికీ అమల్లో ఉంది. గతంలో అమలు చేసిన క్లస్టర్ విధానంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. పంచాయతీల గ్రేడ్ల నిర్ణయానికి గతంలో ఆదాయాన్ని ప్రాతిపదికగా చేసుకున్నారు.పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పనే ప్రధాన లక్ష్యంగా వ్యవస్థలో మార్పులను చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యాలయా ల్లోనూ పౌర సేవలు సత్వరం అందేలా పునర్ వ్యవస్థీకరిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్‌కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ తదితరులుతో ఆయన సమావేశం

## డిసెంబర్ 4న పుతిన్ రాక

>> మతి చేస్తున్న నేపథ్యంలో భారత్‌పై అమెరికా వాణిజ్య ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంలో పుతిన్ రాక ప్రత్యేకత సంతరించుకోనున్నది. భారత్ పర్యటనలో మోడీ, పుతిన్ మధ్య చర్చలు జరగనున్నాయి. రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి ముర్ము రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకనున్నారు. పుతిన్ రాకతో ద్వైపాక్షిక కార్యకలాపాలు మెరుగుపడతాయన్నారు.జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో ఆగస్టులో జరిగిన సమావేశంలో పుతిన్ పర్యటన గురించి ప్రకటన చేశారు. సెప్టెంబరులో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ భేటీలో మోడీ, పుతిన్ చర్చలు జరిపారు.

## అమరావతిని ఆపడానికి లైట్ స్విచ్ కాదు: మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని ఆపడానికి అది ఎవరి ఇంట్లోనో లైట్ స్విచ్ కాదని.. పవర్ ఫుల్ ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన రాజధాని అని మంత్రి లోకేష్ అన్నారు. శుక్రవారం రాజధానిలో బ్యాం కులు, భీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

## కేబినెట్ ఆమోదం

>> ఇంటర్నెట్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో 16 మంది సిబ్బంది నియామకానికి అలానే పోలవరం ప్రాజెక్ట పరిధిలో పలు పనులు పూర్తి కోసం రూ.524.85 కోట్ల మంజూరుకు క్యాబినెట్ అనుమతి లభించిందని మంత్రి కొలుసు వివరించారు. చిత్తూరు మంగసముద్రంలో 8.8 ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు భూమిని ఉచితంగా బదిలీకి నిర్ణయం తీసుకుంది. భూ యజమాని చనిపోతే వారి భూమిని వారసులకు పంపకాలు చేసేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వెసులుబాటు ఇంకా వారసులు కేవలం 100 రూపాయలో రిజిస్టార్ డ్యాక్యుమెంట్ తో వారసత్వ భూములు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి లభించింది. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కళాశాలల్లో రాష్ట్రంలోని తెలుగు విద్యార్థులకు గతంలో 35 శాతం సీట్లు మాత్రమే అందుబాటులో ఉండగా ప్రస్తుతం మార్పులు చేసి 50 శాతం సీట్లు రిజర్వు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలోని బోధనాసుపత్రుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం 70:30 ఉంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. పీపీపీ విధానంలోని బోధనాసుపత్రుల్లో ఓపీ 100 శాతం మెడిసిన్ సహా వైద్యం ఉచితంగా అందించాలని, 625 పడకల బోధనా ఆస్పత్రుల్లో 70 శాతం బెడ్లు పేదలకు ఉచితంగా అందుబాటులో ఉంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆస్పత్రుల్లోని 30 శాతం పీపీపీ విధానంలో నిర్మించిన వారు ఫీజులు వసూలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కళాశాలలకు ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆస్పత్రిగా పేరు పెట్టాలని నిర్ణయించింది. ఆయూష్ హెల్త్ కేర్‌ను అలోపతి హెల్త్ కేర్‌కు సమానంగా అభివృద్ధి చేయాలని అలానే ఆయుష్ మం దులను లీగల్ గా విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేందుకు చట్ట సవరణకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు వివరించారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

>> ఆక్షేపించింది. జయమంగళ రాజీనామాపై నాలుగు వారాల్లో విచారణ ముగించాలి. అలాగే దీనిపై సరైన నిర్ణయం ప్రకటించాలని ఛైర్మన్‌ను ఆదేశించింది. వైఎస్సార్సీపీ తరఫున ఎమ్మెల్సీగా వెంకటరమణ గెలుపొందారు. 2024 నవంబర్‌లో తాను ఇచ్చిన రాజీనామా లేఖపై శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు నిర్ణయం తీసుకోలేదంటూ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఇటీవల ఈ వ్యాజ్యంపై వాదనలు ముగియడంతో న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వు చేశారు. నిన్న (గురువారం) నిర్ణయాన్ని వెల్లడించారు. సభ్యులు సమర్పించిన రాజీనామాలపై స్పీకర్ లేదా ఛైర్మన్ సభ్యులు నుంచి వివరణ తీసుకోవాలి. తర్వాత 15 రోజుల్లో, గరిష్ఠంగా నెలలో ఏదో ఒక నిర్ణయం వెల్లడించాలి. మండలి ఛైర్మన్ చర్య పార్లమెంట్‌లో జరిగిన చర్చల ఆధారంగా తీసుకు వచ్చిన 33వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి ఇది విరుద్ధం. చట్టం కంటే చట్టాలు చేసే వాళ్లు ఎక్కువేమి కాదు. చట్టసభల్లో స్పీకర్, ఛైర్మన్ నిష్పాక్షి కంగా వ్యవహరిస్తారని రాజ్యాంగం వారి పై అపారమైన నమ్మకాన్ని ఉంచింది. ఈ నేపథ్యంలో వారి తీసుకునే నిర్ణయం అనేది విచక్షణాధికారంగా ఏకపక్ష మార్గంగా ఉండకూడదు. రాజీనామాపై ఏపీ మండలి ఛైర్మన్ సకాలంలో నిర్ణయం తీసుకోకపోవడం సహేతుకం, సమర్థనీయం కాదు అని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజీనామా స్వచ్ఛందంగా చేశారా లేదా అని విచారణ చేసే అధికార పరిధి మాత్రమే ఛైర్మన్‌కు ఉంది. అంతేగానీ దాన్ని కోర్టు నిరోధించలేదని న్యాయమూర్తి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఎమ్మెల్సీ జయమంగళ వ్యాజ్యంలో కౌంటర్ వేయడంలో మోషేనురాజు జాప్యం చేయడంపై హైకోర్టు గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ.10 వేలు ఖర్చులు చెల్లించాలనే షరతుతో కౌంటర్ దాఖలుకు అనుమతి ఇచ్చింది. ఏపీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి పేరు మీద ఆ సొమ్ము జమ చేయాలని అప్పట్లో స్పష్టం చేసింది. ఆ సొమ్ముతో సంఘం గ్రంథాలయంలో న్యాయ గ్రంథాలు కొని ఉంచాలని అధ్యక్షుడిని ఆదేశిస్తూ సెప్టెంబర్ 16న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఛైర్మన్ రూ.10,000 న్యాయవాదుల సంఘానికి చెల్లించారు.


లక్ష గళ గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులు


శుక్రవారం ఉడుపిలోని శ్రీకృష్ణ మఠంలో లక్ష గళ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## మన 'సుదర్శనం' శత్రు సంహారకం

>> దీని ద్వారా శత్రువులు మన దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది" అని ప్రధాని మోడీ అన్నారు. **లక్ష కంఠ భగవద్గీత పారాతాయణం:** అంతకు ముందు ఉడుపిలో ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించారు. దారిపొడవునా స్థానికులు మోడీపై పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. లక్ష కంఠ భగవద్గీత పారాయణలో ప్రధాని తన గొంతు కలిపారు. గీతలోని 10 శ్లోకాలను మోడీ అలవోకగా పఠించారు. లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాల్గొన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ మాట్లాడుతూ, ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు. మోడీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ "భారత భాగ్య విధాత" అనే బిరుదును ప్రదానం చేశారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, ఉడిపి రావడం తనకు ఎంతో ప్రత్యేకమైనదిగా భావిస్తున్నానని అన్నారు. విశ్వేశ తీర్థ స్వామీజీ అయోధ్య ఆలయ ఉద్యమానికి మార్గదర్శకం చేశారని చెప్పారు. అది ఈరోజు అయోధ్యలో పతాక ఆవిష్కరణ దారితీసిందని అన్నారు.

**కనక మండప దర్శనం**

ప్రధాని తన పర్యటనలో చారిత్రక కనక మండపాన్ని దర్శించారు. 14 15వ శతాబ్దం నాటి ప్రఖ్యాత సంకీర్తనాచార్యులు కనకదాసుకు ప్రధాని పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కృష్ణమందిరం ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం. అనంతరం శ్రీకృష్ణ టెంపుల్ కాంప్లెక్స్‌కు వెళ్లారు. పర్యాయ పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ, మఠం దివాన్, సీనియర్ అధికారులు ప్రధానికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వెండి పొదిగిన తులసీమాల, ముద్రలను ప్రధానికి అందజేశారు.

# ఎపి బలోపేతానికి సహకరించండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఆర్థికాభివృద్ధిని బలోపేతానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సతారామన్‌తో సిఎం చంద్రబాబు బేటీ అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్,నారాయణ,పయ్యావుల హాజరయ్యారు. ఈ సమావేశంలో అమరావతిలో జరుగుతున్న ప్రాజెక్టులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సమావేశానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్ , నారాయణ, పయ్యావుల హాజరయ్యారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులపై సీఎం ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాజధాని అమరావతికి మరింత ఆర్థికసాయం అందించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రానికి అన్ని విధాలా సహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి అభివృద్ధిపై, పలు ప్రాజెక్టుల గురించి చర్చించారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతా రామన్‌తో ఏపీఛాంబరు ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మర్యాదపూ ర్వకంగా సమావేశమయ్యారు.

## సీనియర్ కమాండర్ సహా 11 మంది మావోయిస్టులు లొంగుబాటు

### వారిపై రూ.89లక్షల రివార్డు

**రాయ్‌పూర్, నవంబరు 28:** మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసి) జోన్ సీనియర్ కమాండర్ సహా 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శుక్రవారం గడ్చిరోలి డిఐజి అంకిత్ గోయెల్ ఎదుట లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. స్పెషల్ జోనల్ కమిటీ (ఎస్‌జెడ్‌సి) సభ్యుడు అనంత్ అలియాస్ వికాస్, అనిల్, నవ్‌జోత్ నాగ్‌పురే, ఉన్నారు. రమేష్ సాయన్న, భాస్కర్ లింగవ్వ, రామస్వామి వంటి బహుళ మారుపేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అతని అసలు పేరు వినోద్ సాయన్న అని, ఇటీవల కాలంలో ఎంఎంసి జోన్ నుండి లొంగిపోయిన అత్యంత ముఖ్యమైన వ్యక్తులతో ఒకరు అని గడ్చిరోలి పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ప్రత్యేక శిబిరంలో గడ్చిరోలి రేంజ్ డిఐజి అంకిత్ గోయల్ సమక్షంలో లొంగిపోయారని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర ప్రభుత్వం మొత్తం 11 మంది మావోయిస్టులకు కలిపి రూ.89లక్షల రివార్డును ప్రకటించింది.లొంగిపోయిన మావోయిస్టులలో డివిజనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, అనంత్ స్క్వాడ్ సభ్యులు ఉన్నారని తెలిపారు.

వారు అనేక ఏళ్లుగా దరేకాసా అడవులు, గోండియా– బాలఘాట్ –రాజ్‌నందగావ్ బెల్ట్ పరిసర ప్రాంతాలలో చురుకుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయి స్టులు ఏకే47 రైఫిల్, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మ్యాగ్జైన్‌లు, రౌండ్లతో కూడిన ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, 303 రైఫిల్,సింగిల్–షాట్ తుపాకులు,డిటోనేటర్లు తదితరమారణాయుధాలను పోలీ సులకు అందజేశారు. ఆయుధాలనుఫోరెన్సిక్ విశ్లేషణకోసం పంపనున్నట్లు గడ్చిరోలి పోలీసులు తెలిపారు.

## జంట హత్యల కేసు..పిన్నెల్లి సోదరులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎంఎల్ఏ పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటీషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంతర బెయిలును మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్,జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరుకలు ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విచారణకు సహకరించాలని సుప్రీం కోర్టు చెప్పినా సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలను ట్యాంపరింగ్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వ తరపున్యాయవాదులకు కోర్టుకు వివరించారు.

## వారం - వర్జ్యం

29-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
నవమి రా.11.10
పూర్వాభాద్ర రా.2.19,అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.8.54-10.28
దు.ఉ.6.20-7.53
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారఫలం

**మేషం:**వ్యాపారస్థులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. ఉద్యోగస్తులకు బదిలీల సూచన. మిత్రుల కలయిక.

**వృషభం:** రాజకీయ రంగ ప్రవేశం చేయాలను కునే మీ ఆలోచనలు బలపడతాయి. ఆహ్వానాలు అందుకుంటాయి.

**మిథునం:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటాయి.

**కర్కాటకం:**ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:**దీర్ఘకాలిక ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఆదాయ, వ్యయాలు సరి సమానంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**కన్య :**ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కార్యాలయంలో ప్రతికూలం. వాతావరణం నెలకొంటుంది,

**తుల :** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తారు. సంతానంలో వస్తున్న మార్పులు ఆలోచింప చేస్తాయి. వ్యాపారంలో అనుకూలత.

**ధనుస్సు:** సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం. ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులను కలిసి ఆనందగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 30 దాకా పొడిగింపు

>> అద్దేపల్లి సోదరుల మధ్య వందలాది ఫోన్ కాల్స్ జరిగినట్టు గుర్తించిన ఎక్సైజ్ పోలీసులు, ఆ కాల్ డేటాను వారి ముందుంచి ప్రశ్నించారు. అయితే, ఒకే వీధిలో ఉంటాం కాబట్టి యోగక్షేమాలు కనుక్కోవడానికే ఫోన్లు చేసుకున్నామని వారు చెప్పినట్టు తెలిసింది. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం వ్యవహారం బయటపడటానికి ముందు తాను జోగి రమేశ్‌ను కలిశానని అద్దేపల్లి జనార్ధనరావు విచారణలో వెల్లడించారు. ఈ అంశంపై ప్రశ్నించగా వారు ఖండించినట్లు తెలుస్తోంది. అలాగే, ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద జోగి రాము తీసుకున్న రూ.9 లక్షల విషయంపై ప్రశ్నించగా తాను చాలా ఏళ్లుగా అటువైపే వెళ్లలేదని రాము చెప్పినట్టు తెలిసింది. విచారణ అనంతరం ఇద్దరికీ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, జిల్లా జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, జోగి సోదరుల కస్టడీని విజయవాడ కోర్టు మరో రోజు పొడిగించింది. వీరిని నెల్లూరు జైలు నుంచి విజయవాడకు తీసుకురావడానికి తొలిరోజు సమయం మొత్తం ప్రయాణానికే సరిపోయిందని, విచారణకు మరో రోజు గడువు కావాలని ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది. దీంతో వీరి కస్టడీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనుంది.

## కేంద్రం ఎనలేని సాయం

>> సుమారు 6,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మాటకు కట్టుబడి 34,915 ఎకరాల భూములు రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇచ్చిన రైతుల నమ్మకమే అమరావతికి నగరానికి పునాది. నేడు పునాది వేసింది కేవలం భవనాలకు కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు పడిన పునాది ఇది. అమరావతి ఒక ఆర్థిక కేన్ద్రం, విద్యా కేంద్రం, ఒక పరిశోధన కేంద్రం, ఒక మంచి పరిపాలనా కేంద్రంగా ఎదగడానికి నేటి పునాది ఎంతో బలం చేకూరుస్తుంది అన్నారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోంది. ఎన్నో ప్రధాన ప్రాజెక్టులకు కేంద్రం అండగా నిలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో విశాఖలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీటి ద్వారా దాదాపు 7.5లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతి పునర్నిర్మాణ పనులు రూ. 1.7 లక్షల కోట్లతో ప్రారంభమయ్యాయి. కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలోప్రధాన మంత్రి రూ. 13,429కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.11వేల కోట్ల ఆర్థిక సహాయ ప్యాకేజీకి కేంద్రం ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరానికి రూ. 12,500కోట్లు, అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 15వేల కోట్లు ఆర్థిక సాయాన్ని సమకూర్చిరారు. రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్న పీఎంమోదీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రత్యేకధన్యవాదాలు" అన్నారు.

29-11Pg3exHMNWJQEP_29-11Pg3exHMNWJQEP.qxd 11/28/2025 11:52 PM Page 1



# స్లీప్‌వెల్ అగరొత్తులతో శ్వాసకోశ వ్యాధులు

**- వ్యవసాయ శాఖ తనిఖీల్లో వెల్లడి**

**విజయవాడ,నవంబరు 28,పభాతవార్త ప్రతినిధి:** దోమల నివారణకు వెలిగించే స్లీప్‌వెల్ బ్రాండ్ అగరొత్తుల్లో ప్రాణాంతకమైన మేపర్ఫ్లూత్రిన్ అనే పురుగుమందు బయటపడింది. వ్యవసాయ శాఖకు అందిన సమాచారం మేరకు విజయవాడ గుణదల లోని సాయిహనుమాన్ ఏజెన్సీలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరు లోని అషికాస్ కంపెనీ తయారు చేసిన స్లీప్‌వెల్ అగరొత్తుల నమూనాలు సేకరించారు. వాటిని హైదరాబాద్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం)కు పంపగా...మేపర్ఫూత్రిన్ అనే రసాయనం ఉన్నట్లు నిర్ధారణ అయింది. అదొక రిజిస్టర్ కాని పురుగుల మందు.ఈ అగరొత్తుల నుంచి వెలువడే పొగ పీలిస్తే శ్వాసకోస వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దీంతో విజయవాడ లోని రాధాకృష్ణమూర్తి అనే వ్యక్తికి చెందిన నిల్వ కేంద్రంలో రూ.69.24 లక్షల విలువైన సరుకునను స్వాధీనం చేసుకుని అమ్మకాల నిలుపుదలకు ఉత్తర్వులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన ప్రాంతాల్లోనూ వ్యవసాయ శాఖ తనిఖీలకు ఆదేశించింది. ఎక్కడైనా నిల్వలుంటే క్రిమిసంహారక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్లీప్‌వెల్ అగరొత్తుల కొనుగోలుపై అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటలో వినియోగదారులకు సూచించింది.

# మహాత్మా జ్యోతిరావ్ పూలేకు జగన్ నివాళి

**విజయవాడ,నవంబరు** 28,ప్రభాతవార్తప్రతినిధి: మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిని పురస్కరించుకొని వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ ఆయనకు నివాళులర్పించారు. " మహిళా విద్యను నేరంగా చూసిన రోజుల్లోనే మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు జ్యోతిరావుపూలే గారు. తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టిన దార్శనికుడు ఆయన. నేడు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు " అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే విగ్రహానికి పార్టీ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ మేయర్ రాయని భాగ్యలక్ష్మి ‌, మంగళగిరి ఇన్‌ఛార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ నేతలు హాజరయ్యారు.



**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు**

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను , అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు వీరితోపాటు పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం బిజెపి అధ్యక్షులు బొలిశెట్టి వాసు కృష్ణారావు లు కూడా మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో అమరావతి ఫైనాన్షియల్ సిటీ దేశంలో అగ్రగామిగా నిలుస్తుంది అన్నారు కూటమి ప్రభుత్వం వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తుందన్నారు రూ.1,334 కోట్లతో 15 బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. బ్యాంక్ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రజలకు వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు

# అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం

**విజయవాడ,నవంబరు** 28,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ఆమో దించింది.



**జ్యోతిరావు పూలేకి నివాళులర్పిస్తున్న మంత్రి సవిత**

# మాది బిసి పక్షపాత ప్రభుత్వం : మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో బిసి పక్షపాత ప్రభుత్వం అధికారంలో ఉందని ఎపీ మంత్రి సవిత అన్నారు.బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహ్మాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఘన నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారు ఎపీ మంత్రి సవిత అన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలేఎపీ మంత్రి సవిత అన్నారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడు అన్నారు.,తొలి బాలికలకు పాఠశాల స్థాపించిన విద్యావేత్త జ్యోతిరావు పూలే అన్నారు ఈ పాఠశాలలో అన్ని కులాలకూ ప్రవేశం కల్పించారని అన్నారు. వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు అన్నారుజన్స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించారు అన్నారు, సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని కాంక్షి ంచారు అన్నారు, బాల హత్య ప్రతిబంధక్ గృహం స్థాపించి.. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడని అన్నారు. వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవా సదనం ప్రారంభించాడన్నారు.. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్...బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని టీడీపీ స్థాపించారు అన్నారు ఎన్టీఆర్ మాదిరిగానే బీసీలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుత క్యాబినెట్ లో తనతో సహా బీసీ నాయకులకు 8 మంది మంత్రులకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబు అన్నారు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాంఅన్నారు ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్ లో బీసీలకు అత్యధిక నిధులు 48,750 వేల కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు బీసీ పక్షపాతాన్ని గమనించాలని అన్నారు,

# దిత్వా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి : హోంమంత్రి అనిత

## రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**విజయవాడ,నవంబర్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుపాను ప్రభావం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అక్కడి కలెక్టర్లు, ఎస్పీలకు తక్షణ చర్యలు తీసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు.రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు, ఈదురుగాలులు విస్తారంగా వచ్చే అవకాశముండటంతో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి స్పష్టం చేశారు.కోస్తా తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీచే అవకాశాలున్నందున ప్రమాదకర హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షి త ప్రాంతాలకు తరలించాలి అని ఆమె ఆదేశించారు. అత్యవసర సమయాల్లో తక్షణ సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. వర్షాల నేపథ్యంలో రైతాంగం వ్యవసాయ కార్యకలాపాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత సూచించారు.

# జాస్తి కృష్ణకిషోర్‌పై తదుపరి చర్యల ఉపసంహరణ

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి(ఏపీఈడీబీ) సీఈఓగా గతంలో పనిచేసిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌పై సిఐడీ కేసుకు సంబంధించిన తదుపరి చర్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఏపీఈడీబీ సీఈవోగా పనిచేసిన సమయంలో కృష్ణకిషోర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారంటూ వైకాంగ్రెస్ పార్టీ హయాంలో 2019 డిసెంబరు 15న సిఐడీ కేసు నమోదు చేసింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తగిన ఆధారాలు లేవని, కృష్ణకిషోర్ నేరానికి పాల్పడ్డారనేందుకు సాక్ష్యాలు లేవని పేర్కొంటూ 2022 జులై 13న హైకోర్టు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యం లో ఆ కేసుకు సంబంధించి ఆయనపై తదుపరి చర్యలన్నింటినీ ఉపసంహరించు కుంటూ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఒకే చోట చేనేత, హస్త కళారూపాల అమ్మకాలు

## - చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** ఒకే చోట ఆప్కో,లేపాక్షి,జీసీసి ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.దీనిలో భాగంగా ఆప్కో,లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జిసిసి ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇలాంటి వాణిజ్య సముదాయాలకు తొలి విడతగా దేశంలోని 5ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు.ఏపిలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు.రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుపతిలో వచ్చే నెల 20నుంచి చేనేత,ఎ హస్తకళల ఎగ్జిబిషన్ నిర్వహించనున్నా మన్నారు. దేశవ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపిలో వచ్చే నెల 8నుంచి 14వ తేది వరకు విజయవాడలో ఏపి చేనేత,హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా,రాష్ట్ర చేనేత,జౌళిశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా,కమీషనర్ రేఖారాణి,లేపాక్షి ఎండి విశ్వతో రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర వ్వహించారు.చేనేతలకు,హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసా తో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి లక్ష్యమన్నారు. తొలివిడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ,హైదరాబాద్,విజయవాడ, విశాఖపట్న ం, తిరుపతిలో వాణిజ్య సముదా యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు 20 నుంచి తిరుపతిలో చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుపతిలో చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఇప్పటికే విజయవాడ,గుంటూరు,రాజమండ్రి ల్లో చేనేత,హస్త కళల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశామన్నారు.వాటికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 20నుంచి జనవరి 10వ తేది వరకు 22రోజులపాటు చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ నిర్వహించనున్నామని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటినుంచే చేపట్టాలని చేనేత,లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వచ్చే నెల 8నుంచి లేపాక్షి వారోత్సవాలు వచ్చే నెల 8నుంచి దేశవ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదిన మంత్రి పాల్గొనబోతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో చేనేత,లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.

# ఇక అన్న క్యాంటీన్లకు సలహా కమిటీలు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టీడీపీ బ్రాండ్ అన్న క్యాంటీన్లలో సేవల్ని మరింత మెరుగుపర్చేందుకు వీలుగా కూటమి సర్కార్ ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 200 అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నారు. అయితే వీటిలో పలు చోట్ల ఆహార నాణ్యత, ఇతర నిర్వహణ అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రభుత్వం వీటిని సరిదిద్దే దిశగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు సలహా కమిటీలు ఏర్పాటు చేస్తూ ఇవాళ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం రాష్ట్ర స్థాయిలో ఓ సలహా కమిటీ, అలాగే ప్రతీ క్యాంటీన్ కు ఓ కమిటీ ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు, వారి బాధ్యతలు ఏ విధంగా ఉంటాయన్న అంశాలపై ప్రభుత్వం జారీ చేసిన జీవోలో వివరాలు ఇచ్చారు. త్వరలోనే ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి.ప్రతీ అన్న క్యాంటీన్ కమిటీకి చైర్మన్ గా మున్సిపల్ చైర్‌పర్సన్ లేదా కార్పొరేటర్ ఉంటారు. శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వార్డు సెక్రటరీ, వార్డు ఉమెన్ వీకర్స్ సెక్షన్ సెక్రటరీ, స్థానిక ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా గ్రూపుల ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు సంబంధిత అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్ కన్వీనర్ గా ఉంటారు. ఈ కమిటీలు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై కఠిన పర్యవేక్షణ చేస్తాయి. అలాగే రతి భోజనానికి "డైలీ ఫుడ్ టేస్ట్ టెస్ట్" నమోదు చేస్తారు.ఈ కమిటీ అన్న క్యాంటీన్ ఆపరేషన్లపై రోజువారీవారపు రికార్డులు నిర్వహిస్తుంది. సీసీటీవీ, ఎఫ్ఆర్ఎస్ వంటి టెక్నాలజీ పరికరాల పరిశీలన కూడా చేస్తారు. లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తారు. సేవల్లో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరిస్తారు. కమ్యూనిటీ భాగస్వామ్యం, వాలంటీర్ల సమన్వయంతో ప్రభుత్వ ఆమోదిత వారపు మెనూ అమలును పరిశీలిస్తారు. అన్న క్యాంటీన్లు మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.విజయవాడ గాంధీనగర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపియుడబ్ల్యూజె అనుబంధం)రాష్ట్రస్థాయి విస్తృత సమావేశానికి మంత్రి సుభాష్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ...సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని,అర్హులైన జర్నలిస్టులు అందరికి అక్రిడేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తామన్నారు.ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న జర్నలిస్టులను ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్,విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా,సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి కదలికలు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లిన ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 26వ తేదీన రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో అపరిచిత వ్యక్తి ఉప ముఖ్యమంత్రికి చేరువగా సంచరించారు. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బ తిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలోనూ, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తరవాతి కార్యక్రమాల్లో సదరు వ్యక్తి ఉప ముఖ్యమంత్రివర్యులకు సమీపంలో సంచరించారు. ఇతను రాజోలు నియోజక వర్గంలోని వైసీపీకి చెందిన కార్యకర్తగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం చేరింది. అతని వ్యవహార శైలి, కదలికలపై అనుమానం వ్యక్తమయింది. ఈ విషయాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు తీసుకువెళ్లారు. అతని కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతను చేరడంపై ఉన్న సందేహాలను జిల్లా ఎస్పీకి వివరించారు. తగిన విచారణ చేపట్టాలన్నారు.

## ఉద్రిక్తంగా మారిన విద్యార్థుల చలో విజయవాడ కార్యక్రమం

విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:ఎఐఎస్ఎఫ్ చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ .. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ చలో విజయవాడకి పిలుపునిచ్చింది. మంత్రి లోకేశ్‌తో జరిగిన సమావేశం అసంపూర్తిగా ముగిసిందని, ఏ అంశం మీదా స్పష్టమైన హామీ రాలేదని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారంగంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో షోడశ దిన సుందరకాండ పారాయణం ఆరంభం



**తిరుమల, నవంబర్28ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రపంచశాంతి, లోకక్షేమం ఆకాంక్షిస్తూ కలియుగవైకుంఠం తిరుమలలోని వసంతమండపంలో షోడశదిన సుందరకాండ పారా యణం ఆరంభమైంది. శుక్రవారం ఉదయం ఆలయానికి వెనుకవైపు వసంతమండపంలో శాస్త్రోక్తంగా పారాయణం చేపట్టారు. వేదపండితులు వైఖానస ఆగమోక్తంగా సుందరకాండ పారాయణం చేపట్టి భక్తిభావాన్ని చాటుతున్నారు. ఇదే సమయంలో ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో తొలిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆరాధన, అభిషేకం,హోమం ,అనుష్టానం నిర్వహించారు. వేదపాఠశాల ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యఅవధాని పర్యవేక్షణలో వేదపండితులు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.

## టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు తమవంతుగా భారీవిరాళాలందిస్తున్నారు. శుక్రవారం తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి కుటుంబసభ్యులు కోటిరూపాయలు విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. పద్మావతి అతిథి గృహంలో దాత విరాళాలను అందించి స్వామివారి భక్తివిశ్వాసాలు చాటుకున్నారు.

## సప్తగిరుల్లో పర్యావరణ పరిరక్షణకు పూర్తి స్థాయిలో విద్యుత్ వాహనాలు

**- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగి రులపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్తిస్థాయిలో విద్యుత్ వాహనాలు నడిపేలా చర్యలు తీసుకో నున్నట్లు టిటిడిఅదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇప్పటికే 50వరకు ఆర్టీసి విద్యుత్ బస్సులు ఘాట్‌లో తిరుగుతున్నా యని, టిటిడి అధికారుల వాహనాలు విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నా రన్నారు. రానున్న రోజుల్లోడీజిల్‌తో నడుస్తున్న ఆర్టీసి బస్సులస్థానంలో పూర్తిగా విద్యుత్‌తో నడిచే బస్సులు ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. తిరుమలలో నడిచే ట్యాక్సీలు, ఇతర అద్దె వాహనాలను దశలవారీగా విద్యుత్‌తో నడిచేవి తిప్పేలా చూస్తామన్నారు. విద్యుత్ వాహనాల వినియోగంపై శుక్రవారం తిరుమలపద్మావతి అతిధిగృహంలో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ (కొత్తఢిల్లీ)సీనియర్ కన్సల్టెంట్ ప్రతినిధులు కునాల్‌జోష్, టిటిడి డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుపతి జిల్లా రవాణాఅధికారి కొర్రపాటి మురళీమోహన్, విఎస్ఒ సురేంద్ర, ఐటి డిప్యూటీ జిఎం వెంకటేశ్వర్లునాయుడు,ఆర్టీసి అధికారులు,రవాణా శాఖ అధికారులతో సమీక్షించారు.విద్యుత్ వాహనాలను తిప్పాల్సిన అవసరంపై కేంద్ర బృందం వివిధ అంశాలపై నివేదిక ఇచ్చారు. దీనిపై ఆర్టీసి,రవాణాశాఖలు కూడా పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సూచించారు.

## శ్రీవారి సేవలో జడ్జి శేషసాయి



**తిరుమల,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శేషసాయి తెలిపారు. అందరికీ అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం జస్టీస్ ఏవి శేషసాయి దంపతులు స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వామివారి ఆశీస్సులతో అంతామంచి జరుగుతోంది - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల, నవంబర్ 28ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచి జరుగుతుందని, ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, సినీనటుడు శ్రీకాంత్, అశోక్‌కుమార్‌లు ఆలయలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన నామం ధరించి భక్తిభావంతో కనిపించారు. ఆలయఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎర్రచందనంస్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు

**తిరుపతి,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన స్మగ్లర్లలో ఒకడికి ఐదేళ్ళ జైలుశిక్ష, ఆరులక్షలురూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టీస్ నరసింహమూర్తి తీర్పునిచ్చారు.తిరుపతి ఎర్రచందనం అక్రమరవాణా నిరోదకవిభాగం ఆధ్వర్యంలో 2019లో తమిళనాడు విల్లుపురంకు చెందిన ముట్టియన్ ఆండీ నాగపట్ల తూర్పుబీట్ చామలారేంజ్‌లో పట్టుబడ్డారు. అతడిని అప్పట్లోనే కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌లో ఉన్నారు. అతనిపై ఎర్రచందనం అక్రమరవాణా నిరోధకవిభాగం చీఫ్ లంకెల సుబ్బరాయుడు,ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని టీమ్ పటిష్టంగా ఆధారాలు కోర్టుకు సమర్పించారు. ఈ కేసును విచారణ చేసిన న్యాయమూర్తి శుక్రవారం ముద్దాయికి ఐదేళ్లజైలు, 6లక్షలురూపాయలు జరిమానా విధించారని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయికి శిక్షపడేలా అన్ని రికార్డులు సమర్పించారు.

**KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY**
**EXPRESSION OF INTEREST**
EoI Notice no. KAUDA/ENG/2025-26/08 Dated:28.11.2025
KAUDA invites proposals from interested parties for development of prime lands at two strategic locations within its jurisdiction under Public – Private Partnership (PPP) model / joint development / any other revenue generating model. For more details visit https://dtcp.ap.gov.in/ and https://cdma.ap.gov.in/ Contact Cell: 91212 20997.
Sd/- Sagili Shan Mohan I.A.S.
Vice-Chairperson,
KAUDA, Kakinada

29 -11 pg4_29 -11 pg4.qxd 11/28/2025 11:36 PM Page 1



వార్త


మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్‌మాసింగర్

# దీదీ శపథం!

ఎన్నికలొచ్చే వేళ ఎవరి సత్తావారు చాటుకునేందుకు ఎన్నో ట్రిక్కులు టక్కుటమార గోకర్ణ విద్యలు ప్రదర్శిస్తుంటారు. కొందరైతే తమ వాక్చాతుర్యంతో ఆకట్టుకోవాలని చూస్తుంటారు.మరి కొందరైతే అవతలి పక్షాన్ని ఒక ఊపు ఊపేస్తామంటూ డంబాలు పలుకుతుంటారు. అది సాధ్యమా! అసాధ్యమా అనే వివేచనను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడలాంటిదే పశ్చిమ బెంగాల్ అధినేత్రి మమతా బెనర్జీ ఉన్నట్టుండి భారతీయ జనతాపార్టీ మీద చెణుకులు విసిరారు. ఆడబెబ్బులిలా విజృంభించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) చేపట్టిన నాటి నుంచి ఆమె ఆడపాదడపా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నాయకత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యుల్ని దుయ్యబడుతూనే ఉన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, మమతాబెనర్జీ, రాహుల్ గాంధీలు, ఎన్నికల వ్యవస్థపై కేంద్ర పాలకులపై అభ్యంతరకరవిమర్శలు చేస్తూనే ఉన్నారు. మంగళవారం మమతా బెనర్జీ బనగావ్‌లో నిర్వహించిన ర్యాలీలో లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.తనతో పెట్టుకుంటే దేశంలో భారతీయ జనతాపార్టీపునాదులు కదిలిస్తానంటూ సవాల్ విసిరారు. రాజకీయంగా బిజెపి తనతో పోరాడలేదని, తనను ఓడించడం ఆపార్టీవారికి అసాధ్యమన్నారు. బెంగాల్‌లో తనకు సవాల్ విసిరే బిజెపికి పునాదులను కదిలిస్తానన్నారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. అదొక బిజెపి కమిషన్‌గా మారిందని తీవ్రస్థాయిలోనే దుయ్యబట్టారు. బెంగాల్‌లో గెలవాలంటే గుజరాత్‌లో ఓడిపోవాల్సి ఉంటుందని భయపెట్టజూసారు. బీహార్‌లో ఎన్నికలకు ముందు రోజుల్లోనే మహిళలకు 10వేల రూపాయలు పంచిపెట్టిన వ్యవహారంపై ఎన్నికల కమిషన్ నోరు మెదపకపోవడాన్ని బట్టి ఏమని అర్థంచేసుకోవాలో తెలియడం లేదని నర్మగర్భంగా మాట్లాడారు. రేపటిఎన్నికల్లో ప్రధాని మోడీ స్వస్థలం గుజరాత్‌లో బిజెపి ఓడిపోనున్నదని జోస్యం చెప్పారు. నిజంగా అక్రమంగా బెంగాల్‌లో తలదాచుకున్న బంగ్లాదేశీయులను తొలగించ డమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణల లక్ష్యం అనుకుంటే బిజెపియేతర పార్టీలుఅధికారంలో ఉన్న 4 రాష్ట్రాల్లోనే ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహిస్తున్నారని నిలదీశారు. డబుల్ ఇంజిన్ సర్కారున్నరాష్ట్రాలలో చొరబాటు దారులు ఉన్నారని బిజెపి అంగీకరిస్తున్నట్లేనా అని ప్రశ్నించారు. సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసదారులను ఇండియాలోకి రాకుండా చేసే బాధ్యత, ఇంటర్నేషనల్ బోర్డర్‌ను కాపాడే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా! అని ఘాటుగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో ఉండే విమానాశ్రయాలు, సరిహద్దుల్లో ఆర్మీ కంచెలు, కస్టమ్స్ అన్నీ కేంద్రం అధీనంలోనే ఉంటాయి. అలాంటిది ఇంత మంది అక్రమ వలసదారుల రాకను కట్టడిచేయకపోవడం ఎలా జరిగిందని ఆమె ధ్వజమెత్తారు. ఎస్‌ఐఆర్ ముగిసి పశ్చిమ బెంగాల్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడ్డాక ఈసి, బిజెపి గందరగోళాన్ని సృష్టించారని మండిపడుతోంది. ఎన్నికలయ్యాక దేశ వ్యాప్తంగా పర్యటించి భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఏకం చేస్తానని శపథం పట్టినట్లే ఉంది. ఒకవేళ ఎన్నికలయ్యాక మళ్లీ ఆమె నెగ్గితే ముఖ్యమంత్రి పీఠమేగా! ఖాళీగా ఉంటే మాత్రం దేశమంతటా తిరగడం సాధ్యమవుతుంది. కానీ తలవని తలంపుగా ఆవేశంగా ఏదోమాట్లాడారని అనుకుని సరిపెట్టుకునేందుకు లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ ఆపార్టీ నాయకత్వం మీద తిరుగుబాటుబావుటా ఎగరేసిముఖ్యమంత్రి పీఠం మీద అధిష్టించిన మమతా బెనర్జీ శక్తియుక్తుల మీద ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. కానీఏదో మాటవరుసకి అన్నట్లు అంతపెద్దఛాలెంజి విసరటం సబబుగా లేదు.యావద్దేశాన్ని గడగడలాడిస్తా అనే మాటలు ఆమె హోదాకు తగినట్లులేవు. మతువాల ప్రాబల్య మున్న ప్రాంతంలో ఆమె ప్రసంగం వారిని ఆకట్టుకునే ఉద్దేశ్యంతోనే అయి ఉండవచ్చు కానీ, ఆలోచించదగినదే. 'సర్' ప్రక్రియకు తాను వ్యతిరేకం కాదంటూనే ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్క ఓటరనూ తొలగించరాదని ఆమె ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నారు. అంతేకాదు మతువా కమ్యూనిటీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే ఆమె స్వరం పెంచారు.ఓటర్లను 'పౌరసత్వ సవరణ' (సిఎఎ) చట్టం కింద తమను తాము ఒకవేళ విదేశీయులుగా ముద్రపడితే వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుత్సితమైన వ్యూహాన్ని కేంద్రం తెరతీస్తుందనే ఆందోళన లో ఉన్నారని మమతా చెబుతున్నారు. ఓటర్ల జాబితాను పౌరసత్వానికీ,సిఎఎ నిబంధనలకు లింకుపెట్టి ప్రాణా ధారం కోసం వచ్చినవారిని కేంద్రం గెంటివేయ చూస్తోందన్నది ఆరోపణ. 'నాతో ఆటలాడాలని అనుకోవద్దు. నాతో పోరాడటం మీ వల్ల కాదు. నేను ఆడటం మొదలెడితే మీ పునాదుల్ని కదిలిస్తా'నంటూ అపరకాళికలా హుంకరిం చారు. తాను ముందుగా ఏర్పాటు చేసుకున్నట్లు బెంగాల్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఠాకూర్ నగర్ వరకు యాంటీ ఎస్‌ఐఆర్ పాదయాత్రకు కేంద్రం ఆటంకం కల్పించిందన్న అనుమానమే ఆమె ఆగ్రహానికి కారణం. ఎవరెన్ని కారణాలు చెప్పినా ఆమెకు కలిగిన భంగపాటుకే సవాళ్లు విసిరారని అర్థమౌతోంది. అప్పుడే బెంగాల్‌లో ఎన్నికల జ్వరం మొదలైందనడానికి తార్కాణం తమ పాకుతో నువ్వొకటంటే తలుపు చెక్కతో నేరెండంటా అన్న మాదిరి బిజెపి శ్రేణులేవీ మమతతో తలపడకపోవడం విశేషం.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.




స్వామి వివేకానంద

తమలో తమకు అభిప్రాయ బేధాలున్నాయనుకోండి! ఆ ఇంట్లో వాళ్లు ఒకటిగా ఉండలేరు.



అబ్రహం లింకన్

# ప్రజావాక్కు



## ప్రశ్నకు స్థానమెక్కడ?

**ఎట్టకేలకు** ఊర్లలోఎన్నికల జాతరకు సుముహూర్తం ఖరారైంది. సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో ఆశావహుల నామినేషన్ల పర్వంకూడా మొదలైంది. ఇక ఇప్పుడుఅసలుతంతు షురూకానుంది.ప్రచారాలు, ప్రలోభాలు, వాగ్దానాలు, దావతులు, మద్యం ఏరులై పారే కార్యక్రమాలు అతిత్వరలో అందరూ నోరెళ్లబెట్టి చూసే పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఈ క్రమంలో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. సుమారుగా 23 నెలలుగా పట్టించుకునే నాథుడే లేక పల్లెల పరిస్థితి అతి దారుణంగా తయారయింది. ఈ నేపథ్యంలో 24/7 అందుబాటులో ఉండే నేతకే ప్రజలు పట్టం కట్టాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అభ్యర్థి గుణగణాలే గ్రామ ప్రథమ పౌరుడిని ఎన్నుకోవడంలో కీలకమని గుర్తెరగాలి.

- కె.బాపురావు, హైదరాబాద్

## పవిత్ర బంధం

**వాటికన్**తాజాగా విడుదలచేసిన ప్రకటనలోఒక పురుషుడు-ఒక స్త్రీ మధ్య ఉన్న బంధమే అసలైన వివాహమని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా విలువలు మారుతున్న ఈ కాలంలో, సంప్రదాయ కుటుంబ వ్యవస్థను కాపాడే దిశగా ఈ వ్యాఖ్య అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. సమాజంలో వ్యక్తిగతస్వేచ్ఛలు విస్తరిస్తున్నప్పటికీ, బాధ్యత, నిబద్ధత, పరస్పర గౌరవం ఉన్న స్థిరమైన కుటుంబ నిర్మాణమే సమాజ సుస్థిరతను నిర్ధారిస్తుందని ఈసందేశం గుర్తు చేస్తోంది.ఈ రోజుల్లో వివిధ సంస్కృతులు, ఆధునిక జీవన విధానాలు, చట్టపరమైన మార్పులు కొత్త రకాల కుటుంబ నమూనాలను తెరపైకి తీసుకువస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## కుక్కలను రక్షణ కేంద్రాలకు తరలించాలి

**గ్రామాలలో** మున్సిపల్ కార్పొరేషన్ వీధులలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తం రుచి మరిగినట్టుగా మనుషులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వీధికుక్కలు సృష్టిస్తున్న బీభత్సంఅంతా ఇంతా కాదు.చిన్నపిల్లలపై అవి క్రూరంగా దాడి చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. మొన్నమూడేండ్ల బాలుణ్ణి రాకాసి శునకాలు మూకుమ్మడిగా చుట్టుముట్టి చంపేశాయి. ఒకేరోజు పాతికమంది గ్రామసింహాల భారీన పడ్డారు.

- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

## మారుతున్న వ్యవస్థలు

**మనుషులంతా** ఒకటే సాధారణంగా అవయాలు కూడా అందరకు ఒకేలా ఉంటాయి. అయితే అగ్రకులాలు, నిమ్న కులాలు అన్నతేడాలు వేదాలలో కాని, భగవద్గీతలో కాని చెప్పబడలేదు. మానవ మనుగడకు, సమాజ హితం కోసం వృత్తులు ఏర్పడ్డాయి. వృత్తులపరంగా నిర్ణయం చేయబడింది.ఇందులో ఎవరూ ఎక్కువ కాదు, తక్కువా కాదు. ఏఒక్కరు తమకు కేటాయించిన వృత్తిని వదిలిపెడితే జనజీవనం కుంటుపడుతుంది. దురదృష్ట వశాత్తు ఈ వర్ణాశ్రమాలను అన్యాయంగా, అక్రమంగా హెచ్చు తగ్గులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. కులాల పేరుతో మనుషులను విడగొట్టడంఆపాలి. కులంకేవలం వృత్తికి చెందినదని తెలుసుకోవాలి.ఇకపోతే ఆచారవ్యవహారాలు, ఆహార నియమాల విషయంలో విభిన్నమైన పద్ధతులుంటాయి. అందుచేతనే వివాహాలు ఏ కులంవారు ఆ కులంవారిని మాత్రమే చేసుకోవాలి. ఈ కాలంలో వ్యవస్థలన్నీ శాస్త్ర వ్యతిరేకంగా జరుగుతున్నాయి. ఇది మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## టెట్ నుండి మినహాయింపు

**2010**కి ముందు నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టెట్ అర్హత విధానం నుంచి మినహాయింపునివ్వాలి. 2010కిముందు నియమితులైన టీచర్లకు టెట్‌నుంచి ఉన్న మినహాయింపును ఇటీవల సుప్రీం కోర్టుతీర్పుతో కోల్పోయారు. 2010కి ముందు నియమితులైన వారికి ఈ నిబంధన వర్తించదని ఆచట్టంలో ఉంది. అయినప్పటికీ, వివిధకోర్టు తీర్పులు, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు కూడా టెట్ అర్హత పరీక్షను తప్పనిసరి చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి, గురవుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## భగ్గుమంటున్న నిత్యావసర సరుకుల ధరలు

నిత్యావసర సరుకుల ధరలు ఇటీవలి కాలంలో ఏకకాలంలో పెరగడంసామాన్య,మధ్యతరగతి కుటుంబాలపైతీవ్రమైన భారాన్నిమోపుతోంది.ఒకప్పుడు ఐదువందలరూపాయలకు సరిపోయే సరుకులు, ఇప్పుడు వెయ్యి రూపాయలకూ అందడం లేదు. సాధారణంగా నవంబర్-డిసెంబర్ నెలల్లో కూరగాయల ధరలు తగ్గాలి.కానీ ఈ ఏడాదివరుస వర్షాలు,తుఫానులు, వాతావరణ అస్థిరత పంటలను భారీగా దెబ్బతీసి దిగుబడిని తగ్గించింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# జలదోపిడీపై జగ'న్నాటకం'!

**కేవలం రాజకీయాల అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. ఇదంతా గత చరిత్రే కావచ్చు. ఇప్పుడు అదే దారిలో జలదోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అక్రమ నిర్మాణాల ప్రతిపాదనల గూర్చి కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశాం, న్యాయస్థానం స్టే ఇచ్చిందని చేతులు దులుపుకొని కూర్చుంటే గతంలో లాగానే ఒర్లి ఒర్లి వారు పోతారు వండకతిని మనం పోదాం అన్నట్లు కన్నడిగులు, మరాఠీలు ఎక్కడికక్కడ అడ్డుకట్టలు నిర్మించుకొంటారు. ప్రస్తుతం కన్నడిగులు తలపెట్టిన ఆల్మట్టి వారు అనుకొన్నట్లుగా పెంచుకొంటే తెలుగు రాష్ట్రాల్లోనే కృష్ణా ఆయకట్టు ఏడారిగా మారక తప్పదు. పార్టీలు, ఎల్లలు పక్కనపెట్టి అందరూ సమైక్యంగా పోరాడాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఒకసారి మోసపోతే మోసం చేసిన వారి తప్పు, రెండోసారి, మూడోసారి అలా వరుసగా మోసపోతుంటే మోసపోయినవారి తప్పు అంటారు. కృష్ణా, గోదావరి జీవ నదులకు సంబంధించి సాగునీటి విషయంలో అనాదిగా తెలుగు రాష్ట్రాలు మోసపోతూనే ఉన్నాయి. ఇప్పటికే తెలుగు ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు. ఇందుకు కారకులు, కారణాలు సామాన్య ప్రజలకు అంతగా తెలియకపోయినా రాజకీయ నాయకులకు, ఇంజినీరింగ్ నిపుణులకు, మేధావులకు తెలియని విషయాలు ఏమీకావు. సుప్రీంకోర్టు ముందు తెలుగు ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని రుజువులతో వినిపించలేకపోవడంలో దాగి ఉన్న రాజకీయ ప్రయోజనాలు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాలకు ఎగువనున్న ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలుతమ రాష్ట్రప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా అడుగులు వేస్తుంటే తమ కుర్చీకిందకు నీళ్లు రాకపోతే చాలు,ఆ నీరు ఎటుపోతే ఏంటీ అన్నట్లు కొన్ని కీలక సందర్భాలలో గతంలో మన నేతలు కొందరు వ్యవహరించారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఏదో మొక్కుబడిగా న్యాయస్థానాలను ఆశ్రయించారు. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు తాజాగా కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడానికి అవసరమైన భూసేకరణకు, పునరావాసానికి దాదాపు లక్ష కోట్లు వ్యయం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వస్తున్న వార్తలు తెలుగు ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. ముంపు ప్రాంతాలతోపాటు పునరావాస కేంద్రాలు, కాలువలు, డిస్ట్రిబ్యూటర్లు, నెట్‌వర్క్‌లు కలిపి లక్షా ముప్పైమూడువేల ఎకరాల భూమిని ఒకేసారి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముంపు ప్రాంతాల్లో భూమిని ఒకేదశలో సేకరించాలని నిర్ణయించారు. ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతిస్తూ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో తుది తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో అమలు చేయకుండా స్టేవిధించింది. అప్పటి నుంచి దేశసర్వోన్నత న్యాయస్థానంలో ఆకేసు కొనసాగుతూ పెండింగ్‌లో ఉంది. ఆ కేసు అలా ఉండగానే కర్ణాటక ప్రభుత్వం భూసేకరణకు సమాయత్తం అవుతున్నది. ప్రస్తుతం ఆల్మట్టి ఎత్తు 519.6 మీటర్లు కాగా నీటినిల్వ సామర్థ్యం 129.72 టిఎంసిలు ఉంది. ఈ ప్రాజెక్టుకింద ఇప్పటికే 173 టిఎంసిల వినియోగానికి కేటాయింపులు ఉన్నాయి.దీనిని 524.256మీటర్లు ఎత్తు పెంచడానికి కర్ణాటక గత రెండు దశాబ్దాల నుండి ప్రయత్నాలు చేస్తుంది. 2004లో ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2010లో మధ్యంతర తీర్పు, 2013లో తుదితీర్పు ఇస్తూ 524.256 మీటర్లు ఎత్తు పెంచుకోవడం తో పాటు మరో 130 టిఎంసిల నీరు కేటాయించింది. ఈ ఎత్తు పెరిగితే నీటినిల్వ సామర్థ్యం కూడా మరో తొంభై టిఎంసిలకు పెరిగే అవకాశాలున్నాయి. దీంతో జూరాల, శ్రీశైలంలోకి నీరు రావడం ఆలస్యమవుతుంది.కరవుకాలంలో అయితే పరిస్థితి చెప్పలేం.గతంలో ఆల్మట్టి డ్యామ్ నిర్మాణ సమయంలో కూడా ఎలాంటి హడావుడి, శంకుస్థాపనవంటి కార్యక్రమాలు లేకుండా నిశ్శబ్దంగా నిరాడంబరంగా ప్రాజెక్టును ప్రారంభించడమే కాదు పూర్తి చేశారు. ఆనాటి పాలకులకు తెలిసే సమయానికి దాదాపు అది పూర్తయిపోయింది.సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందాం, ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయి ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం.కానీ పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతు

## ఒక్క మాట

న్నదో తెలుసుకోలేకపోతున్నాం. ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎప్పుడు ఏ రూపంలో అడ్డుకుంటున్నారనేది తెలుసుకోలేకపోవడం ఆనాటి పాలకుల చేతకాని తనం అనాలో, నిర్లక్ష్యమనాలో లేక ఈ రెండింటిని మించి రాజకీయపరమార్థం ఏదైనా దాగి ఉందనుకోవాలో బోధపడడం లేదు. వాస్తవంగా ఆనకట్టలు మూడో కంటికి తెలియకుండా రాత్రికి రాత్రే నిర్మాణం అయ్యేవి కావు. దాచి పెట్టడానికి అసలే వీలయ్యేవికావు. నెలలతరబడి సంవత్సరాలపాటు వందలాది కూలీలుశ్రమించి నిర్మించే ప్రాజెక్టుల గురించి ఆనకట్టల గురించి పాలకులు తెలుసుకోలేకపోవడం దురదృష్టకరం. వాస్తవంగా చూస్తే అటు గోదావరిలో కానీ, ఇటు కృష్ణాలో కానీ అపారమైన జలసంపద ఉంది.గోదావరి లో ఇప్పటికి కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు ఏటా సముద్రంపాలౌతున్నది.కానీ కృష్ణ పరిస్థితివేరు. ఈ నదుల్లో ఏయే ప్రాంతాల్లో ఎంతెంత మేర నీరుఉంది?ఎలా, ఎవరు, ఎంత ఉపయోగించుకోవాలి అనే విషయంలో స్పష్టమైన జలవడంబడికలున్నాయి. అయినా వాటిని పాటించకుండా ఎగువనున్న రాష్ట్రాలు ఇష్టానుసారం గా ఆనకట్టలు కడుతున్నాయి. మొన్న ఆ మధ్య కృష్ణా, భీమా నదులపై కర్ణాటక ప్రభుత్వం కడుతున్న ఆనకట్టల గురించి వెలుగు చూసింది. మహబూబ్‌నగర్‌జిల్లాకు చెందిన కొందరు రాజకీయ నాయకులు అక్కడికి వెళ్లే ప్రయత్నం చేస్తే పోలీసులు అడ్డుకున్నారు. ఏమిటి ఈ పరిస్థితి? బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులని చూడకుండా ఎందుకుఅడ్డుకుంటున్నారు? అవి అక్రమంగా నిర్మించకపోతే ఈఅడ్డంకులు ఎందుకు?ఇప్పటికే ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడంతో 170 ఏళ్ల చరిత్రలో కృష్ణాడెల్టాలోని చివరి భూముల రైతులు సాగునీటి కోసమే కాదు తాగునీటి కోసం కూడా అల్లాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైపోయింది. ఆనాడు అధికారంలో ఉన్ననేతలు సమర్థవంతంగా వ్యవహరించి తగిన ఆధారాలు సేకరించి ఢిల్లీ పెద్దలకు వివరించి న్యాయస్థానం ముందు ఉంచగలిగితే ఈ పరిస్థితులు దాపురించేవి కావని ఇంజినీరింగ్ నిపుణుల అభిప్రాయం. ఇక తెలంగాణ ప్రజల కలలపంట,శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గర్భంలో ఏకంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది.మరొకపక్క వంశ ధార, బహుదా, మహేంద్రతనయ తదితర నదులపై ఒడిస్సా ప్రభుత్వం ఉన్న ప్రాజెక్టుల ఎత్తు పెంచడమో లేక కొత్తవినిర్మించడమో ప్రతిపాదనలు చేస్తున్నట్లువార్తలు అందుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లు, కమిటీలనునియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వారి సూచనల మేరకే రాష్ట్రాలమధ్య ఒప్పందాలు కుదిరాయి. అప్పుడప్పుడు వివాదాలు ఉత్పన్న మైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పులు ఇచ్చింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సంబంధించి చాలాస్పష్టమైన ఒప్పందం కుదిరింది. 1975 అక్టోబరు ఆరో తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్‌బి చౌహాన్, ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.గోదావరిపై పైథాన్ డ్యామ్ వరకు ఉన్న నీటిని, అలాగే పూర్ణా ఉపనదిపై సిద్ధేశ్వరం డ్యామ్ వరకు ఉన్న నీటిని మంజీర ఉపనదిపై నిజాంసాగర్ వరకు ఉన్న నీటిలో ఇరవైరెండు టిఎంసిలు, మొత్తం అరవై టిఎంసిలు మించకుండా ఉపయోగించుకోవచ్చు.ఈమేరకు మాజిల్‌గావ్ 12.4 టిఎంసిలు, దూద్నా 14టిఎంసిలు, మంజిర 11.2 టిఎంసిలు, టెర్నా 11టిఎంసిలు, విష్ణుపూరి 14.4 టిఎంసి లతో మొత్తం అరవై టిఎంసిల సామర్థ్యంతో కూడిన ఐదు ప్రాజెక్టులు నిర్మించుకున్నారు.ఆమేరకు నీటిని ఏనాటినుంచో ఉపయోగించుకుంటున్నారు. అవిపోను మళ్లీ మరో 11 ప్రా జెక్టులకు శ్రీకారం చుట్టారు.అప్పట్లో అందుకు వారు చెప్పిన వాదన విష్ణుపురికి కేటాయించిన 14.4 టిఎంసిల నీటిని వాడుకోవడంలేదని,అందులో మిగిలిననీటితో చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టుకుంటున్నట్లు ఆనాడువాదించారు. కేవలం రాజకీయాల అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టారనే వాదనకూడాతోసిపుచ్చలేం. ఇదంతా గతచరిత్రే కావచ్చు.ఇప్పుడు అదేదారిలో జలదోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.అక్రమ నిర్మాణాల ప్రతిపాదనల గూర్చి కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం, న్యాయస్థానం స్టేఇచ్చిందని చేతులు దులుపుకొని కూర్చుంటే గతంలో లాగానే ఒర్లిఒర్లి వారుపోతారు వండక తిని మనం పోదాంఅన్నట్లు కన్నడిగులు,మరాఠీలు ఎక్కడికక్కడఅడ్డుకట్టలు నిర్మించుకొంటారు.ప్రస్తుతం కన్నడిగులు తలపెట్టిన ఆల్మట్టివారు అనుకొన్నట్లుగా పెంచుకొంటేతెలుగు రాష్ట్రాల్లోనే కృష్ణా ఆయకట్టు ఎడారిగా మారక తప్పదు.పార్టీలు, ఎల్లలు పక్కనపెట్టి అందరూసమైక్యంగా పోరాడాల్సినతరుణమిది. •

# శవాల దిబ్బలుగా మారిన పాలస్తీనా!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

నవంబర్ 29, 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికిగుర్తుగా ప్రతి ఏటా 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం పాటించాలని 1978లో సూచించింది.పాలస్తీనా భూభాగంపై చట్ట విరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం జరిగింది. గత ఏడుదశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని,తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది. 1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలని ఐరాస ప్రతిపాదించింది.పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం నేడుతీవ్ర రూపం దాల్చి గాజును నేలమట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతోసహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు.గత 25 మాసాలుగా జరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన




అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాథుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకుసాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు. ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టంకాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలితీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండాపోయింది. శరణార్థులకు చేయూత నిచ్చేన చేతులను సైతం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనాప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాథుడే లేడు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు.సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తిఇజ్రాయిల్ ఆగడాలకుఅడ్డుకట్టవేయాలి. ఐరాస తన సత్తాచాటాలి. శాశ్వత శాంతిస్థాపనకు ఐరాసతో పాటు అగ్రరాజ్యాలు కూడా నడుం బిగించాలి. •

# రాజ్యాంగ విద్యే జాతి పునర్నిర్మాణానికి మార్గం

డి జయరాం

మనదేశం, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సూత్రంపై ఆధారపడి ఏడున్నర దశాబ్దాల ప్రయాణంలో అద్భుతమైన విజయాన్ని సాధించింది. మన రాజ్యాంగం ఈ ప్రయాణంలో ఎదురైన లెక్కలేనన్ని సవాళ్లను తట్టుకుని నిలబడటానికి ప్రాథమిక కారణం అయినప్పటికీ ఒక బాధాకరమైన వాస్తవం మన కళ్ల ముందు ఉంది. మన భావి పౌరులైన విద్యార్థులు, తమ జీవితాలను పాలించే రాజ్యాంగంపై అవగాహన లేమితో, నిర్లక్ష్యంతో ఉన్నారు. రాజ్యాంగం అనేది న్యాయవాదులకు, చట్టసభల ప్రతినిధులకు మాత్రమే పరి మితమైన గ్రంథం కాదు. అది ప్రతి సాధారణ భారతీయుడి ప్రాథమిక స్వేచ్ఛలను,బాధ్యతలను నిర్దేశించే జీవన పత్రం. అయినప్పటికీ, ప్రస్తుత విద్యా వ్యవస్థ ఈ మహత్తర గ్రంథా న్ని సామాజిక శాస్త్రంలో ఒక ఉప అంశంగా,కేవలంమార్కు ల కోసం కంఠస్థం చేసే అంశంగా మార్చేసింది. ఫలితంగా, తమ హక్కుల పట్ల స్పృహ కలిగిన, కానీ బాధ్యతల పట్ల తీవ్రమైన విముఖత కలిగిన ఒక తరం తయారవుతోంది.ఈ వ్యవస్థాగతలోపం ప్రజాస్వామ్య మూలాల్లోనే లోటునుసృష్టి స్తోంది. రాజ్యాంగ బోధన పలుచన కావడం తక్షణమే ఆగి పోవాలని విద్యావేత్తలు, రాజ్యాంగ నిపుణులు ఏకగ్రీవంగా వాదిస్తున్నారు. గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులపై చూపించే శ్రద్ధను, పౌరులుగా వారి ఉనికిని నిర్వచించే రాజ్యాంగ సూత్రాలపై చూపకపోవడాన్ని మనం ఎంతమాత్రం సహించలేం. ప్రస్తుతం, ప్రధాన విద్యా బోర్డులలో పౌర శాస్త్రం, రాజ్యాంగ అధ్యయనం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సామాజిక శాస్త్రంలో కేవలం ఒక భాగంగా ఉంది. దీనికి కేటాయించే అతి తక్కువ సమయం విద్యార్థులు దీనిని చివరి నిమిషంలో చదివే సబ్జెక్టుగా పరిగణించేలా చేస్తోంది. ఈ పరిమిత జ్ఞానం వలన న్యాయ సమీక్ష, సమాఖ్య వ్యవస్థ, లౌకికవాదం వంటి లోతైన అంశాలు సరిగా అర్థం కావడం లేదు. విద్యార్థులు అధికరణల సంఖ్యలను బట్టీ పడుతున్నారు.ఆర్టికల్ 17 అంటరానితనాన్ని రద్దు చేస్తుంది అని చదువుతున్నారు. కానీ ఆ అధికరణ వెనుక ఉన్న తీవ్ర సామాజిక పోరాటాన్ని, మానవ గౌరవాన్ని వారు అర్థం చేసుకోలేకపోవడం ప్రజాస్వామ్య విద్య లక్ష్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. మన లక్ష్యం వాస్తవాలను వల్లించే యంత్రాలను తయారు చేయడంకాదు, విమర్శనాత్మక ఆలోచన కలిగిన, సామాజిక స్పృహ ఉన్న పౌరులను సృష్టించడం. రాజ్యాంగ ప్రధాన నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, "రాజ్యాంగ నైతికత అనేది సహజ






సిద్ధమైన భావన కాదు, దానిని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి' అని శక్తివంతంగా హెచ్చరించారు. ఆయన విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాకుండా, సామాజిక విముక్తికి మార్గంగా చూశారు. ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యం అనేది కేవలం ప్రభుత్వ ఏర్పాటు విధానం కాదు, అది మానవ గౌరవంపై నిర్మించిన 'సహజీవన విధానం' రాజ్యాంగాన్ని విడిగా బోధించకపోవడం వల్ల, విద్యార్థులు ఈ కీలకమైన సామాజిక కోణాన్ని కోల్పోతున్నారు.రిజర్వేషన్లు,సామాజిక న్యాయం వంటి సంక్లిష్ట సమస్యలపై సరైన అవగాహన లేకపోవడం సమాజంలో అపోహలు, విద్వేషాలకు ఆజ్యం పోస్తోంది.పాఠశాలల్లోనే ఈ అంశాల వెనుక ఉన్నరాజ్యాంగ స్ఫూర్తిని బోధించడం ద్వారా,అంబేద్కర్ ఆశించిన సమ్మిళిత సమాజానికి మనం పునాది వేయగలం.మనం ప్రేరణ కోసం ప్రపంచ దేశాల వైపు చూడాలి. అత్యుత్తమ విద్యావ్యవస్థలు కలిగిన ఫిన్లాండ్ వంటి దేశాలు, పౌరసత్వ విద్యకుఅత్యంత ప్రాధాన్యత ఇస్తాయి. అక్కడ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పాఠశాల బడ్జెట్, కార్యకలాపాలపై ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చురుకుగా పాల్గొంటారు. ఈ ఆచరణాత్మక విధానం ప్రజాస్వామ్య ప్రక్రియపై వారిలో తిరుగులేని నమ్మకాన్ని పెంచుతుంది.నూతన జాతీయ విద్యా విధానం 2020 చెప్పినట్లు 'భారతీయ వారసత్వం పట్ల గర్వం, రాజ్యాంగ విలువలను నాటడం నెరవేరాలంటే, రాజ్యాంగాన్ని ఒక స్వతంత్ర, తప్పనిసరి సబ్జెక్టుగా ఉన్నతీకరించాలి. లేకపోతే ఈ గొప్పలక్ష్యాలు కేవలం విధాన పత్రాల్లోనే మిగిలిపోతాయి, తరగతి గదికి దూరంగా ఉంటాయి. ఆధునిక తెలుగు కవిత్వ పితామహుడు గురజాడ అప్పారావు గారు చెప్పిన 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అనేమాటలు,రాజ్యాంగ ప్రవేశికలోని 'సౌభ్రాతృత్వం' స్ఫూర్తిని సంపూర్ణంగా తెలియజేస్తాయి. నిజమైన దేశభక్తి అంటే కేవలం జెండా ఊపడం,సరిహద్దు భద్రతకు మాత్రమే పరిమితం కాదని విద్యార్థులకు నేర్పించాలి. నిజమైన దేశభక్తి అంటే తోటి పౌరుడి హక్కులను గౌరవించడం,చట్టాన్ని పాటించడం, పన్నులు కట్టడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం. అంతేకాకుండా, రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళల కృషిని కూడా పాఠ్యాంశాల్లో చేర్చాలి. పౌరులు తమ హక్కులను ఆశిస్తున్నప్పుడు, తమ వంతు బాధ్యతలను కూడా నెరవేర్చాలనిఆమె చేసిన వాదన అత్యంత కీలకమైన పాఠం. హక్కుల గురించి చర్చించినంత పట్టుదలతో విధులను గురించి కూడాచర్చించే పాఠ్య ప్రణాళిక మనకు తక్షణ అవసరం. రాజ్యాంగ పీఠిక శక్తివంతమైన పదాలతో మొదలవుతుంది. 'భారతదేశ ప్రజలమైన మేము లో ఈ 'మేము' అనే భావన బలంగా ఉండాలంటే, ప్రతి పౌరుడు రాజ్యాంగపరంగా అక్షరాస్యుడై ఉండాలి. సెకండరీ విద్య పూర్తి చేసే లోపు రాజ్యాంగ అధ్యయనాన్ని ఒక ప్రత్యేకమైన, తప్పనిసరి సబ్జెక్టుగా మార్చడం కేవలం విద్యా సంస్కరణ మాత్రమే కాదు. ఇది జాతీయ పునర్నిర్మాణానికి అత్యవసరం. అంబేద్కర్ ఆశించిన సామాజిక ప్రజాస్వామ్యాన్ని, సుప్రీం కోర్టు నిర్దేశించిన బాధ్యతాయుత పౌరసత్వాన్ని సాకారం చేయడానికి ఇది ఏకైక మార్గం. ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, పౌర సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన సమయం ఇది. రాజ్యాంగ విలువల వెలుగుతో భావితరాన్ని ప్రకాశింపజేయడం



# అమరావతి వార్త






# అమరావతి నిర్మాణం ఓ యజ్ఞం

ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నాం
రాయలసీమ అభివృద్ధికి పూర్వోదయ స్కీమ్ కింద పతిపాదనలు బాగున్నాయి
అమరావతికి ఆర్థిక భరోసా కోసమే బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
రాజధానిలో బ్యాంకులు, బీమా కార్యాలయాలకు శంకుస్థాపన

**గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 28:** పూర్వోదయ పథకంలో రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ప్రణాళికలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసలు కురిపించారు. పూర్వోదయ పథకం కింద 9 జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామని ఆమె స్పష్టం చేశారు. రాజధానిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి 9 జిల్లాల్లోని ఉద్యాన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలకే పరిమితం కావొద్దని జాతీయ బ్యాంకులకు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమలకూ చేయూత ఇవ్వడం ద్వారా రైతులకు సహకరించాలని అన్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి లాంటి ఉత్పత్తులు ముంబై, ఢిల్లీ లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలిస్తున్నారని రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో పండే ఉద్యాన పంట ఉత్పత్తుల విషయంలోనూ ఇదే తరహాలో రైతులకు సహకారం అందించాలని స్పష్టం చేశారు. దేశానికి పౌష్టికాహారం అందించే రైతులకు దానికి మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని జాతీయ బ్యాంకుల చైర్మన్లు, ఎండీలకు సూచించారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడం బ్యాంకుల బాధ్యత అని పేర్కొన్నారు. పూర్వోదయ స్కీమ్ కింద రాయలసీమ జిల్లాలు ప్రకాశం జిల్లాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏపీ ప్రణాళికలు రూపొందించింది. ఈ పథకంలో భాగంగా అభివృద్ధి రూ.39 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అమరావతికి ఆర్థిక భరోసాగా బ్యాంకుల ప్రధాన కార్యాలయాలుఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ఓ యజ్ఞమని నిర్మలా సీతారామన్ అన్నారు. రాజధాని పనుల రీస్టార్ట్ సంతోషదాయకమని






వ్యాఖ్యానించారు. నిర్మాణ పనులకు ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారని.. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసాగా ఉండాలన్న నిర్ణయంతోనే ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. రాజధానిలో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ గురించి ప్రధాని మోదీ వద్ద ఎప్పుడు ప్రస్తావించినా... వాటిని తక్షణం ఆమోదిస్తారని.. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న రాష్ట్రానికి పూర్తిగా సహకరించాలని చెప్పారని అన్నారు. క్వాంటం వ్యాలీతో పాటు రాష్ట్రంలో ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు. ఐటీతో పాటు ఆస్ట్రో ఫిజిక్స్ లాంటి వాటిపై కూడా కేంద్రం ఆలోచన చేస్తోందని అన్నారు. భవిష్యత్ రాజధాని అమరావతి నగరంలో ఆత్యాధునిక ప్లానెటోరియం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవటం సంతోషదాయకమని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరలోగా ఈ ప్లానెటోరియం నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఏపీ ప్రజలెప్పుడూ సైన్సులో నిపుణులని.. గతంలో బెనారస్ యూనివర్సిటీలో సైన్సు విభాగంలో వారిదే అగ్రస్థానం అని వ్యాఖ్యానించారు. ఆచార్య నాగార్జునుడి సైన్సు సూత్రాలను టిబెట్ లో కూడా చెప్పుకుంటారని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్రం ఐటీతో పాటు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోందని తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ లాంటి రంగంలో కేంద్రం కీలకమైన నిర్ణయం తీసుకుందని దీనిలో ఏపీ కూడా పనిచేయాలని కేంద్ర మంత్రి కోరారు.



శుక్రవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

## అన్నదాత సుఖీభవ పథకం అద్భుతం:ఎమ్మెల్సీ ఆలపాటి

కొల్లిపర, నవంబరు 28, ప్రభాతవార్త:అన్నదాత సుఖీభవ కార్యక్రమం రైతులకు ప్రయోజనకరంగా మారిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం దావులూరు,శివలూరు గ్రామాలలో రైతు సేవలో మన మంచి ప్రభుత్వం పేరిట జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొల్లిపర మండలంలోనే 6 వేల 890 మంది రైతాంగానికి మొదటి విడతగా రూ.5 వేలు,కేంద్ర ప్రభుత్వం తరపున రూ.2 వేలు వంతున ఒక్కో రైతుకు అందజేశామన్నారు. రెండో విడత ఇదే విధంగా అందజేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికలకు ముందే ప్రతి రైతుకు రూ.20 వేలు అందజేస్తామని చెప్పిన విధంగానే ఇప్పటికే ఒక్కో రైతుకు రూ.14 వేలు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆలపాటి రాజేంద్రప్రసాద్ వివరించారు.ప్రతి రైతు ఇంటి తలుపు తట్టి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని ఆలపాటి తెలిపారు.ఎన్ని ఆర్థికపరమైన కష్టాలు వచ్చినా రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సకాలంలో రైతుల సాగుకు అవసరమైన నీరు, ఎరువులు అందించేలా వ్యవసాయం లాభసాటిగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆలపాటి తెలిపారు.గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఘనత ప్రభుత్వానిదేనన్నారు.తద్వారా 45 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఇక్కడ 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆలపాటి చెప్పారు.దాదాపు 30 శాతం పండిన పంటను సేకరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారని,రైతులు సహకరించాలని ధాన్యం విక్రయించిన 24 గంటల వ్యవధిలోనే రైతుల ఇంటికి నగదు అందుతుందని ఆయన గుర్తుచేశారు.అదే మిల్లరుకు విక్రయిస్తే వారానికో 10 రోజులకో డబ్బు అందే పరిస్థితులు ఉన్నాయో లేదో రైతులకు తెలియంది కాదన్నారు.సిఎం చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో వ్యవసాయరంగంలో టెక్నాజీ వినియోగిస్తున్నారని, అధిక దిగుబడులు పండే విధంగా తెగుళ్ళు ఆశించకుండా చర్యలు తీసుకోవటం జరుగుతున్నదన్నారు. ధాన్యం కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సత్ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయటం అభినందనీయమన్నారు.గత 5 ఏళ్ళ పాలనలో కనీసం టార్పాల్ కావాలంటేనే దిక్కుమొక్కు లేదని,రైతు భరోసా కేంద్రాలలో ఎవరెవరినో పెట్టారని వారు ఎలా వ్యవహరిస్తారో తెలియదని,వ్యవసాయ పరికరాలు ఎలా ఉంటాయో తెలియని విధంగా పరిపాలన కొనసాగిందని ఆయన విమర్శించారు.2014-2019లో చంద్రబాబు పరిపాలనలో ఒక్కో గ్రామానికి 5 నుంచి 15 ట్రాక్టర్లు ఇచ్చారని ఆలపాటి గుర్తుచేశారు. కలెక్టర్‌తో మాట్లాడి ధాన్యం రవాణా సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని ఆలపాటి రాజేంద్రప్రసాద్ హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, నాయకులు శేషగిరి,బొల్లు యోగానంద ఛటర్జీ,దాసరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

1,631 రోజులు కొనసాగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర
రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం
రాష్ట్రానికి నిర్మలా సీతారామన్ అన్నివిధాలా సహకరిస్తున్నారు
15 బ్యాంకు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

**గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 28:** దేవతల రాజధాని, రైతుల త్యాగం అమరావతిని దెయ్యాలు విధ్వంసం చెయ్యాలని చూశాయి. మూడు రాజధానులపేరుతో మూడుముక్కలాట ఆడి ఒక్క ఇటుక పెట్టలేదు. నాటి ముఖ్యమంత్రి ఉండటానికి మాత్రం 700 కోట్ల తో ప్యాలెస్ కట్టుకున్నారు. ఎన్ని కుట్రలు చేసిన జై అమరావతి అన్న నినాదాన్ని ఆపలేకపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చిన్న పిల్లాడి నుండి 80ఏళ్ల వృద్ధుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారు, మహిళా రైతులను పోలీసులతో బూటుకాళ్లతో తన్నించారు. 1631 రోజులు జరిగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర. 270 మంది రైతులు




చనిపోయారు, 3 వేల మంది రైతులపై కేసులు పెట్టారు. ఆపేస్తే అగిపోవడానికి అది ఎవరి ఇంట్లో స్విచ్ కాదు, అమరావతికి శంకుస్థాపన చేసింది గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు. ముఖ్యమంత్రి గారు అడిగిన వెంటనే ప్రధాని మోడీజీ అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు మంత్రి నారాయణ గారి అధ్వర్యంలో అమరావతి పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం.స్త్రీ శక్తి అంటే నాకు మొదటి గుర్తు వచ్చే మొదటి పేరు నిర్మలా సేతారామన్ గారు. ఇప్పుడు ఆవిడ ఎంత ప్రశాంతంగా ఉన్నారో.. పార్లమెంట్ లో పూర్తి భిన్నంగా ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపిస్తారు. మహిళలు ఎలా ఉండాలో ఆమెను చూస్తే అర్థమవుతుంది. ఆవిడ రికార్డులు ఎవరు బద్దలు కొట్టలేరు. ప్రపంచం లో అనేక మంది మహిళలు ఆర్థికశాఖ మంత్రులుగా ఉన్నారు. కానీ మన నిర్మలా సేతారామన్ గారు అందరి రికార్డులు బద్దలు కొట్టారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆవిడ జీవితం మనకి ఒకపాఠం. లండన్ లో హెబిటేట్ అనే ఒక గృహాలంకరణ దుకాణంలో ఆమె ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించారు. 2008 లో బిజెపిలో చేరి అధికార ప్రతినిధి గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి అయ్యారు, ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అయ్యారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా ప్రకటిస్తుంది. అందులో మన నిర్మలా సేతారామన్ గారు వరుసగా 6 సార్లు శక్తివంతమైన మహిళలు గా నిలబడ్డారు. ఎంత ఎదిగినా సింపుల్ గా ఉండటం మేడమ్ ను చూసి నేర్చుకున్నాను. చేనేత చీరల్ని ప్రమోట్ చేస్తారు. అనేకసార్లు మంగళగిరి చీరలు కూడా ప్రమోట్ చేశారు. అందుకు మేడమ్ కి మంగళగిరి చేనేతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే జిఎస్ టి 2.0 సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కలిసి రాష్ట్రానికి సాయం చెయ్యాలని కోరినా వెంటనే స్పందించే అండగా నిలచారు మన నిర్మలా సేతారామన్ గారు. ఆగిపోయిన అమరావతి పనులను సరైన దారిలోపెట్టి అవసరమైన ఆర్థికవనరులు అందించారు. పోలవరాన్ని గతంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి, కాఫర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన కాంపొనెంట్స్ ని దెబ్బతీస్తే... ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి సరైన దారిలో పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు అర్ధరాత్రి 12గంటల సమయంలో ముఖ్యమంత్రితో మీటింగ్ పెట్టి నిధులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను సరైన దారిలో పెట్టారు. ఈరోజు ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది, దానికి కారణంగా భారతదేశంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇన్వెస్ట్‌మెంట్. ఇప్పుడు అందరూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గూగుల్ విశాఖకు రావడానికి అండగా నిలబడి అవసరమైన భరోసా అందించారు నిర్మలా సీతారామన్ గారు. ఆమె అండగా నిలవడం వల్లే అనుకున్న పనులు చేయగలుగుతున్నాం.ఒకేరోజు 15 బ్యాంకులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గారు శంకుస్థాపన చేశారు. ఈ బ్యాంకుల నిర్మాణంతో అమరావతిలో బ్యాంక్ స్ట్రీట్ ఏర్పాటు అవుతుంది. 15 బ్యాంకులు, వివిధ బీమా సంస్థలు రూ.1,334 కోట్లతో ఈ కార్యాలయాలు ఏర్పాటు చేయబోతున్నారు. వీటి ద్వారా సుమారు 7వేల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి

**గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 28:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో సంఘ సంస్కర్త, జ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, శ్రీశైలం బోర్డు మెంబర్ ఏవీ రమణ, నేతలు పర్చూరి కృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, మీడియా



కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..జ్యోతిరావుపూలే చేసిన సేవలను, సామాజిక న్యాయం కోసం ఆయన పడిన తపనను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు, మహిళల విద్యకు ఆయన అందించిన తోడ్పాటును స్మరించుకున్నారు.

## ధాన్యం కొనుగోలులో పౌరసంబంధాల శాఖ విఫలం: అంబటి

కొల్లిపర, నవంబరు 28, ప్రభాతవార్త:ధాన్యం కొనుగోలు వ్యవహారంలో రైతులను ఆదుకోవాల్సిన పౌరసంబంధాల శాఖ విఫలమైందని మాజీ మంత్రి,వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు.మండలంలోని తూములూరులో శుక్రవారం పర్యటించిన సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబటి



రాంబాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై విధించిన ఆంక్షల కారణంగా గిట్టుబాటు ధర లభించటంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యవసాయ రంగమే జీవనాధారంగా భావించే రైతులకు గిట్టుబాటు ధర లభించని కారణంగానే దళారులను ఆశ్రయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరం తుఫాన్ కారణంగా ధాన్యం దిగుబడులు ఆశాజనకంగా లేవని చేతికి వచ్చిన పంటకు కొనుగోలు కేంద్రాల ఆంక్షల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాంబాబు చెప్పారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొంటామని చెప్పిన ప్రభుత్వం అనేక నిబంధనలు సాకుగా చూపించి రైతులను దగా చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు.వైసిపి ప్రభుత్వ హయాంలో ధాన్యం బస్తా రూ.1800 నుంచి రూ.1900 వరకు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వ హయాంలో బస్తా ధాన్యాని న్ రూ.1200 నుంచి రూ.1300లకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తున్నదన్నారు.దిగుబడులు తగ్గటం,గిట్టు బాటు ధరలు లేకపోవటం విచారకరమన్నారు.దావులూరు పరిధిలోని రైతు సేవా కేంద్రంలో 5 వేల 20 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే కేవలం 215 మెట్రిక్ టన్ను ధాన్యం మాత్రమే ప్రభుత్వ కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు.మ ంత్రి నియోజకవర్గంలో రైతులకు ఇబ్బందులు తప్పటంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇక్కడే ఇలా జరుగుతుంటే ఇక రాష్ట్రంలోని రైతులు పరిస్థితి దారుణంగా ఉందని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ దొంతిరెడ్డి వేమారెడ్డి,వైసిపి మండల అధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి,జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి,నాయకులు భీమవరపు సంజీవ రెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,ఈదా హర్షవర్ధన్ రెడ్డి,కొల్లి రాఘవ రెడ్డి,చెంచల రామిరెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,తమ్మా సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

చెరుకుపల్లి, నవంబర్ 28 (ప్రభాతవార్త) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య . సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజలకు, రైతులకు అందిస్తున్న పథకాల పై సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 75 కిలోల ధాన్యాన్ని 1790 రూపాయలు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు నగదు 24 గంటల్లోపు చెల్లిస్తుందని రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఎండి ఫరూకు తెలిపారు. ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యగ్రహ యోజన పథకం ద్వారా 78 వేల రూపాయలు సబ్సిడీపై సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ పోతురాజు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని, పొదుపు పథకాలను అందిస్తుందని వాటిని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సిడిపివో అనసూయ తెలిపారు. రానన్న కాలంలో సాగునీటి ,మురుగునీటి కాలువలను ఆధునికరించి పొలాలు ముంపుకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సాగుబడికి సకాలంలో నీరు అందించే విధంగా ఆధునికరణ పనులు చేపట్టే విధంగా ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించడం జరిగిందని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, డిప్యూటీ ఎంపీడీవో జి శ్రీనివాసన్ ,ఎంఈఓ నవీన్ కుమార్ ,వీఆర్ఏఈ నాయక్, వైద్యాధికారులు సమద్, శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు, సర్పంచుల పలువురు పాల్గొన్నారు. అనంతరం భట్టిప్రోలు డిప్యూటీ ఎంపీడీవోగా ప్రమోషన్ పొందిన చెరుకుపల్లి పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావును అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు

చెరుకుపల్లి, నవంబర్ 28 ( ప్రభాతవార్త) : రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలుకు, ధాన్యం సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వీ.వాసుదేవ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద నుండి ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలను రైతులకు సంతృప్తికర రీతిలో సేకరించాలని వారికి ధాన్యం తాలూకు నగదును ప్రభుత్వం నుండి సకాలంలో పొందే విధంగా చొరవ చూపాలని సూచించారు. ప్రస్తుత వాయుగుండం తుఫాను రిత్యా రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పులిన్ పట్టాలను అందుబాటులో ఉంచి రైతులకు సౌకర్యాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సౌకర్యం కొరకు మరిన్ని టార్పులిన పట్టాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ,అగ్రికల్చర్ ఏవో ఎండి ఫరూక్, అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## జాతి వివక్షతను రూపుమాపిన పూలే

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు28, ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే జాతి వివక్షను రూపుమాపేందుకు నిరంతరం కృషి చేశారని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీలోని మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రంలో 135వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీసి మాట్లాడుతూ పూలే జీవితం నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాంప్రసాద్ మాట్లాడుతూ



పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించి, వితంతు వివాహాలను ప్రోత్సహించిన గొప్ప మానవతావాదిగా నిలిచారన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేశారన్నారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ సమాజంలో తారతమ్యాలు తొలగించడానికి పూలే చేసిన కృషి గొప్పదని కొనియాడారు. పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు మాట్లాడుతూ పూలే దంపతులు సమసమాజ స్థాపనకు బాటలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సిహెచ్.లింగరాజు, ఆచార్య తేజోమూర్తిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు పూలేను తన గురువుగా భావించారని పేర్కొన్నారు. పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ డా.కోటీ యాదవ్, సిఐ శివప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్, డిఐఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.

## ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడల్లో ఏఎన్‌యుకు బ్రాంజ్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు28, ప్రభాతవార్త: రాజస్థాన్‌లోని బికనీర్ లో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడల్లో ఏఎన్‌యు క్రీడాకారునికి బ్రాంజ్ పతకం లభించింది. 94 కెజిల వెయిట్‌లిఫ్టింగ్ కేటగిరిలో పోటీల్లో ఎం.అశోక్ పతకం పొందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ అశోక్‌ను అభినందించారు.

## గుంటూరు పశ్చిమలో సఖి రక్ష - సఖి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, నవంబర్ 28,ప్రభాతవార్త: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 24వ డివిజన్ మట్టుగుంట పోలేరమ్మ తల్లి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన "సఖి రక్ష - సఖి సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ద్వారా మహిళా ఆరోగ్య భద్రత కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.



ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో, 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు, 55 ఏళ్ళు పైన వయసున్న మహిళలకు ప్రత్యేకంగా, మూడు రోజులపాటు విస్తృత స్థాయి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. క్యాన్సర్లు, రెస్పిరేటరీ సమస్యలు, షుగర్, లైఫ్ స్టైల్ డిసార్డర్స్, ఎనీమియా వంటి మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి 14 రకాల ముఖ్యమైన హెల్త్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఒక వారం రోజుల్లో ప్రతి మహిళకు వ్యక్తిగత హెల్త్ కార్డు ఇచ్చి, ఏదైనా ఆరోగ్య సమస్యలు కనుగొంటే నేరుగా ప్రభుత్వ హాస్పిటల్‌కి రిఫర్ చేసి పూర్తి స్థాయి ఫాలో-అప్, చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అదే విధంగా ఆయుష్మాన్ భారత్ కింద ప్రతి మహిళకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ద్వారా మహిళల స్వయం సాధికారత కోసం ఈ పథకం మరో భారీ అడుగుగా నిలుస్తుందని, ప్రతిరోజు కనీసం 600 మందికి టెస్టులు - ట్రీట్మెంట్లు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని, ఇప్పటికే సఖి సురక్ష టీంను ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలైందని, టెస్టులు చేసిన ప్రతి మహిళకు పూర్తిస్థాయి చికిత్స అందించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ పై మంత్రివర్గ నిర్ణయం హర్షణీయం



అమరావతి. నవంబర్ 28,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేయటం పట్ల హర్షం వ్యక్తం చేసిన అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు. పెదమద్దూరు, ఎండ్రాయి, వైకుంఠపురం, కర్లపూడి, వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సభ్యులు నిర్ణయించారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ రాజధాని అమరావతి ని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారని అనేక ప్రపంచ స్థాయి సంస్థలను కొనసాగించి అమరావతికి తీసుకువస్తున్నారని పనులు ప్రారంభించి చేస్తున్నారు శరవేగంగా పనులు చేస్తున్నారు కావున రైతు సోదరులంతా సహృదయంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జీవకళతో విగ్రహాల తయారీ కాటూరి కే సొంతం: బాలస్వామి

తెనాలి మున్సిపాలిటీ నవంబర్28(ప్రభాతవార్త): జీవకళ ఉట్టిపడేటట్లు విగ్రహాలు తయారీ కాటూరి ఆర్ట్ గ్యాలరీ కే చెందిందని, పెనుగొండ వాసవి దేవాలయ పీఠాధిపతి,పరమ పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి( బాల స్వామీజీ)పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆటోనగర్లో ఉన్న కాటూరి ఆర్ట్ గ్యాలరీని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా స్వామి కాటూరి ఆర్ట్ గ్యాలరీలో నూతనంగా ప్రదర్శించబోతున్న : దాన్యం బండితో వస్తున్న రైతు విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం కాటూరి ఆర్ట్ గ్యాలరీ లో ఉన్న ఐరన్ స్క్రాప్, స్టెయిన్లెస్ స్టీల్, బ్రాంజ్ ,ఫైబర్ విగ్రహాలను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న అన్ని విగ్రహాలను పరిశీలించం ప్రతిదీ జీవకళతో ఉట్టిపడేలాగా సజీవంగా ఉన్నట్లు కాటూరి వారు తయారు చేశారని



కొనియాడారు.అలాగే రైతు మరియు సైనికుడు దేశానికి ఎంతో ముఖ్యమని వారు లేనిదే జీవన గమనం కష్టమని తెలియజేశారు. దేశానికి వెన్నెముక రైతు, అలాంటి రైతు విగ్రహాన్ని ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉందని స్వామీజీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నందుకు కాటూరి వారిని మరియు వారి కుమారులు రవిచంద్ర, శ్రీహర్ష లను ప్రశంసించారు ఈ సందర్భంగా కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బ్రాంజ్,ఫైబర్,పంచలోహ,స్టెన్లెస్ స్టీల్,ఐరన్ స్క్రాప్ తో చేసిన విగ్రహాలతో దేశంలోనే పెద్దదైన కాటూరి ఆర్ట్ గ్యాలరీని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ఎంతోమంది ప్రముఖులు ఈ ఆర్ట్ గ్యాలరీని సందర్శించారని, అలాగే 20 టన్నుల ఐరన్ స్క్రాప్ వినియోగించి చత్రపతి శివాజీ మహారాజ్ ఆరు పలకల మండపంలో ఆశినులైనటువంటి విగ్రహాన్ని తయారు చేస్తున్నామని,అది త్వరలోనే పూర్తవుతుందని, అలాగే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాఖండాల్లో కొన్నింటిని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఉండాలి అనే ఉద్దేశంతో ముందుగా విజయనగరంలోని హంపిలోని శిథిలావస్థలో ఉన్న రథాన్ని పోలిన రథాన్ని తయారు చేస్తున్నట్లు కాటూరి చెప్పారు. అలాగే ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తే మరింత గొప్ప కళాఖండాలు సృష్టిస్తామని తెనాలికే కాకుండా రాష్ట్రానికి శిల్పకళ ద్వారా మరింత పేరు తీసుకొస్తామని కాటూరి తెలిపారు.స్వామీజీ తో పాటు టిటిడి దాస ప్రాజెక్ట్ చైర్మన్ గోవాడ వాసు,షణ్ముఖ జువెలరీస్ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావుకలిసి సందర్శించారు.చివరిగా కళా రత్న కాటూరి దంపతులు బాలస్వామిని పూలమాల మరియు శాలువాతో సత్కరించి, తమ ఆర్ట్ గ్యాలరీకి విచ్చేసినందుకు స్వామీజీకి కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## నల్లబార్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ హేనాప్రియ

పెదనందిపాడు నవంబర్ 28 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం గోగులమూడి లో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నల్లబార్లీ పొగాకు పంటకు విరామం ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ హేనాప్రియ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో.నెం.740, ది.22082025 ప్రకారం నల్లబార్లీ పొగాకు పంటను నిషేదించడమైనది అన్నారు. రైతులు ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా నల్లబార్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ ను నియమించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ టాస్క్ ఫోర్స్ టీం లో పెదనందిపాడు మండల తహసీల్దార్ చైర్మన్ గా, మండల వ్యవసాయ శాఖ అధికారి కన్వీనర్ గా, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు మెడికల్ ఆఫీసర్ మెంబర్లు గా ఉన్నారని తహసిల్దార్ పేర్కొన్నారు. ఎం ఏ ఓ ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటలుగా శెనగ, మొక్కజొన్న, జొన్న వంటి పంటలు సాగు చేసుకోవాలన్నారు. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు కరపత్రాలు అందజేసి, హౌస్ హోల్డ్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఐ అబీద్ అలీ.వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక సామాజిక విప్లవ మూర్తి జ్యోతిరావు పూలే

పెదనందిపాడు నవంబర్ 28 (ప్రభాతవార్త) ఆనాటి సమాజంలోని కుల వివక్షత, అంటరానితనం పై పోరాటం చేసి వెనకబడిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల వారి హక్కుల సాధన కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త ,ఆధునిక సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెదనందిపాడు, శాఖా గ్రంధాలయం నందు ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు,సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, విద్య ద్వారానే సామాజిక అసమానతలను రూపుమాపవచ్చు అని నమ్మి బాలిక విద్య కోసం అనేక పాఠశాల స్థాపించారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి, సమ సమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, రవి,శ్రీనివాస్, శివయ్య. ఆనందరావు, మంజుల , తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, నవంబర్ 28,ప్రభాతవార్త: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు ఫూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం కల్పించి, మహిళా విద్యకు పునాది వేసిన మహోన్నత సంస్కర్త జ్యోతిరావు ఫూలే గారి



స్ఫూర్తి వల్లే నేడు సమాజంలో ప్రతి మహిళ, ప్రతి బడుగు వర్గానికి చెందిన వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే గారు తెలిపారు.సత్యశోధక్ సమాజం ద్వారా కుల వివక్ష నిర్మూలన, మహిళా సాధికారత, విద్యా విస్తరణ కోసం ఫూలే దంపతులు చేసిన సేవలు అజరామరమని పేర్కొన్నారు. పూణెలో 1848లో బాలికల కోసం మొదటి పాఠశాల స్థాపించి, వితంతువుల సంరక్షణకు గృహం ఏర్పాటు చేయడం ద్వారా సమాజ అభ్యున్నతికి మార్గదర్శకులయ్యారని గళ్ళా మాధవి గారు గుర్తుచేశారు.గాంధీజీకి ముందే "మహాత్మ అనే బిరుదు పొందిన మహనీయుడు ఫూలే అని, ఆయన స్ఫూర్తితోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి నేతలు ఉన్నత విద్యను సాధించి దేశ అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. సమాజంలో ప్రతి ఆడపిల్ల చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జ్యోతిరావు ఫూలేకు అర్పించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు పేర్కొన్నారు.

## శ్రీసాలిగ్రామ మఠంలో గంగపూజ:

తెనాలి మున్సిపాలిటీ నవంబర్28(ప్రభాతవార్త): పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో,శ్రీ విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీ సాలిగ్రామ మఠం నందు నూతనంగా నిర్మించబోయే శ్రీ సరస్వతి ఆలయంలో



శుక్రవారం గంగపూజ(నూతనంగా బోరు వేయుట)నిర్వహించారు.ఈ సందర్భంగా,పెనుగొండ శ్రీ వాసవి క్షేత్ర మఠాధిపతి,పరమ పూజ్య శ్రీశ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) వారి ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీ సరస్వతీ మాత ఆలయ ప్రాంగాణంలో,శ్రీ జయలక్ష్మి మాతృమండలి సభ్యులచే, సామూహిక లలితా సహస్రనామ స్తోత్రం మరియు సరస్వతీ స్తోత్రాలు పఠనం నిర్వహించారు.అనంతరం భక్తులకు,శ్రీ బాలస్వామి వారిచే తీర్థప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు గుంటూరు కృష్ణాజిల్లాల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు,శ్రీ విద్యాపీఠం కార్యదర్శి కొణిజేటి గోపాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి ముద్దాబత్తుని రమణయ్య,కోశాధికారి గోపు రామకృష్ణ,పలువురు సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మంగళగిరి తాడేపల్లి



నగరపాలక సంస్థ పరిధి నూతక్కి, చిర్రావూరులో ఆయన పర్యటించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వ అధికారులు సహకరించడం లేదనే సమాచారం అందుకుని సంబంధిత ఉన్నతాధికారులతో వెంటనే మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ శుక్రవారం నుంచే పంట కొనుగోలు ప్రారంభమవుతుందని రైతులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## శనగ రైతుల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు

గుంటూరు వెస్ట్, నవంబర్ 28,ప్రభాతవార్త: గుంటూరు శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ ర్నాష్ట్రంలో శనగ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ప్రకాశం జిల్లాలో రెండేళ్లుగా 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు పేరుకుపోయాయని, ప్రభుత్వం ధర



పెంచకపోవడంవల్ల ధర పెరిగితే అమ్ముకుందామని రైతులు శీతల గిడ్డన్గుల్లో నిల్వపెట్టారని రైతులు తమగోడు వెలబోసుకుంటున్నారని తెలియజేసారు . గతేడాది క్వింటాలు ధర రూ.10 వేలు ఉండగా, ఇప్పుడు రూ.5,400కు పడిపోయింది. ఈ ధరకు అమ్మితే నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. మళ్లీ సీజన్ రానే వచ్చింది. శనగ సాగుపై రైతులు ఇప్పుడు సందిగ్ధంలో ఉన్నారు. గతేడాది పండించిన పంట అలాగే ఉండడంతో మళ్లీ పంట వేస్తే పరిస్థితి ఏమిటనే ఆందోళన రైతులు చెందుతున్నారని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రకాశం జిల్లాలో లక్ష ఎకరాల్లోపైగా శనగ సాగు ఉంది. మిగతా పంటలతో పోలిస్తే పెట్టుబడి కొంత తక్కువ. కౌలు రైతులు కూడా శనగను సాగు చేస్తున్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పదేళ్ల క్రితం రైతులను శనగ వైపు మళ్లించారు. కోస్తా మండలాలతోపాటు పశ్చిమ ప్రాంతంలోని గిద్దలూరు నియోజకవర్గంలోనూ శనగ పంట విస్తారంగా సాగులో ఉంది. జిల్లాలో శనగ సాగుకు వాతావరణం కూడా అనుకూలం. పత్తికి ధరల్లేక దాన్ని వదిలేశారు. ఈ భూముల్లోనూ శనగ సాగు పెరిగింది. పొగాకు పంటకు ధరల్లేక గతంలో రైతులు ఆత్మహత్యల బాట పట్టారని,దేశానికీ అన్నంపెట్టే రైతు ఆత్మహత్యలు దేశానికీ మంచిదికాదని వినోదుల నరసింహారావు బాధాతప్త హృదయంతో వెల్లడించారు.

## సత్తనపల్లి ఆర్డీవోకు సమస్యలు వివరించిన రైతుసంఘం నాయకులు

అచ్చంపేట, నవంబర్ 27 (ప్రభాత వార్త):అచ్చంపేట మండలం చెరుకుంపాలెం గ్రామం తాళ్ళచెరువు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను సత్తనపల్లి ఆర్డీవో రమాకాంత్ గురువారం రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతుల తరఫున రైతు సంఘం నాయకులు ఆర్డీవోతో సమావేశమై తమ సమస్యలను వివరించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ చెరుకుంపాలెం గ్రామం తాళ్ళచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 321లో ఉన్న



భూములకు సంబంధించిన వివాదం గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని, అన్ని ఆధారాలు చూపించినా ఫారెస్ట్ అధికారులు సమస్యను లాగుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య త్వరగా పరిష్కరించకపోతే న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని రైతు సంఘం నాయకులు ఆర్డీవోకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో రమాకాంత్, డిఆర్ఓ కుసుమకుమారి, అటవీ మరియు రెవెన్యూ శాఖ రికార్డులన్నింటినీ పరిశీలించాలని సూచించారు. అలాగే మంగళగిరి నుండి ఫీల్డ్ మ్యాప్ రికార్డు తీసుకురావాలని సర్వేయర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతు సంఘం నాయకులు ఆర్. వెంకటేశ్వర్‌రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కేకే రెడ్డి రైతులు సుంకర భానురావు, కొంపెర్ల స్వామి, కత్తులు నాగరాజు, కొంపెర్ల స్వామి రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను త్వరలో లబ్ధిదారులకి అందిస్తాం: ఆలపాటి



తెనాలి టౌన్ నవంబర్28(ప్రభాతవార్త): టిడ్కో గృహాలను త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆలపాటి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెన్షన్లు ఇల్లు వంటి సమస్యలపై పలువురు ఎమ్మెల్సీ ఆలపాటికి అర్జీలు అందజేశారు. అనంతరం ఆలపాటి మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత విభాగాలకు పంపి సమస్యలు త్వరలోనే పరిష్కారమయ్యే దిశగా ఆదేశాలు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కుద్దూస్, జొన్నాదుల మహేష్,కౌన్సిలర్ త్రిమూర్తి, బీసీ సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గ,సుభాష్ బాబు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సినీనిర్మాత దాసరి కిరణ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

తెనాలి టౌన్, నవంబర్28(ప్రభాతవార్త): ప్రముఖ సినీ నిర్మాత, వ్యాపారవేత్త,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు,దాసరి కిరణ్ కుమార్ జన్మదిన సందర్భముగా, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి ఆధ్వర్యంలో, దాసరి కిరణ్ కుమార్ మిత్రమండలి సహకారంతో,శుక్రవారం



పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద అనాథలు, నిరాశ్రయులు,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం దాసరి కిరణ్ కుమార్ మిత్రమండలి సభ్యులు షేక్ మీరావలి,మునిపల్లి వంశీ మాట్లాడుతూ, మా మిత్రుడు శ్రేయోభిలాషి ప్రముఖ సినీ నిర్మాత వ్యాపారవేత్త దాసరి కిరణ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి వారి సహకారంతో నిరాశ్రయులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని, కిరణ్ అన్న ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ మోలాలి, షేక్ కాలేషా,షేక్ చిన్న బాజీ, ఎస్.రాంబాబు,బి పోతురాజు మరియు శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## దీనజనబాంధవుడు మహాత్మా పూలే:ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ నవంబర్28(ప్రభాతవార్త): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జనబాంధవుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు ఫూలే 135వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే బలహీన వర్గాలకు



గొంతు గల మారి వారి అభ్యున్నతికి పాటుపడడమే కాకుండా చదువుకొని కూడా అన్యాయాన్ని ఎదిరించి మాట్లాడలేకపోతే అది చదువుకున్నట్లు కాదని బానిసత్వ పాఠాలు నేర్చుకున్నట్లు అవుతుందని పిలుపునిచ్చారు. అంతేకాకుండా అన్యాయం మనకి జరిగిన మరొకరికి జరిగిన విద్యావంతులెవ్వరు సహించకూడదని మహాత్మ జ్యోతిరావు ఫూలే నినాదం అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు ఫూలే తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అంకితం ఇచ్చారని, సమాజంలో బలహీనవర్గాలు ఒక భాగం అని వారు లేని సమాజాన్ని ఊహించలేమని ఫూలే రుజువు చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గిరి గణేష్,పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీరామ్ సుభాష్ బాబు,పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్,పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్,పార్టీ సీనియర్ నాయకులు అక్కిసెట్టి వెంకటేశ్వరరావు జాస్తి బుజ్జి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకి నివాళులు అర్పించిన కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ కన్నా కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా కన్నా గారు మాట్లాడుతూ.. సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటంచేసి. వెనకబడిన బడుగు బలహీన వర్గాలకు



హక్కులు.మహిళలకు విద్యాభివృద్ధికి కల్పించిన గొప్ప సంఘసంస్కర్తగా. ఎన్నో సేవలందించారు.అలాంటి మహనీయుడి వర్ధంతి సందర్భంగా. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారతదేశ రాజకీయాల్లో లోక్ జనశక్తి పార్టీ ప్రభంజనం

సత్తెనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త: బహుజనుల రాజ్యాధికారం కోసం పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వాన్ ఏర్పాటు చేసిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) రెండున్నర దశాబ్దాలుగా భారతదేశ రాజకీయాల్లో వెలుగని ముద్ర వేసుకుంటూ ప్రభంజనం సృష్టిస్తోందని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీహార్ లో 5 ఎంపీ లు, 19 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు నాగాలాండ్ రాష్ట్రంలో ఇద్దరు, ఝార్ఖండ్ ఒక ఎమ్మెల్యే ఉండటంతో పాటు కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. రామ్ విలాస్ పాశ్వాన్ ఎనిమిది సార్లు లోక్ సభకు ఒకసారి రాజ్యసభ కు ఎంపికై విపి సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రాల్, వాజ్ పాయ్, మన్మోహన్ సింగ్, మోదీ ఇలా ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు



శాఖలకు మంత్రిగా పనిచేసి ఆ శాఖలో వన్నె తేవటంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అగ్రవర్ణాల్లో పేదలు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధి కి ఆయన ఎంతగానో పాటుపడ్డారని తెలిపారు. పాశ్వాన్ ఆశయాల సాధన కోసంఆయన కుమారుడు, ప్రస్తుత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ పాటు పదుతున్నారని పేర్కొన్నారు. ఈ పార్టీ మీద.. మనది.. మన అందరిదనీ రాష్ట్రం, దేశంలో పార్టీ ని ఆదరించి అండగా నిలవాలి అయన పిలుపునిచ్చారు. తొలుత కోసి పలువురికి పంపిణీచేసి అనంతరం పలువురు మహిళల కు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, షేక్ ఖాసీం పీరా, జి.పవన్ కుమార్,సుభాని, కొరబండి రాబర్ట్ రతదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాపాల పాలన.. నేటికీ పేదల్ని శాపంలా పీడిస్తోంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: 167 ఏ జాతీయ రహదారి విస్తరణతో రైతులకు జరిగిన నష్టం గత పాలకుల పాపాల ఫలితమేనని, రోడ్ల కోసం భూములు, స్థలాలు, ఇళ్లు ఇచ్చిన వారికి అన్యాయం జరగడాన్ని సహించబోమని, అవసరమైతే టోల్ వసూలు కాలపరిమితి పెంచైనా రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) నిర్వహించిన ప్రత్తిపాటి.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వ అరాచకాలు, దోపిడీపైనే ఎక్కువ ఫిర్యాదులు.. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, దోపిడీపైనే ప్రజల నుంచి



ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్న ప్రత్తిపాటి, టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో సొంతింటి కోసం ప్రజలు దరఖాస్తులు ఇస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు టిడ్కో సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అసంపూర్తిగా ఉన్నఇళ్లను సకాలంలో పూర్తి చేసేలా పనులు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి చెప్పారు. మార్చి నాటికి అర్హులకు ఇళ్ల కేటాయింపు పూర్తవుతుందన్నారు. జగన్ హయాంలో కేటాయించిన సెంటు పట్టాల కేటాయింపు, జగనన్న కాలనీల నిర్మాణ సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం ఉండబట్టే ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. జగన్ పాలన పేదలకు శాపంగా మారింది. పేదల పేరు చెప్పి జగన్ రాష్ట్రాన్నే కొల్లగొట్టాడు. ఐదేళ్ల జగన్ పాలన పాపాలు పేదలకు శాపంగా మారాయని, పేదల పేరుచెప్పుకొని వారిని ఉద్ధరిస్తున్నట్టు ప్రజల్ని నమ్మించిన జగన్, రాష్ట్రాన్నే కొల్లగొట్టాడని దాని ఫలితమే కూటమిప్రభుత్వంలో ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న సమస్యలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించే గ్రీవెన్స్ లకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడానికి జగన్ దోపిడీ, అవినీతి, అరాచకాలే కారణమన్నారు. భూములపై గీతలు గీసి ప్లాట్లపేరుతో గత అవినీతి మంత్రి కోట్లు కాజేశారు చిలకలూరిపేట నియోజకవర్గంలో గతంలో ప్రాతినిధ్యం వహించిన మాజీ అవినీతి మంత్రి ధనార్జనే ధ్యేయంగా అక్రమ లేఅవుట్లను పెంచి పోషించారని, కేవలం భూములపై గీతలు గీసి ప్లాట్లు అమ్ముకొని వారి దారి వారు చూసుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గత ఐదేళ్లు చిలకలూరిపేట పట్టణానికి చుట్టు పక్కలున్న భూముల్లో అనధికార లేఅవుట్లు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అడ్డగోలుగా సాగాయన్నారు. కాలువలు, డొంకలు, వాగులు, వంకలు సహా చివరకు ప్రభుత్వ భూముల్ని కూడా అమ్మకానికి పెట్టేసి కోట్లు కొల్లగొట్టేసి నేడు ప్రజలకు ముఖం చాటేశారని ప్రత్తిపాటి తెలిపారు. వారు చేసిన పాపాల నుంచి తమను కాపాడాలంటూ భూములు కొన్నవారు దిక్కుతోచని స్థితిలో నేడు తమను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. మధ్య, దిగువ తరగతి ప్రజల ఆశల్ని సొమ్ముచేసుకున్న గత పాలకుల్ని ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. గత పాలకుల నిర్లక్ష్య ఫలితమే 167ఏ జాతీయ రహదారి రైతుల సమస్య.. 167 ఏ జాతీయ రహదారి విస్తరణ వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం గత ప్రభుత్వంలో పరిహారం నిర్ణయించలేదని, దాంతో వారు ఇప్పుడు న్యాయం చేయమంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రైతులకు న్యాయం జరిగేలా, వారికి సంతృప్తికరమైన ధర ఇవ్వాలని, అవసరమైతే టోల్ ఛార్జీలు మరికొన్నాళ్లు పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రైతుల సమస్యలపై కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, గతపాలకుల నిర్లక్ష్యంతో నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కోర్టులు, చట్టాలున్నాయని రైతుల్ని ఇబ్బందిపెట్టేలా వ్యవహరిస్తామంటే సమస్య ఇంకా జటిలం అవుతుందన్నారు. భవిష్యత్ లో జరిగే రోడ్డు విస్తరణలో కూడా ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంపద పెంచాలన్న ఆలోచనలో భాగమే.. రైతన్నా మీకోసం...: ప్రత్తిపాటి

నాదెండ్ల, నవంబర్ 28, ప్రభాతవార్త: వ్యవసాయాన్ని పండుగగా మార్చి, రైతులకు మేలు చేకూర్చాలన్న గొప్ప సంకల్పంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సాగు విధానాలను ప్రవేశపెట్టి, వాటిపై వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి అవగాహన కల్పించే కార్యక్రమం తలపెట్టారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.శుక్రవారం నాదెండ్ల మండలం సాతులూరు, చందవరంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. రైతుల్ని కలిసి వారితో మాట్లాడారు. పత్తి కొనుగోళ్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని రైతులు ప్రత్తిపాటికి తెలియచేయగా, సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు. రైతుల్ని కలిసి మాట్లాడిన అనంతరం.. గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్ర రైతాంగం పరిస్థితి ఈ ఏడాది బాగోలేదన్న ప్రత్తిపాటి.. తుపాన్ల వల్ల అన్నిపంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. నష్టపోయిన రైతులకు న్యాయంచేసి, రాబోయే రోజుల్లో వారి సంపద పెంచాలన్న గొప్ప ఆలోచనతోనే ముఖ్యమంత్రి రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

# పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే

గుంటూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్28: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే "పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే" కార్యక్రమంలో ఈ రోజు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత, సర్వీసు సంబంధిత, బదిలీలకు సంబంధించిన మరియు ఇతర పరిపాలనా సమస్యలపై వినతులు సమర్పించారు. ఎస్పీ మొత్తం 15 వినతులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును



పరిగణించి, సమయానుకూలంగా పరిష్కారం లభించేలా చూడాలని ఆయన సూచించారు.పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం పట్ల పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది అని పేర్కొన్నారు. ఎటువంటి భయాలకు తావివ్వకుండా పోలీస్ సిబ్బంది తమ వినతులు, సమస్యలను నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తెలియజేయ వచ్చని స్పష్టంగా తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కారమైతేనే వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.అన్ని స్థాయిల పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల్లో నమ్మకం, భరోసా కలిగించే విధంగా వ్యవహరించి, ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు."పోలీస్ శాఖ ఒక కుటుంబం లాంటిది. ప్రతి సభ్యుడు పరస్పరం అర్థం చేసుకొని, సహకార భావంతో పనిచేయాలి. సిబ్బంది సంక్షేమానికి నేను ఎప్పుడూ అండగా ఉంటాను" అని ఎస్పీ వకుల్ జిందాల్, అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శాసనసభ్యులు కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త: సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి




నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారుప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు

## నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలి

సత్తెనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందినియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరిని అభినందించిన శాసనసభ్యులు కన్నా.



సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు అంగన్వాడి ఉపాధ్యాయులకు మరియు హెల్పర్స్ సంబంధించిన నియామక పత్రాలను అందించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారుఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు పాల్గొన్నారు

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: నియోజకవర్గవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో నిర్వహించే వైద్య శిబిరాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు గుర్తింపు ధృవీకరణ పత్రాలతో పాటు, గతంలో చేయించుకున్న వైద్యపరీక్షల రిపోర్ట్స్ తో రావాలన్నారు. గతంలో ఎక్కడా వైద్యపరీక్షలు చేయించుకోని వారుంటే, శిబిరం లోనే ఉచిత వైద్య పరీక్షల నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్య తీవ్రతను బట్టి వినికిడి సమస్య బాధితులకు జనవరిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వినికిడి మిషన్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దిన్ దయాళ్ సంస్థ నిర్వాహకులు రామాంజనేయులు తెలిపారు.

## అవార్డు గ్రహీతలకు అభినందన

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని చౌత్రా సెంటర్ నందు శివాలయం ప్రక్కన గల వాసవి జ్ఞాన మందిరంలో 2025 సంవత్సరములో వాసవి క్లబ్స్




చేసినటువంటి పలు సేవా కార్యక్రమాలకు అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా జిల్లా స్థాయిలో 10 అవార్డులతో ప్రథమ స్థానంలో నిలిచిన వాసవి క్లబ్(768) చిలకలూరిపేట వారికి అందజేసి క్లబ్ ప్రెసిడెంట్ అయితా వెంకట ప్రసాద్ ను ఘనంగా సత్కరించిన జు 204 తి జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి.

## టిడ్కో గృహాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదవారికల టిడ్కో గ్రహాలు.. టిడ్కో గృహాల సమస్యలు పరిష్కారంపై మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక ఆదేశాల మేరకు 52 ఎకరాలలో ఉన్నటువంటి టిడ్కో గ్రహాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలు స్వయంగా వినతి పత్రాల ద్వారా తెలుసుకున్న చైర్మన్ రఫాని గారు... సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## చిలకలూరిపేటలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద గురువారం నాడు ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ సిఐ రమేష్ హాజరై, ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు.



ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించాల్సిన ఆవశ్యకత గురించి ది। రమేష్ డ్రైవర్లకు వివరించారు. ముఖ్యంగా, నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోకూడదని, మరియు రాత్రి వేళల్లో మహిళా ప్రయాణికుల పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్28.: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంతమైన తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేలపాడు గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 జాతీయ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిలో శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఉద్దండరాయుని పాలెంలోనిర్వహించిన ఈ ముఖ్యమైన కార్యక్రమానికి, తరువాత తిశి దిళిదీతి కాన్ఫరెన్స్ హాల్లో పలు శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైయ్యారు .ఈ సందర్భంగా వీవీఐపీలు, వీఐపీల పర్యటన నేపథ్యంలో చేసిన విస్తృత భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ



ప్రత్యక్షంగా పరిశీలించి, అన్ని ప్రదేశాల్లో బందోబస్తుకు కేటాయించిన పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ శంకుస్థాపన కార్యక్రమం జరిగే



ప్రదేశం, సభా వేదిక సమీక్షా సమావేశం నిర్వహించే కాన్ఫరెన్స్ హాల్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు. వీవీఐపీ, వీఐపీల రాకపోకల మార్గాలలో రూట్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయించేలా చూడాలని, ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. తిశి దిళిదీతి భవన ప్రాంగణంలోని సమావేశ ప్రదేశం, కాన్ఫరెన్స్ హాల్ మొదలగు ప్రాంతాల్లో భద్రత (ఇన్నర్ కార్డన్, అవుటర్ కార్డన్) సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, ఎవరికి అసౌకర్యం కలగకుండా సున్నితంగా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలనీ ఆదేశించారు.అత్యున్నత స్థాయి ప్రజాప్రతి నిధుల, అధికారుల పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ సమిష్టిగా, సమన్వయం కలిగి పని చేయాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు బిజు రమణమూర్తి(అడ్మిన్), తిగిజు రవికుమార్ (లి వీ), తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ,ఎస్బి డీఎస్పీ గొట్టిపాటి. శ్రీనివాసరావు, ఇతర డీఎస్పీలు, తుళ్లూరు సీఐలు కొంకా. శ్రీనివాసరావు, మాతంగి. శ్రీనివాసరావు, తుళ్లూరు ట్రాఫిక్ సీఐలు కోటేశ్వరరావు,వెంకటరావు, ఎస్బి సీఐ శ్రీహరి,పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే .

సత్తెనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో తాలూక సెంటర్ లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు చామర్తి చిన్న మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన,అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో జ్యోతిరావు ఫూలే చేసిన కృషి మరువలేనిదన్నారు. జ్యోతిరావు ఫూలే 1848లో పూణేలోని భిడేవాడలో బాలికల కోసం తన మొదటి




పాఠశాలను ప్రారంభించారన్నారు.ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుంటూరు గోవింద్, పల్లపు అంకమ్మ రావు, మారెళ్ళ మల్లేశ్వరరావు,పిక్కిలి శివ, కుమ్మరి దస్తగిరి,పిల్లట్ల ఆంజనేయులు, పల్లపు ధర్మారావు, మంగళపురి నాగేశ్వరరావు, పిల్లికతుపుల నాగేశ్వరరావు, మోదుగుల బాజ్జీ, గొట్టం వెంకటేష్, పాపిశెట్టి ప్రసాద్, తుళ్ళూరు శివరామ కృష్ణ, కంటూ నాగ మల్లేశ్వరరావు,కారుమంచి గంగ రాజు,చావల వెంకటేశ్వర్లు,టైలర్ చిన్న షరీఫ్, పి.పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల్ని దేశం గర్వించే స్థానంలో నిలపాలన్నదే లోకేశ్ ఆలోచన : ప్రత్తిపాటి

నాదెండ్ల, నవంబర్ 28, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం సాతులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుతో కలిసి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇరువురూ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి, కొత్తగా నిర్మించిన డిజిటల్ ల్యాబ్, తరగతి గదిని ప్రారంభించి, విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడి బతికే పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని విద్యార్థుల్ని దేశం గర్వించే స్థాయిలో తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని, పాఠశాలల అభివృద్ధికి నిధులు కావాలని కోరిన వెంటనే లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, విద్యార్థులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పదేపదే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సొంతనిధులతో విద్యార్థులకు మేలు చేస్తున్నారు.. విద్యార్థులకు విలువలతోకూడిన బోధనతో పాటు, సాతులూరులోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గోరంట్ల శ్రీనివాసరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మంచి భావాలు కలిగిన మంచి ఉపాధ్యాయుడిగా ఆయన పేరుపొందారని, గతంలో కొండవీడులో పనిచేసినప్పుడు రూ.15లక్షల సొంత నిధులతో అక్కడి పాఠశాలను అభివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి శ్రీనివాసరావు అన్నారు. విద్యారంగాన్ని లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారు : అరవిందబాబు ప్రజలంతా ఉమ్మడిగా గతప్రభుత్వంపై గొప్ప పోరాటం చేయబట్టే.. 2024 ఎన్నికల్లో కూటమిప్రభుత్వానికి భారీ మెజారిటీ దక్కిందని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రాష్ట్ర విద్యారంగాన్ని.. మంత్రి లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, సాతులూరు గ్రామ నాయకులు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ



చేశారు. 47 మంది లబ్ధిదారులకు రూ.21.61 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# మలేషియా యూనివర్సిటీతో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం

నరసరావుపేట,నవంబర్ 28 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ప్రపంచ ప్రఖ్యాత చెందిన మలేషియా యూనివర్సిటీ తో ఎం. ఓ.యు కుదుర్చుకుంది. శుక్రవారం వివరాలను కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తెలియజేశారు. తమ విద్యార్థుల అభ్యున్నతి ధ్యేయంగా ఈ ఒప్పందం జరిగిందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తమ విద్యార్థులతో పాటు అధ్యాపకులకు అనేక ప్రయోజనాలు ఒనగూరుతాయ న్నారు. స్టూడెంట్ ఎక్స్ఛేంజ్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్,సంయుక్త పరిశోధనలు, జాయింట్ వర్క్ షాపులు,కాన్ఫరెన్స్ లు,గ్లోబల్ లెర్నింగ్ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.



ఎన్. ఈ. సి కళాశాలలో చదువుకునే విద్యార్థులకు అంతర్జాతీయ ప్రగతికి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. కళాశాల డైరెక్టర్ సుహాసిని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం ద్వారా ఉద్యోగ అవకాశాలను, ప్రపంచ స్థాయి విద్యను అందించే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. కార్యక్రమంలో మలేషియా యూనివర్సిటీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పూలే అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పాలన: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,నవంబర్28,ప్రభాతవార్త: బడుగు,బలహీన,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని ప్రభుత్వ చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సమసమాజ స్థాపనే లక్ష్యంగా సామాజిక అంతరాలపై,కుల వివక్షపై పూలే సాగించిన పోరాటం ఆదర్శనీయని కొనియాడారు. అంతేకాకుండా మహిళా



విద్య కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూలే అడుగుజాడల్లో పరిపాలన కొనసాగిస్తూ సంక్షేమం,అభివృద్ధి ప్రజలందరికీ చేరువ చేశారని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం జ్యోతిరావు పూలే ఎనలేని కృషి: వైకాపా నాయకులు



వినుకొండ,నవంబర్28,ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని కుల అంతరాలపై అణగారిన వర్గాల ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మహా గొప్ప వ్యక్తి జ్యోతిరావుపూలే అని పలువురు నేతలు కొనియాడారు. కార్యక్రమంలో నియోజ కవర్గ,పట్టణ,మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,నవంబర్28,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత ్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కాంర్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ



సమస్యలపై పట్టణంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జీ.వీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు వాలీబాల్ జట్టుకు ఈపూరు విద్యార్థి ఎంపిక



ఈపూరు,నవంబర్28,ప్రభాతవార్త: ఆచార్య నాగార్జున విశ్వవిదాలయ వాలీబాల్ జట్టుకు మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కాలేజి విద్యార్థి ఎస్.కె ఉస్మాన్ ఎంపికైనట్లు కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కృష్ణవేణి డిగ్రీ కాలేజిలో ఈ నెల 25 నుంచి 27 వరకు జరిగిన అంతర్ కళాశాలల వాలీబాల్ టోర్నమెంట్ నందు ఉస్మాన్ అద్వితీయ ప్రతిభ కనబర్చి యూనివర్సిటి జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కాకినాడ జేఎన్టీయూ నందు డిసెంబర్ 15న జరగనున్న దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఏఎన్‌యు జట్టు తరుపున పాల్గొననున్నట్లు తెలిపారు. కాలేజ్ యాజమాన్యం,అధ్యాపక బృందం ఉస్మాన్‌ను అభినందించారు.

## ఏపీడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షునిగా శివ

గురజాల, నవంబరు 28 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యుజే) అనుబంధ సంస్థ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా మహాసభ శుక్రవారం విజయవాడలోని ధర్నాచౌక్ హౌస్ ఆఫ్ కామర్స్ హాల్లో నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షునిగా యేచూరి శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం, ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని శివ అన్నారు. గురజాల మండల వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. గురజాల పట్టణానికి చెందిన శివ మండల స్థాయి రిపోర్టర్ నుంచి రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికవడం అభినందనీయమన్నారు. అభినందనలు తెలిపిన వారిలో సీనియర్ రిపోర్టర్ సుబ్రహ్మణ్యం, ఆవంట కృష్ణ, నాగులమీరా, సైదా, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బుచ్చిబాబు, యేచూరి మణిదీప్, వేదమణి, ఏసుబాబు, రెంటాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా సులోమాన్‌ఖాన్

కారంపూడి, నవంబరు 28 ప్రభాతవార్త: సర్వేయర్ల సంగం పల్నాడు జిల్లా సంయుక్త కార్యదర్శిగా సులోమాన్‌ఖాన్ శుక్రవారం ఎన్నికయ్యారు. సుదీర్ఘకాలంగా పల్నాడు జిల్లాలోని కారంపూడి, ఈపూరు, మాచవరం మండలాల్లో మండల సర్వేయరుగా విధులు నిర్వహించారు. యూనియన్‌లో చురుకైన నాయకుడిగా పనిచేస్తూ, గ్రామాల్లోని రైతుల సమస్యలను పరిష్కరించారు. ఉన్నతాధికారుల



మన్ననలు పొందారు. గురజాల డివిజన్‌కు ఈసీ మెంబర్‌గా పనిచేస్తున్నారు.

**ఘనసత్కారం:** సర్వేయర్ల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సులోమాన్‌ఖాన్‌ను రెవెన్యూ, గ్రామ సర్వేయర్లు పూలమాలలు శాలువా, మిఠాయిలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సులోమాన్‌ఖాన్ మాట్లాడుతూ గ్రామాల్లోని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సులోమాన్‌ఖాన్‌ను తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, ఆర్‌ఐ వేముల శ్రీనివాసరావు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు అభినందించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు


మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త: ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సూచన మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, రీడ్స్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల బస్టాండ్ ప్రాంగణంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు కంభంపాటి అనిల్, మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ కేవీ చారి, డిపో మేనేజరు బత్తుల వీరాస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజలకు హెచ్ఐవీ వ్యాప్తి, మార్గాలు, నివారణ చర్యలు, సురక్షిత జీవన విధానం, నియమిత వైద్య పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి రీడ్స్ ప్రాజెక్టు మేనేజరు కోమలి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ ఎన్‌జీటీసీ కౌన్సిలర్ బి.శ్రీను, డా. సురేష్, రీడ్స్ టీఐ ఆవుట్‌రీచ్ వర్కర్ మౌలాలి, పీర్ ఎడ్యుకేటర్ ఆశ, మస్తాన్‌బీ, టీఐ సిబ్బంది, కమ్యూనిటీ సభ్యులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్‌పై అవగాహన

మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త: మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ కేవీ చారి మాట్లాడుతూ గుండెపోటు వచ్చినప్పుడు, యాక్సిడెంట్ అయినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడంపై వివరించారు. అవసాన్న స్థితిలో ఉన్నప్పుడు సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలను రక్షించవచ్చన్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి : పాల్గొన్న ఎమ్మెల్యే

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పల్నాడు బస్టాండ్ రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి, బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ భారతదేశపు తొలి సామాజిక



ఉద్యమకారులుగా పూలే మరియు సావిత్రిబాయి పూలే, మహిళల విద్య ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందని అనేక బాల బాలికల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, 2029 సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట అసెంబ్లీ స్థానాన్ని బిసి అసెంబ్లీ రిజర్వుడ్ స్థానంగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి, బిసి నాయకులు డాక్టర్ రాంప్రసాద్, కొల్లిపర బాలాజీ, నాగారపు గురు ఆంజనేయులు, గాలి సాంబశివరావు, సరికొండ తిమ్మరాజు, సుతారం విశ్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు కదం నాగజ్యోతి, మొగలిపువ్వు నాగలక్ష్మి, వడియరాజుల సంఘం నాయకులు వేముల పాండు, టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మడక ప్రసాద్ పాల్గొన్నారు.

## తిరుమలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

నకరికల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త: నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూషనల్, ఇన్నోవేషనల్ కౌన్సిల్ (ఐఐసి) వ్యవస్థాపక అభివృద్ధి సెల్ (ఇడిసి) ఆధ్వర్యంలో ఒక కెరీర్ అవకాశంగా వ్యవస్థాపకత, ఆవిష్కరణలు అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రం, వరంగల్ ఏఎస్.టిఆర్ఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎస్.ఆర్ విశ్వ విద్యాలయం డీన్ డాక్టర్ గోలీ గురునాథం హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దృఢ సంకల్పం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. నూతన ఆవిష్కరణ లతో విద్యార్థులు కెరీర్ అవకాశంగా వ్యవస్థాపకతలు కెరీర్ మెరుగుపరుచుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిందిద్దేందుకు తమ కళాశాలలో ఇటువంటి సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధి శిక్షణ తరగతుల నేపథ్యంలో తమ విద్యార్థులు బహుళజాతి కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కొలువులు సాధించి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఇడిసి కన్వీనర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఐఐసి కన్వీనర్ కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రా సిబిఎస్ఇ హైస్కూల్ లో నూతన ఎన్సిసి కార్యాలయం ప్రారంభం

రొంపిచర్ల, నవంబర్ 28 ప్రభాతవార్త : స్థానిక ఆంధ్రా సిబిఎస్ఇ హైస్కూల్ కు నూతన ఎన్సిసి ట్రూప్ మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి 23 వ ఎన్సిసి బెటాలియన్ చీరాల కమాండర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరై, పాఠశాల ఎన్సిసి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి అంటేనే క్రమశిక్షణ అని, క్రమశిక్షణ మరియు అంకిత భావంతో ఏ కార్యక్రమం చేపట్టినా అది మంచి ఫలితాన్ని ఇస్తుందన్నారు. ఎన్సిసి వల్ల సమాజంలో ఐక్యత కల్గుతుందని యువతలో పోరాట స్ఫూర్తి కల్గుతుందని తెలిపారు. క్రొత్తగా ఎన్సిసి ట్రూప్ కి ఎన్నికైన పాఠశాల విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి కె.వి. పురుషోత్తమ రావు, ఎస్ఎస్ ఎన్ కళాశాల ఎన్సిసి మేజర్ బిఎస్ఆర్కె. రాజు, కెబిఆర్ కళాశాల ఎన్సిసిమేజర్ వై. అంజిరెడ్డి, సీనియర్ ఎన్సిసి ఆఫీసర్లు అయిన జివి. రావు, శ్రీరాములు, చింతా శ్రీనివాసరెడ్డి, ఫాతిమా, వై. రామకృష్ణ, జె. శంకర్, ఎం. భూపతి, మహేష్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, ఆంధ్రా సి బి ఎస్ ఇ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఉమాదేవి, పాఠశాల ఏవో అరుణ, కేబీఆర్ కళాశాల, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్


నరసరావుపేట,నవంబర్ 28 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదికకు మంచి స్పందన లభిస్తుంది. శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదికలో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను విని సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో సంప్రదించి, వాటి పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం కల్పించేందుకు గ్రీవెన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని ఏదో వార్డుల నుంచి మండలంలోని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అర్జీదారులు హాజరై వినతి పత్రాలు అందజేశారు.



## ఫుట్‌బాల్ పోటీలలో వాసవి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త :: స్థానిక వాసవి డిగ్రీ కళాశాల ఫుట్బాల్ జట్టు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల పోటీలలో పాల్గొని మూడోవ స్థానం సాదించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్ర శేఖర్,ఫిజికల్ డైరెక్టర్ డా.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కళాశాల డైరెక్టర్ వి.శ్యామ్ కుమార్ గారు మాట్లాడుతూ 26త్త, 27త్త తేదీలలో విశ్వ విద్యాలయ క్రీడా ప్రాంగణం లో జరిగిన అంతర్ కళాశాల ల ఫుట్బాల్ మెన్ పోటీల లో మా కళాశాల జట్టు సభ్యులు అద్భుతమైన ప్రతిభను చూపారని తెలిపారు. వారిలో సయ్యద్ రౌఫ్ (2ద బీకామ్ ),సయ్యద్ ఖాజాపీర్ (2ద బీకామ్ ),. షేక్. షబ్బీర్ (2ద బీకామ్ ),మూర్తి. ముకేష్ (1స్ట బీకామ్ )లు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ జట్టు కి ఎంపికయినారు. డిసెంబర్ 22ద నుంచి 28వ తేదీలలో కేరళ లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో జరిగే దక్షణ భారత అంతర్ విశ్వ విద్యాలయ పోటీల లో విశ్వ విద్యాలయ జట్టు కి ప్రాతినిధ్యం వహిస్తారని భవిష్యత్ లో జాతీయ అంతర్ జాతీయ స్థాయి లో ఎంపికై రాష్ట్రనికి, కళాశాల కు మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఆర్‌డీసీలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి



విజయపురిసౌత్, నవంబరు 28 ప్రభాతవార్త: స్థానిక ఏపీఆర్‌డీసీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నయీంభాను తెలిపారు. కళాశాలలో గణితం సబ్జెక్టుకు డిసెంబరు 3న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల, అర్హత గలవారు బయోడేటాతోపాటు సర్టిఫికెట్లను కళాశాలకు మెయిల్ చేయాలని చెప్పారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు ఉండి, యూజీసీ నెట్, ఏపీసెట్, పీహెచ్‌డీతోపాటు ఇంగ్లీషులో బోధించే సామర్థ్యం కలవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివరాలకు 8688169290 నంబర్లో సంప్రదించాలన్నారు.

## ఏ.ఎన్.యు పురుషుల వాలీబాల్ జట్టు ఎంపిక

నకరికల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త :ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల వాలీబాల్ పోటీలను స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. విద్యార్థుల ఆట తీరు, ఫిట్‌నెస్ మరియు నైపుణ్యాలను పరిగణలోకి తీసుకొని విశ్వ విద్యాలయం వాలిబాల్ టీం కు అర్హులైన ఆటగాళ్లను ఎంపికచేయడం జరిగిందని నాతాని తెలిపారు. ఏఎన్యూ జట్టుకు ఐ.కళ్యాణ్ కుమార్, ఏ. ఉమామహేశ్వరరావు, ఎం. మణికంఠ రెడ్డి, జే. నితిన్ కుమార్ (కృష్ణవేణి డిగ్రీ కాలేజ్, నరసరావుపేట) బి. మనోజ్, పి. శ్రీను, సి. హెచ్. కోటి, వి. శంకర్ (యు. సి. పి. ఈ. ఎస్. ఎస్), బి. విజయ్ కుమార్ రెడ్డి, డి. బాల రెడ్డి (బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్), షేక్. ఉస్మాన్ (ధనలక్ష్మి కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్), కే. శేఖర్ బాబు, (ఏ.పి.ఆర్.డి.సి), బి. వెంకటేష్ (కే.బి.ఆర్. డిగ్రీ కాలేజ్ నరసరావుపేట), వై. అశోక్ బాబు (వేద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ), స్టాండ్ బై క్రీడాకారులుగా వై. కుమార్ (కృష్ణవేణి డిగ్రీ కాలేజ్, నరసరావుపేట), ఎన్. సబీర్ , ఏ.ఎన్.యూ, సయ్యద్. అబ్బాస్, (చిప్స్). కే.భాను ప్రకాష్ (ధనలక్ష్మి కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) ఎంపికయ్యారని తెలిపారు. ఈ జట్టు ఎంపిక కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ మెంబర్స్ డాక్టర్ పి. గౌరీ శంకర్, డాక్టర్ పి. శ్రీనివాస్, జే. ప్రేమ్ కుమార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్.డి సూర్యనారాయణ రావు పాల్గొన్నారు. ఎంపికైన జట్టు డిసెంబర్ 10 14 వరకు జే.ఎన్.టీ.యూ కాకినాడలో నిర్వహించే సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు తెలిపారు.




## లాడ్జి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి: సీఐ ప్రభాకర్

నరసరావుపేట క్రైమ్, నవంబర్ 28 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి ఓనర్ లతో టూ టౌన్ సిఐ సిహెచ్. ప్రభాకర్ సమావేశమయ్యారు. నిర్వాహకులు కచ్చితంగా నిబంధనలను పాటించాలని ఆదేశాలు ఇచ్చారు. లాడ్జిలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లాడ్జి కు వచ్చి, రూం తీసుకున్నా ప్రతి ఒక్కరి పూర్తి సమాచారం (ఆధార్ జిరాక్స్ ఫోన్ నంబర్) రిజిస్టర్ మైంటెన్ చెయ్యాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా, జరగకుండా లాడ్జిలను నడపాలన్నారు. లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నరసరరావుపేట టూ టౌన్ ఎస్సై లేఖ ప్రియాంక, లాడ్జి యజమానులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి రహిత పల్నాడు జిల్లాగా చేయాలి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా చేయాలని, అందుకు తగిన అవగాహనను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యొక్క ఆదేశానుసారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 లో భాగంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్(దిశ), హాండ్స్ అఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నరసరావుపేట ఎపిఎస్ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కోసం ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజలంతా మరింత భాధ్యతగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. డాక్టర్ రవి మాట్లాడుతూ జిల్లా అంతటా గత నాలుగు నెలలుగా హెచ్ఐవిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డిఎల్ఎటిఓ మాధవిలత మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమములు జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హాండ్స్ అఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ హనుమకుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాష, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ అన్నపూర్ణమ్మ, స్థానిక టి.ఐ ఎన్.జి.వో హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది, ఐ.సి.టి.సి, డి.ఎస్.ఆర్.సి, ఎ.ఆర్.టి, సి.ఎస్.సి 2.0 సిబ్బంది, ఎపిఎస్ ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.



## నరసరావుపేటలో బీసీ భవనం నిర్మిస్తాం : డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : నరసరావుపేటలో బీసీ భవన్ నిర్మించని పక్షంలో రేపు రానున్న జగనన్న ప్రభుత్వంలో సావిత్రిబాయి పూలే పేరు మీద బీసీ భవన్ ను నిర్మిస్తామని పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్ లోని వైసీపీ కార్యాలయం నుండి వందలాదిమంది కార్యకర్తల్లో కలిసి స్థానిక పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు చేరుకొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు, బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచి వారి అభివృద్ధికి దోహదపడి



మహాత్మ అనే బిరుదుతో కొనియాడబడినవారు జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలోని మహిళలను ఉద్ధరించాలనే ఉద్దేశంతో, తన సతీమణి సావిత్రిబాయి పూలేని అధ్యాపకురాలిగా చేర్చి మహిళలలో చైతన్యం తెచ్చి వారికి విద్యాభ్యాసం నేర్పించి వారిని అభివృద్ధి పథం వైపు నడిపించిన ఘనత పూలే కే దక్కుతుంది. గత ప్రభుత్వంలో 27 మంత్రి పదవుల్లో 11 స్థానాలు బిసి లకు , 17 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 బిసి లకు, 8 రాజ్యసభ స్థానాల్లో 4 బిసి లకు కేటాయించిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. 50 పదవులను బీసీలకు కేటాయించి వారికి సముచిత స్థానాన్ని కేటాయించి అన్ని కార్పొరేషన్, చైర్మన్ పదవుల్లో మరియు అన్ని రంగాల్లో బీసీలకు 50 శాతం కేటాయింపులు చేసినది దేశంలో ఒక్క వైసీపీ మాత్రమే అన్నారు. నరసరావుపేటలో బీసీ భవన్ కోసం గత వైసీపీ ప్రభుత్వంలో 15 సెంట్లు స్థలం కలెక్టరేట్ వద్ద కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ స్థలాన్ని క్యాన్సిల్ చేసి అంగన్వాడి సెంటర్, ఇతర భవనాలకు మళ్ళించడం జరిగిందని చెప్పారు. బీసీ భవన్ కోసం రాజీవ్ స్వగృహ వద్ద స్థలం కేటాయింపు కొరకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన పంపిస్తే ప్రభుత్వం దీన్ని నిరాకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించలేకపోవటం దురదృష్టకరమన్నారు. తక్షణమే బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని వైసీపీ తరఫున డిమాండ్ చేశారు. గత వైసిపి హయాంలో 40 సంవత్సరాలు దాటిన బీసీ మహిళలకు 15000 చొప్పున ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం బీసీలకు మొండి చేయి చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట వైసీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి నియామకంపై పరిశీలన

మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త: ఏఐసీసీ ఆదేశాల మేరకు మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుని నియామకంపై అభిప్రాయ సేకరణ నిర్వహించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి తెలిపారు. పరిశీలకులుగా రాజస్థాన్ శాసనసభ్యురాలు శిఖా బరలా పాల్గొని నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకుల అభిప్రాయాలను వేర్వేరుగా తెలుసుకున్నారు. బూత్‌స్థాయిలో పార్టీని పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో సహ పరిశీలకులు తోట శివనాగేశ్వరరావు, ఖుర్షిదా, జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు వంగపాటి నాగరాజు, గాదె పుల్లారెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు, దొడ్డా శ్రీనివాసరావు, షేక్ నాసర్‌వలి, సంకురి రాజారావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త: జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకలు బీఎస్పీ నాయకులు గుండాల సైదులు ఆధ్వర్యంలో మాచర్లలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనరల్ సెక్రటరీ కొమ్ము కిరణ్ మాట్లాడుతూ విద్య ఒక్కటే వ్యక్తిని, వ్యవస్థను మార్చగలదని చెప్పిన మహాజ్ఞాని పూలే అని కొనియాడారు. మహిళల విద్యకు పునాది వేసి అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్విరామంగా కృషి చేశారన్నారు. ఆయన భావితరాలకు స్ఫూర్తిదాయికంగా నిలిచారన్నారు. రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేద్కర్‌కే ఆదర్శంగా నిలిచిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కటికల మరియదాసు, పేరువాల సునీల్, బి.నాగరాజు, కలివెల రామయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

29-11Pg5_29-11Pg5.qxd 11/28/2025 11:42 PM Page 1



# వలసలకు అమెరికా అడ్డుకట్ట

## వైట్‌హౌస్ వద్ద కాల్పుల ఘటనతో ట్రంప్ తీవ్ర చర్యలు



**వాషింగ్టన్, నవంబరు 28:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపి వేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. 'మనం (అమెరికా) సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నా. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ ఆక్రమణలను రద్దుచేయనున్నాం. అమెరికా ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం (అమెరికా కాలమానం ప్రకారం) కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్స్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మనుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సిఐఎ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. 'పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈజాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఫ్గానిస్తాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్తాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

## ఢిల్లీ కాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందే: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. తాను కలిసిన ప్రతి ఒక్కరూ కూడా ఢిల్లీ పొల్యూషన్ గురించే చెబుతున్నారని గుర్తుచేశారు. తమ బిడ్డలు విషపూరిత గాలి పీల్చుకుంటూ పెరుగుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాని గారు మనదేశంలోని పిల్లలు మన ముందే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు అంటూ మోడీని ఉద్దేశిస్తూ వీడియోలో చెప్పారు. మీరు దీనిపై ఎలా మౌనంగా ఉండగలరు అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. ఢిల్లీ పొల్యూషన్‌పై మోడీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఢిల్లీ కాలుష్యంపై మోడీ ప్రభుత్వానికి ఓ ప్రణాళిక లేదని జవాబుదారీతనం అసలు లేదని విమర్శలు గుప్పించారు. ఢిల్లీ వాయు కాలుష్యంపై తక్షణ, వివరణాత్మకంగా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కాలుష్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమైన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. మన పిల్లలకు స్వచ్ఛమైన గాలి అవసరమని ఇప్పటికైనా ఢిల్లీ కాలుష్యంపై ప్రతిపక్షాలపై చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని మోడీ ప్రభుత్వానికి రాహుల్‌గాంధీ సూచించారు.

## భారత్ న్యాయనిపుణుడికి అరుదైన గౌరవం

### 'ఇజ్రాయెల్-పాలస్తీనా' కమిషన్‌కు నేతృత్వం



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఒడిశా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ జరిపేందుకు ఏర్పాటు చేసిన కీలక ప్యానెల్‌కు ఆయన నేతృత్వం వహించనున్నారు. ఇజ్రాయెల్-గాజా ఉద్రిక్తతలను ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన ఒక మానవ హక్కుల బృందానికి భారతీయ న్యాయమూర్తి నేతృత్వం వహించడం విశేషం. ఇజ్రాయెల్, 'ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం'లో మానవ హక్కుల ఉల్లంఘనలపై విచారణ జరపడం ఈ ప్యానెల్ ప్రధాన బాధ్యత. ఈ స్వతంత్ర అంతర్జాతీయ విచారణా కమిషన్‌కు గతంలో బ్రెజిల్ న్యాయనిపుణుడు పాలో సెర్గియో పిన్హీరో నేతృత్వం వహించారు. ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న వేళ జస్టిస్ మురళీధర్ ఇవ్వబోయే నివేదికలకు చాలా ప్రాధాన్యం ఉండనుంది.

**ఎవరీ జస్టిస్ ఎస్.మురళీధర్?:** కీలక తీర్పులు, ప్రగతిశీల ఆలోచనలతో జస్టిస్ మురళీధర్ గుర్తింపు పొందారు. 1984లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత ఢిల్లీ హైకోర్టుకు మారారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేశారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌లోనూ సేవలు అందించారు. 2006లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021లో ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. స్వలింగ సంపర్కం నేరం కాదని ప్రకటించడం ఆయన ఇచ్చిన తీర్పుల్లో ముఖ్యమైంది. అయితే, 2013లో సుప్రీంకోర్టు దీన్ని రద్దు చేసింది. 2023లో పదవీ విరమణ చేసిన తర్వాత మురళీధర్ మళ్లీ న్యాయవాద వృత్తిని చేపట్టారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేపై పోక్సో కేసు

**తిరువనంతపురం, నవంబరు 28:** కేరళ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ పై అత్యాచారం కేసు నమోదైంది. పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అనంతరం గర్భాన్ని తొలగించుకోవాలని బెదిరించాడని ఓ యువతి ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఫిర్యాదు చేశారు. సిఎం ఆదేశాల మేరకు పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు. సిఎం పినరయి విజ యన్ సూచన మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాము కొంతకాలం కలిసు న్నామని, తనకు బిడ్డ కావాలని అతను బలవంతం చేశాడని, గర్భం దాల్చిన తర్వాత అబార్షన్ చేయించుకోవాలని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఆ మేరకు ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించిన ఆడియో రికార్డులను, వాట్సప్ స్క్రీన్‌షాట్‌లను సమర్పించింది. వాటి ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ స్పందిస్తూ తాను ఏ తప్పు చేయలేదన్నారు. కుట్రపూరితంగా తనపై కేసు నమోదు చేశారని, ప్రజల ముందు, న్యాయస్థానం ముందు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని అన్నారు.

# 'తేజస్'కు సమస్యలు లేవు..

## ప్రపంచానికి హెచ్‌సిఎల్ చీఫ్ సందేశం



**న్యూఢిల్లీ, నవంబరు 28:** తాజాగా నిర్వహించిన జాతీయ భద్రతా సదస్సులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డికె సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయ్ ఎయిర్‌షో చివరి రోజున భారత యుద్ధ విమానం కూలిపోవడాన్ని దురదృష్టకర సంఘటనగా అభివర్ణించారు. ఈ సంఘటన తేజస్ కార్యక్రమం భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు. తేజస్ యుద్ధ విమానంలో ఎటువంటి లోపాలు లేవని ఆయన వెల్లడించారు.

**తేజస్ సమస్య లేదు:** జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడుతూ 'తేజస్‌లో ఎటువంటి సమస్యలు లేవు. ఈ వేదిక నుంచి ఇది అద్భుతమైన యుద్ధ విమానం అని నేను ప్రకటిస్తున్నాను. ఇది పూర్తిగా సురక్షితమైనది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డును కలిగి ఉంది' అని ఆయన వెల్లడించారు. దుబాయ్‌లో తేజస్ విమానం కూలిపోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదం తేజస్ భవిష్యతుపై ఎటువంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానం విదేశీ గడ్డపై కూలిపోవడం ఇదే తొలిసారి. అయితే ఈ ఫైటర్ జెట్ ఇప్పటివరకు రెండుసార్లు మాత్రమే కూలిపోయింది. ఒక దేశం ముందుకు సాగుతూ దాని సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చినప్పుడు, అది అనేక దశలను దాటవలసి ఉంటుందని ఆయన అన్నారు. నేడు మేము ఈ 4.5 తరం విమానాన్ని కొత్త సామర్థ్యాలతో అభివృద్ధి చేశామని, ఇది భారీ విషయం అని వెల్లడించారు. 'ప్రస్తుతం మా దగ్గర 180 తేజస్ విమానాలు ఉన్నాయి. భవిష్యత్తులో ఈ సంఖ్య పెరుగుతుంది. ఈ విమానానికి ప్రపంచ వ్యాప్తంగా రక్షణ రంగంలో పెద్ద ఎగుమతి మార్కెట్ కూడా ఉంటుంది' అని ఆయన అన్నారు. ఇకపోతే హెచ్‌ఎల్ భవిష్యత్తు ఆర్డర్ల గురించి ఆయన మాట్లాడుతూ అన్‌మ్యాన్డ్ కంబాట్ ఏరియల్ వెహికల్ క్యాట్ వారియర్ - త్వరలో పూర్తవుతుందని అన్నారు. ఇది 2026 నాటికి సిద్ధంగా ఉంటాయని, 2027 నాటికి ఆకాశంలో ఎగురుతాయని వెల్లడించారు. అదేవి ధంగా హెచ్‌ఎల్-2027లో ఎగురుతున్న యుటి లిటీ హెలికాప్టర్ మారిటైమ్‌పై కూడా పని చేస్తోందని ఆయన తెలిపారు.

## ఆధార్‌తో బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వం

### యుపి, మహారాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టీకరణ

**ముంబై, నవంబరు 28:** బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ఆమోదించబోమని ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొన్నాయి. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికెట్లను రద్దు చేయనున్నట్లు వెల్లడించాయి.బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికెట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యుపిప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు. మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# 77 అడుగుల రాముడి కాంస్య విగ్రహం

## గోవాలో ఆవిష్కరించిన ప్రధాని మోడీ



**పనాజీ, నవంబరు 28:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఆవిష్కరించారు. దక్షిణ గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాలీ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడ పర్యటించిన ప్రధాని మోడీ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సాధువులు, సంతులతో తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.'భారత్ అద్భుతమైనసాంస్కృతిక పునరుజ్జీవనాన్ని చూస్తోంది. అయోధ్యలో రామమందిర నిర్మాణంతో పాటు వారణాసిలో కాశీ విశ్వనాథ్ ధామ్, ఉజ్జయిన్ మహాకాల్ పునర్ అభివృద్ధితో భారత ఆధ్యాత్మిక వారసత్వానికి బలం చేకూరింది. కొత్త సంకల్పాలు, విశ్వాసంతో భారత్ సాంస్కృతిక గుర్తింపును ముందుకు తీసుకువెళుతోంది. యుగాలు మారాయి. కాలాలు గడిచాయి. దేశం, సమాజం ఎన్నో మార్పులను చూసింది. కానీ ఎన్ని యుగాలు, కాలాలు మారినా ఈ మఠం మాత్రం తన లక్ష్యాన్ని మర్చిపోలేదు. ఇది ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచే గొప్ప కేంద్రంగా మారింది. ఐక్యతతోనే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. సమాజం, ప్రాంతం, అన్ని వర్గాల ప్రజల కలిసి వచ్చి ఐక్యంగా ఉన్నప్పుడు దేశం ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. అభివృద్ధి చెందిన భారత్‌లో మఠం పాత్ర చాలా కీలకమైనది' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్, రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, సిఎం ప్రమోద్ సావంత్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడీ ఈ మఠంలో ఉన్న ఆలయాన్ని కూడా దర్శించారు. దీంతో పాటు మఠం అభివృద్ధి చేసిన రామాయణ థీమ్ పార్క్ గార్డెన్‌ను కూడా మోడీ ప్రారంభించారు. ప్రత్యేక పోస్టల్ స్టాంపు, స్మారక నాణెంను కూడా ఆయన విడుదల చేశారు. ఈ మఠం భారతదేశంలోనే అతి పురాతన మత సంస్థల్లో ఒకటిగా ప్రాచుర్యం పొందింది. ఇది 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్య స్థాపించిన ద్వైతాన్ని అనుసరిస్తుంది. కాగా, గుజరాత్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీని తీర్చిదిద్దిన శిల్పి రామ్ సుతార్ ఈ 77 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని కూడా తయారుచేశారు.

## బహుభార్యాత్వం నేరం.. పదేళ్ల జైలుశిక్ష: అసోంలో కొత్త చట్టం

**గువహటి, నవంబరు 28:** బహుభార్యాత్వంను నేరంగా పరిగణిస్తూ అసోం ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం బహుభార్యత్వ నేరానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కారాగార శిక్ష విధించవచ్చు. అయితే ఈ చట్టానికి కొన్ని మినహాయింపులు కూడా కల్పించారు ఆరో షెడ్యూల్ పరిధిలోని ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు ఈ చట్టం వర్తించదు. అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ అసెంబ్లీలో మాట్లాడుతూ బహుభార్యత్వ నిషేధచట్టం అన్ని మతవర్గాలకు వర్తిస్తుందన్నారు.ఇది కేవలం ఇస్లాంకు వ్యతిరేకంగా తెచ్చింది కాదని స్పష్టం చేశారు.

# లోక్‌సభ, అసెంబ్లీ పదవీకాలం మార్పు అధికారం పార్లమెంట్‌దే

## జమిలి ఎన్నికల కోసం మార్చొచ్చు

### జెపిసికి న్యాయ కమిషన్ అధ్యయన నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 28:** జమిలి ఎన్నికల కోసం లోక్‌సభ, అసెంబ్లీ పదవీ కాలాన్ని మార్చడానికి పార్లమెంట్‌కు రాజ్యాంగ బద్ధంగా అధికారం ఉందని న్యాయ కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. దేశ ప్రయోజనాల కోసం ఈ పదవీకాలాన్ని మార్చవచ్చని, రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83, 172లలో పేర్కొన్న కాలపరిమితి శాశ్వతం కాదని స్పష్టం చేసింది. ఈ ఆర్టికల్స్ ప్రకారం లోక్‌సభ లేదా రాష్ట్రాల శాసనసభల పదవీకాలాన్ని సాధారణ చట్టాల ద్వారా తగ్గించలేం కానీ ప్రజా సంక్షేమం కోసం రాజ్యాంగ సవరణ ద్వారా మార్చగలమని కమిషన్ అభిప్రాయపడింది. అత్యవసర పరిస్థితుల్లో శాసనసభలను రద్దు చేయడం, పదవీకాలాన్ని పొడిగించడం వంటి నిబంధనలు రాజ్యాంగంలోనే ఉన్నాయని, ఇది ఐదేళ్ల పదవీకాలం స్థిరమైంది కాదని సూచిస్తుందని లా కమిషన్ తెలిపింది. "రాజ్యాంగం స్వయంగా అసెంబ్లీల పదవీకాలంలో మార్పులకు అవకాశం కల్పిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ముందుగానే రద్దు చేయడం, పొడిగించడం వంటివి దీనికి ఉదాహరణలు. దీనిని బట్టి ఐదేళ్ల పదవీకాలం మార్పులేనిది కాదని తెలుస్తుంది" అని కమిషన్ వివరించింది. ఈ మేరకు జమిలీ ఎన్నికల బిల్లుపై అధ్యయనానికి వేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి లా కమిషన్ నివేదిక అందజేసింది. జమిలీ ఎన్నికల వల్ల దేశానికి మేలు జరుగుతుందని, దీనికోసం ప్రస్తుత పదవీకాలాన్ని మార్చడం లేదా తగ్గించడం వంటివి దేశ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని లా కమిషన్ పేర్కొంది. "ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని తగ్గించి ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ జవాబుదారీతనంతో వృథాను అరికట్టి ఎక్కువ జాతీయ ప్రయోజనాలను సాధించవచ్చు' అని కమిషన్ తననివేదికలో తెలిపింది. డిసెంబర్ 4న జెపిసి సమావేశం జరుగనున్న నేపథ్యంలో లాకమిషన్ నివేదికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, జమిలీ ఎన్నికల బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే.

# డికె, సిద్దరామయ్య 'టిఫిన్' భేటీ!



## సిఎం మార్పుపై ఇంకా కీచులాట

### ఇద్దరూ చర్చించుకొని పరిష్కరించుకోవాలని అధిష్ఠానం సూచన

**బెంగళూరు, నవంబరు 28:** కర్ణాటక కాంగ్రెస్ సర్కార్‌లో పదవుల పోరు కొనసాగుతోంది. ముఖ్యమంత్రి పదవిపై వివాదం మరింత ముదిరింది. సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం నడుస్తోంది. ఒకరిపై మరొకరు పరోక్ష విమర్శలు చేసుకున్నారు. దాంతో వారి మధ్య నిగూఢంగా సాగిన విభేదాలు బహిర్గతమయ్యాయి. డికె శివకుమార్, సిద్ధరామయ్య వర్గాలు రెండు విడిపోయి తమ తమ వాదనలను వినిపిస్తున్నాయి. అధిష్ఠానం చెప్పిందే తమకు అంగీకారమని ఇద్దరు నాయకులు చెబుతున్నారు. ఫలితంగా కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు మొదలుపెట్టింది. కర్ణాటకలో తాజా పరిణామాలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని, సమస్యకు పరిష్కారం కనుగొనాలని సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సిఎం, డిప్యూటీ సిఎంలకు కాంగ్రెస్ పెద్దలు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. దాంతోనే ఆగమేఘాల మీద డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌ను శనివారం ఉదయం అల్పాహారం (టిఫిన్)కు రావాలని ఆహ్వానించారు. ఇదే విషయాన్ని మీడియా సమావేశంలో వెల్లడించారు. "అధిష్ఠానం మా ఇద్దరికి ఫోన్ చేసి కలవమని కోరింది. కాబట్టి అతడిని అల్పాహారానికి పిలిచాను. అతను వచ్చినప్పుడు తాము చర్చిస్తాం. నా వైఖరిలో ఎటువంటి మార్పు లేదు. హైకమాండ్ చెప్పిన దానికి కట్టుబడి ఉంటాను. ఇప్పుడు చెబుతున్నా, రేపు కూడా అదే చెబుతాను" అని సిద్ధరామయ్య తెలిపారు. ఈ అంశంపై చర్చించడానికి హైకమాండ్ ఆదివారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇద్దరినీ ఢిల్లీకి ఆహ్వానించవచ్చని భావిస్తున్న తరుణంలో సిద్ధరామయ్య వాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఇదిలా ఉండగా, కర్ణాటక రాజకీయాల్లో సిద్దు, డికె వర్గాలలో ఎవరి బలం ఎక్కువ అనే దానిపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్రంలో ఓబిసిలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి. ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో మొత్తం 137 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య అంగీకారం లేకుండా ముఖ్యమంత్రిని మార్చడం అనేది చాలా కష్టం. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య (కెఎస్ఎఫ్‌బిసిసి) కాంగ్రెస్‌ను హెచ్చరించింది. రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాల నేపథ్యంలో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించడానికి ఏ ప్రయత్నం చేసినా అది పార్టీపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వొక్కలిగ సంఘం కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు అన్యాయం జరిగితే.. వారు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించింది.

**తెరపైకి జి.పరమేశ్వర్ పేరు:** ముఖ్యమంత్రిని మార్చాలని సిద్ధరామయ్య వర్గంపై ఒత్తిడి తెస్తే వారు అధిష్ఠానానికి పేర్ల జాబితాను సమర్పిస్తారని గత కొద్ది రోజులుగా మీడియా నివేదికలలో వెల్లడైంది. ఇందులో ఓ ప్రత్యామ్నాయంగా హోంమంత్రి జి.పరమేశ్వర్ పేరు ఉండవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. సిద్ధరామయ్య వర్గం ఏ పరిస్థితులలోనూ డికె శివకుమార్‌ను తమ బాస్‌గా అంగీకరించడానికి సిద్ధంగా లేదు. వొక్కలిగ మఠం నుంచి డికె శివకుమార్‌ను సిఎం చేయాలనే డిమాండ్ వీటన్నింటి మధ్య వొక్కలిగ వర్గానికి చెందిన ప్రముఖ మఠం ఆదిచుంచనగిరి మఠం రంగంలోకి దిగింది. ఆదిచుంచనగిరి మఠం ప్రధాన పూజారి నిర్మలానంద నాథ స్వామి మాట్లాడుతూ.. డికె శివకుమార్‌ను ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. రాష్ట్ర అత్యున్నత పదవిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన అల్టిమేటం కూడా ఇచ్చారు. టీవీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను తాను నిరంతరం చూస్తున్నానని ఆయన అన్నారు.

**దేనికీ తొందరపడను: డికె:** "దేనికీ తొందరపడకూడదు. ముఖ్యమంత్రి అంశంపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని తాజాగా డికె శివకుమార్ అన్నారు. తనది ఏ వర్గమూ కాదని, కాంగ్రెస్ పార్టీయే తన వర్గమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను సమానంగా చూస్తానని చెప్పారు. తనకు ఏమీ వద్దని, దేనికీ తొందరపడబోనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోనియా గాంధీ అంశాన్ని ప్రస్తావించారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వం విజయం సాధించినప్పటికీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని సోనియా గాంధీ వదులుకున్నారని గుర్తు చేశారు.తనకు వచ్చిన అవకాశాన్ని మన్మోహన్ సింగ్‌కు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, తమ మధ్య ఐక్యత ఉందని సూచిస్తూ ఇద్దరు కలిసి ఉన్న ఫొటోను శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని నిన్న డికె శివకుమార్ పోస్టు చేయగా, ప్రజలు ఐదేళ్లు పాలించేందుకు తీర్పు ఇచ్చారని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ వర్గాల్లో అయోమయం నెలకొంది.

# సంక్షిప్తంగా..

## శ్రీలంకలో దిత్వా తుఫాను బీభత్సం, 56 మంది మృతి



**కొలంబియా, నవంబరు 28:** దిత్వా తుఫాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 56కు చేరింది. ఈ తుఫాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకుగాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, శ్రీలంకలో రెడ్‌అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది.

## హాంకాంగ్ అగ్నిప్రమాదంలో 128కి పెరిగిన మృతులు



**హాంకాంగ్, నవంబరు 28:** హాంకాంగ్‌లోని ఏడు బహుళ అంతస్తుల భవనాల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 128 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇంకా 200 మందికి పైగా ఆచూకీ దొరకడంలేదు. ఈ భవంతుల్లో చెలరేగిన అగ్నికీలలను అధికారులు కొన్ని గంటలపాటు శ్రమించి ఆర్పివేశారు. చివరి ప్రయత్నంగా అగ్నిమాపక సిబ్బంది ఒక్కో అపార్ట్‌మెంట్‌లో వరుసగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక భవన సముదాయంలో చెలరేగిన మంటలు క్షణాల్లో పక్కనే ఉన్న మిగతా టవర్లకు వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 1000కి మందికిపైగా అగ్నిమాపక సిబ్బంది 24గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

## రూ.5కోట్లు ఇవ్వాలంటూ గోల్డ్‌మ్యాన్‌కు బెదిరింపులు



**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో 'గోల్డ్‌మ్యాన్'గా పేరుగాంచిన పండ్ల వ్యాపారి కన్హయ్య లాల్ ఖటిక్‌కు గ్యాంగ్‌స్టర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. రూ.5 కోట్లు ఇవ్వాలి లేదంటే హతమారుస్తామని దుండగులు హెచ్చరించారు. బాధితుడు కన్హయ్య లాల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ వ్యక్తి ఫోన్ చేయగా, కొత్త నంబర్ అని దాన్ని ఎత్తలేదు. వాయిస్ మెసేజ్ పెట్టారు. తనకు గ్యాంగ్‌స్టర్ రోహిత్ గోదారా ముఠాతో సంబంధం ఉందని చెప్పుకున్న ఓ వ్యక్తి, రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కన్హయ్య లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బు చెల్లించక పోతే 'బంగారం ధరించే స్థితిలో ఉండవు' అని హెచ్చరించినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ మాటలు నమ్మడం లేదు: రామ్‌మాధవ్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలను ఎవరూ నమ్మడం లేదని బిజెపి నేత రామ్ మాధవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీని దేశంలో ఎవరూ సీరియస్ తీసుకోరని, ఆయన చేసిన 'ఓట్ చోర్' ఆరోపణలను కూడా బీహార్ ప్రజలు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ ప్రజలు ఆయన మాటలు నమ్మి ఉంటే ఎన్నికల ఫలితాలు మరోలా ఉండేవని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మాట్లాడుతూ ఇది పూర్తిగా ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశమని, ప్రభుత్వానికి కాదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా బీహార్‌లో 65 లక్షలనకిలీ, బోగస్ ఓట్లను గుర్తించి తొలగించామని తెలిపారు. దీనివల్ల నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని భరోసా ఇచ్చారు. జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌పైనా రామ్ మాధవ్ విమర్శలు గుప్పించారు. యుద్ధ భూమి నుంచి తప్పుకునే ఏపార్టీకి రాజకీయంగా మనుగడ ఉండదని ఆయన అన్నారు.

29-11Pg6exHMNWJQE_29-11Pg6exHMNWJQE.qxd 11/29/2025 1:00 AM Page 1



# ఎఐని వినియోగించుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ (గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ అంత్రపెన్యూర్స్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విజయవాడలోని ఓహోటల్‌లో బ్రైడిజిటల్ 5.0 సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. విద్యాసంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల మధ్య సహకారాన్ని ప్రోత్సహించటమే సదస్సు ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఇండియా ఏఐ మిషన్, కేంద్రయ ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ హబ్ లక్ష్యాలను చేరకునేందుకు ఇలాంటి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. బిజినెస్ టు బిజినెస్(బి2బి), బిజినెస్ టు గవర్నమెంట్(బి2జి), నెట్‌వర్కింగ్‌కు ఈకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. సదస్సు సందర్భంగా లబ్దిదారులైన 40 స్టార్టప్‌లు తమ వ్యాపార నమూనాలు, ఉత్పత్తులు, ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

ఈకార్యక్రమంలో ఎలీప్ అధ్యక్షులు సి.రమాదేవి, ఉపాధ్యక్షులు స్వరూపరాణి, ఎస్‌టిఐ డైరెక్టర్‌కవిత, వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, స్టార్టప్‌ల యువబృందాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బ్రైడిజిటల్ ఏఐ 5.0 సదస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా


మీడియాతో మాట్లాడుతున్న దర్శకుడు దిలీప్‌రాజా తదితరులు

# 'మా-ఎపి' 500 సభ్యుల రెన్యువల్ తప్పనిసరి : దిలీప్‌రాజా

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఎపి)లో రెండు సంవత్సరాల సమయం పూర్తయిన సభ్యులందరూతప్పనిసరిగా రెన్యువల్ చేపించుకోవాలని ఖిమాఏపీఖి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. తెనాలి మండలం పెదరావూరు ఫిలిం స్టూడియోస్ లో శుక్ర వారం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 500 సభ్యులు తమ సభ్యత్వాలను రెన్యువల్ చేయించోకోవాల్సి ఉందన్నారు.జీవితం కాల సభ్యత్వం ఉన్న సభ్యులకు మినహాయింపు ఉందన్నారు.కాగ నూత్ననంగా 'మా ఏపి' లో సభ్యత్వం తీసుకున్నా, రెన్యువల్ చేపించుకున్నా ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ఉచితంగా చేస్తామని దిలీప్ రాజా స్పష్టం చేశారు. 2026 మార్చి 31 లోగా రెన్యువల్ చేయించని సభ్యుల సభ్యత్వాలు సంస్థ నియమ నిబంధన మేరకు రద్దు అవుతాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సభ్యులు పినపాటి సురేష్ బాబు,ఇంటూరి విజయ భాస్కర్,హరిబాబు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం ఇలాకాలో అవినీతి అధికారులపై కొరడా

## చర్యలకు జిఒ విడుదల చేసిన ప్రభుత్వం

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, నవంబరు28** (ప్రభాతవార్త): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో అవినీతి అధికారులపై కొరడా జులిపించారు, చేసిన పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం ద్వారా పిఠాపురం పురపాలక సంఘంలో ఇంజనీరింగ్ అధికారులు నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ విచారణలో నిర్ధారణ కావడంతో చర్యలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 201920 ఆర్థిక సంవత్సరంలో పిఠాపురం మునిసిపాలిటీకి 14వ ఆర్థిక సంఘం ద్వారా 55 పనుల నిర్వహణకు రూ. 7.73 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో 36 పనులకు సాంకేతిక ఆమోదం లభించాయి. 30 పనులకు వర్క్ అగ్రిమెంట్లు జరిగాయి. ఇందులో రూ. 3.19 కోట్లు విలువైన 28 పనులను పూర్తి చేశారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్ లైన్ వంటి తదితర పనులు ఉన్నాయి. పలు పనులు చేయకుండానే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేయడం, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపణలు అప్పట్లోనే వెల్లువెత్తాయి. కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయి భారీగా నిధులను పక్కదారి పట్టించినట్లు విమర్శలు వినిపించాయి. దీనిపై సుమరు కోటి రూపాయిలు పైన నిధులు దుర్వినియోగమయ్యాయని గుర్తించారు. పనులు చేయకుండానే చేసినట్లు ఎంబుక్ రికార్డు చేసి తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లుకు ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చెల్లించారని, అంచనాలను కూడా అధికంగా రూపొందించారని, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించలేదని, నాసిరకం మెటీరియల్ వినియోగించారని తదితర విషయాలపై అందిన ఫిర్యాదులతో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంటు అధికారులు పిఠాపురం పట్టణ పరిధిలో చేసిన పనులను తనిఖీ చేయడంతో పాటు వాటికి సంబంధించిన రికార్డులు కూడా పరిశీలించారు. చేసిన పనుల్లో పలు లోపాలు, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించినట్లు, చేసిన పలు పనుల్లో నాణ్యత లేనట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా పిఠాపురం పురపాలక సంఘంలో గతంలో ఏ.ఈ లుగా పనిచేసిన పి. వంశీ అభిషేక్. కె.రత్నవల్లి, డీ.ఈ.ఈ ఎస్.భవానీశంకర్, ఎం.టీ హుస్సేన్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ నరసింహరావు లపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి జీవో నెంబరు 1339 జారీ చేసింది. ఈ నివేధిక ఆధారంగా వారిపై తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు సమాచారం .

# బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14 నుంచి ఉచిత సివిల్స్ కోచింగ్: మంత్రి సవిత

**ప్రభాతవార్త నవంబర్ నవంబర్ 28 విజయవాడ :**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవి.. 100 మందికి ఉచిత శిక్షణతో పాటు వసతి.. వచ్చే నెల 3 వరకూ దరఖాస్తుల స్వీకర.. 7న అర్హత పరీక్ష నిర్వహణ .... 11న ఫలితాలు వెల్లడి.. గతేడాది శిక్షణ పొందిన వారూ అర్హులే : మంత్రి సవివిజయవాడ/అమరావతి : బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డల ఉన్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్ లో ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11వ తేదీన అర్హత పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభిచనున్నట్లు వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ భవన్ లో రిపోర్టు చేయాలని తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులన్నారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవొచ్చునని తెలిపారు. ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి - ప్రజాప్రయోజనాలే అజెండా: సీఎం

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** అత్యధిక యువ పార్లమెంటేరియన్లు కలిగిన పార్టీ టిడిపి అని,ఈ యువ శక్తి పార్లమెంట్ వేదికగా రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాల్సిన అవసరం ఉందని,టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపి ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు.ప్రజలకు సేవ చేయడమే టిడిపి ఐడియాలజీ గా ముఖ్య మంత్రి...రాష్ట్రాభివృద్ధి,ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఎంపీలు అంతా సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. కృష్ణా-గోదావరి జిల్లాల్లో రాష్ట్ర వాటా,గోదావరి ట్రిబ్యూనల్ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలని ఎంపీలకు సూచించారు. పత్తి,మొక్కజొన్న,అరటి ధరల పతనం,సిసిఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని ఎంపీలకు సీఎం స్పష్టం చేశారు.సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్,డేటా సెంటర్లకు అవసరమైన శక్తి వసతులపై కేంద్ర సహాయం సాధించాలి.ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులు,4జి-5జి కనెక్టివిటీ, క్వాంటం వ్యాలీ,ఇనో వేషన్ ఏకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలి.విశాఖ-విజయవాడ మెట్రో రైలు, విశాఖ- తిరుపతి-అమరావతి ఎకనామిక్ రీజియన్స్,భోగాపురం ఎయిర్‌పోర్టు,విశాఖ రైల్వే జోన్ తదితర అంశాలపై కేంద్రంతో చురుకైన చర్చలు జరపాలి.ఆయా అంశాలపై ఎంపీల సహకారం అవసరం అని అన్నారు.

# పన్నులు చెల్లించని విదేశీ సిగరెట్లు విజయవాడలో పట్టివేత!

**విజయవాడ, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పన్నులు చెల్లించని విదేశీ సిగరెట్లు విజయవాడ, సమీప ప్రాంతాలకు భారీగా చెలామణిలోకి వస్తున్నాయి.. పారిస్, గోల్డ్ స్టాగ్, గోల్డ్ లేబుల్ తదితర పేర్లతో ఉన్న రూ.1.75 కోట్ల విలువైన అక్రమ విదేశీ సిగరెట్లను తాజాగా వాణిజ్య పన్నులశాఖ సిబ్బంది పట్టుకున్నారు.విజయవాడ డివిజన్ ఒకటి,రెండుల సిబ్బంది ఆధ్వర్యంలో భవానీపురం పార్శిల్ కార్యాలయం, గొల్లపూడిలో ఉన్న ఐదు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ అట్కిన్‌సన్ పాఠశాల సమీపంలోని ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ఏకంగా 23 పెద్ద కార్టన్లను పట్టుకున్నారు. మూడో డివిజన్‌లో మచిలీపట్నం సర్కిల్ ఆధ్వర్యంలోని దాడులు చేసి తోట్లవల్లూరు రోడ్డులోని గోదాముల్లో మరో 90 కార్టన్ల సరకును గుర్తించారు. నేపాల్, బిహార్ నుంచి ఈ సరకును రోడ్డు మార్గంలో కంటైనర్లు, లారీల్లో ఇక్కడికి తెచ్చినట్లు అధికారులు గుర్తించారు. సరకు తమదేనని కొందరు యజమానులు వచ్చినట్లు సమాచారం. సిగరెట్ ప్యాకెట్ రూ.20 అనీ అయితే ఎమ్మార్పీ మాత్రం రూ.50 గా ముద్రించినట్లు చెబుతున్నట్టు తెలిసింది. ఈ సరకును వేలం వేయాలని నిర్ణయించారు. వీటిని తెచ్చిన కంటైనర్ అధికారుల ఆధీనంలోనే ఉంది. విజయవాడ పరిధిలోని డివిజన్ 01, 02 సహా అందరినీ వారి కార్యాలయ పరిధిలో కాకుండా పక్కనున్న ప్రాంతాలకు తనిఖీలకు పంపిస్తున్నారు. ఎవరి డివిజన్‌పై వాళ్లకే అవగాహన, పూర్తి పట్టు ఉంటుంది. పక్కనున్న డివిజన్ వాళ్లు ఇక్కడికొచ్చి తనిఖీలను చేస్తుంటే వీళ్లు సహకరించడం లేదు.

అలాగే వీళ్లు వేరేచోటకు వెళ్లినా అదేతీరు. దీంతో అక్రమంగా దిగుమతి అయ్యే సరకులో అధికారులు పట్టుకుంటున్నది నాలుగో వంతు కూడా ఉండదనే విమర్శలు వస్తున్నాయి. పంచనామా ద్వారా మొత్తం ప్యాకెట్లు రూ.1.75 కోట్ల సరకుగా అధికారులు తేల్చారు. పన్ను, దానికి సమానంగా జరిమానా చెల్లించాలి. ఈ లెక్కన చూస్తే 28 శాతం చొప్పున రూ.50 లక్షల పన్ను, మరో రూ.50 లక్షల జరిమానా కలిపి రూ.కోటి వరకూ సర్కారు ఖజానాకు రావాలి. ఎవరి డివిజన్ పరిధిలో వాళ్లు విధులు నిర్వహించకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారుతోంది.

# దుర్గమ్మ ఆలయం అభివృద్ధికి కృషి: ఎంపి కేశినేని

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని రాబోయే పుష్కరాల సమయానికి పూర్తిస్తాయిలో శ్రీ అమ్మవారి ఆలయం అభివృద్ధి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. శుక్రవారం వారు ఇఓ వికె శీనా నాయక్, పాలకమండలితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ పార్కింగ్, భక్తులు వేచివుండే గదులు, ఇతర వసతులు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. -వేదపాఠశాలలో గోశాలకు శంకుస్థాపన: వేదపాఠశాలలో గోశాల నిర్మాణానికి శుక్రవారం వేదోక్తంగా శంకుస్థాపన చేశారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాదాకృష్ణలు , పాలకమండలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ పోరంకి వేదపాఠశాలను గ్రీన్‌బెల్ట్ బ్యూటీ ప్రాజెక్టు గా అభివృద్ధి చేస్తామన్నారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళాలు: నిత్యాన్నదాన పథకానికి సారంపాటి మణి రాజేశ్వరి పేరిట హైదరాబాద్‌కు చెందిన వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం శుక్రవారం అందించారు. అలాగే తణుకుకు చెందిన శీతల రవి, వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.


క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, ఇఓ, చైర్మన్లు

# పిపిపి వైద్య కళాశాలల భూముల్లో వాణిజ్య కార్యక్రమాలు నిషిద్ధం

## - నాలుగు కళాశాలలకు కేటాయించిన భూముల్లో 60 ఎకరాల మేరకు తగ్గింపు - వీటికి ప్రభుత్వ వైద్య కళాశాల, బోధన ఆసుపత్రి అని పేరు పెట్టాలి - ఇక నుండి ప్రైవేట్ ఆయుష్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి వైద్య కళాశాలల భూముల్లో వాణిజ్య కార్యక్రమాల నిషిద్ధమని,ఈ పద్ధతిలో నాలుగు కళాశాలకు కేటాయించిన భూముల్లో 60 ఎకరాలు తగ్గించామని వివరించారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వైద్యారోగ్య శాఖకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ కొన్ని ప్రధాన నిర్ణయాలను తీసుకుంది. పిపిపి విధానంలో చేపట్టనున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ, ప్రైవేట్ ఆయుష్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణకు సంబంధించి వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిపిపి విధానంలో చేపట్టనున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ 6 ప్రధానమైన నిర్ణయాలను తీసుకుంది. ఈ కళాశాలలకు కేటాయించిన భూములను ఎటువంటి వాణిజ్యపరమైన, వైద్యేతర కార్యక్రమాలకు వినియోగించరాదని కేబినెట్ స్పష్టం చేసింది. ఈ భూముల్లో 625 పడకల ఆసుపత్రి, 150 యుజి మరియు 24 పీజీ సీట్లతో కూడిన కాలేజీ నిర్మాణం, వసతి గృహాలు, బోధన మరియు ఇతర సిబ్బంది నివాసాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని క్యాబినెట్ తెలిపింది. వీటితో పాటు భవిష్యత్తు అవసరాల మేరకు దంత వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, టెలిమెడిసిన్ కేంద్రాలు, శిక్షణ కేంద్రాలు, ఆయుష్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చని కేబినెట్ నిర్ణయించింది. ఈ అదనపు అభివృద్ధి చర్యల ద్వారా వచ్చే ఆదాయంలో 3 శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మొదటి దశలో పిపిపి విధానంలో చేపట్టనున్న మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల వైద్య కళాశాలలకు గత ప్రభుత్వం మొత్తం 257.50 ఎకరాలను కేటాయించగా తగు సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ దానిని 197.71 ఎకరాలకు కుదిస్తూ చేసిన సిఫారసును రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. వెరసి ఆ 4 కాలేజీలకు అదనంగా కేటాయించబడిన 59.79 ఎకరాలు ప్రభుత్వాధీనంలోకొస్తాయి. ఇందులో ప్రధానంగా మదనపల్లి కాలేజీ భూములను 97 ఎకరాల నుంచి 52.47 ఎకరాలకు తగ్గించడం జరిగింది. పిపిపి విధానంలో ఆయా ఆసుపత్రుల నిర్వహణ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఆయా కాలేజీలకు సంబంధించిన బోధానాసుపత్రుల్లో ప్రస్తుతం పనిచేస్తున్న వైద్య మరియు ఇతర సిబ్బంది జీతాలను రెండేళ్ల పాటు ప్రభుత్వమే భరిస్తుందని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పిపిపి భాగస్వాములు సొంత ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి పట్టే సమయాన్ని దృష్టిలో ఉంచుకుని కేబినెట్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పిపిపి విధానం కింద కొత్త ఆసుపత్రుల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రస్తుతం నడుస్తున్న బోధనాసుపత్రులు తిరిగి ప్రభుత్వ పరిధిలోకొస్తాయి. పిపిపి విధానంలో అభివృద్ధి చేయబడుతున్న కళాశాలలకు ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి అని నామకరణం చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పేరుతో పాటు కళాశాల ఉండే ప్రదేశం పేరును జోడించాలి. ఉదాహరణకు...ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి, మార్కాపురం. దీని కింద పిపిపి భాగస్వామి పేరును కూడా ప్రస్తావించవచ్చు.

# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## - జీవసంబంధమైన జన్యుపనితీరు సదస్సులో వక్తలు



**తిరుపతి,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని జీవసంబంధమైన డేటాబేస్‌లలో ఉన్న సమాచారంలో జన్యుపనితీరు,నిర్మాణంపై అవగాహన పెంచుకోవాలని వక్తలు తెలిపారు. జన్యువులు, ప్రోటీన్లు, సూక్ష్మజీవులను అధునాతన సాంకేతికతలతో అధ్యయనం చేసే విధానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడానికి ఈ సదస్సు సమాయపడుతుందని తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఫార్మశీ విభాగం ఆచార్య ఎ.శ్రీదేవి, అప్లయిడ్ మైక్రోబయాలజీ విభాగం ఆచార్య పి.ఉమామహేశ్వరిదేవి, ఆచార్య జయమాధురి, ఆచార్య పి.జోష్ణ, ఆచార్య పి.ఉషా మార్గదర్శకంలో స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య టి.సుధా పలు అంశాలపై కీలక ఉపన్యాసం చేశారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో డిబిటి బిల్డర్ ప్రాజెక్ట్ లెవల్ 1 టీమ్ 2ఆధ్వర్యంలో బయోలాజికల్ డేటాబేసిస్ ,ఓమిక్స్ టూల్స్‌పై ఐదురోజుల నైపుణ్యత సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. డిజిజిఇ బయోరెమిడేషియన్‌లో క్యాన్సర్ యొక్క ప్రారంభదశలో గుర్తించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. పిసిఆర్ ,డిజిజిఇ అధునాతన సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా పాల్గొనేవారు బయోటెక్నాలజీ ,పర్యావరణసైన్స్,ఆరోగ్యసంరక్షణలో పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచుకుంటారన్నారు. ఈ సదస్సుల్లోని సెషన్లు శాస్త్రీయ అవగాహనను పెంపొందించడానికి ,ప్రపంచ సవాళ్ళను ఎదుర్కొనేందుకు పరిశోధకులను సిద్ధంచేస్తాయన్నారు. సుమారు 140మంది వివిధ విభాగాలకు చెందిన పరిశోధన పండితులు, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# కుర్లపల్లి పాఠశాల అభివృద్ధికి నారా బ్రాహ్మణి రూ.15 లక్షలు మంజూరు

**లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త** మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామ పాఠశాల అభివృద్ధికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె, హెరిటేజ్ సంస్థ నిర్వాహకురాలు నారా బ్రాహ్మణి 15 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆమె కుర్లపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంను సందర్శించారు. కుర్లపల్లి పాఠశాల భవన మరమ్మతులు కాంపౌండ్ వాల్, రంగులు వేసేందుకు 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. అనంతరం లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంను ఆమె సందర్శించారు. విద్యాలయంలో 8 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానల్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలో నాగరాజు, కుళ్లాయప్ప జెఎన్‌వి ప్రిన్సిపాల్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు గాల్లో తిరగడం మానేసి రైతుల హృదయాల్లోకి చూడండి

## - మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్

**బుక్కరాయసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ గాల్లో తిరగకుండా పరదాలు కట్టుకొని తిరగకుండా భూమి మీద తిరిగి రైతులవద్దకు వస్తే రైతుల భాధలు అర్థమవుతాయని మాజీ మంత్రి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ వ్యాఖ్యానించారు. నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల,పుట్లూరు,యల్లనూరు,తాడిపత్రి తదితిర ప్రాంతాల్లో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు గుండెకోతకు గురవుతున్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలారెడ్డిపల్లి, చెదుళ్ళ గ్రామాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులతో కలసి శైలజనాథ్ నేరుగా అరటి తోటలను పరిశీలించి రైతులతో మాట్లడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అరటి పంట వేసిన రైతులకు కొనుగోలు దారులు లేక పండ్లను గొర్రెలకు ఇస్తున్న పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంలో వచ్చిందన్నారు.గ్రామ సచివాలయాల్లో కూర్చోకుండా రైతు తోటల్లోకి వచ్చి రైతు బాధను కళ్లారా చూస్తే పరిస్థితి అర్థమ వుతుం దని వ్యాఖ్యా నించారు. గిట్టుబాటు ధర లేక అరటి పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పంట పండించిన రైతులకు దలారుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వ అధికారులు ఏడున్నర వేలకే కొనుగోలు చేస్తాం అని చెప్పారని మేమే పండిన పంటను అందిస్తాం ఆ డబ్బులు నేరుగాఈ రైతుల ఖాతాల్లోకి ఇవ్వండి అని విన్నవించారు.గిట్టు బాటు ధరలేక మొక్కజొన్న రోడ్ల మీద పడేసే దుస్థితి కనిపిస్తుంది.డీల్లీ వాళ్లతో మాట్లాడాం అక్కడ మాట్లడాం అంటూ మాటలు కాకుండ చేతలతో చేసి రైతు కష్టాలని తీర్చాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి రైతుల పై భారం మోపకుండా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి డీల్లీ మార్కెట్లో అమ్మకాలు జరిపి రైతులకు లాభం చేకూర్చరని వారిని చూసి కూటమి నాయ కులు బుది తెచ్చు కోవాలన్నారు. కూటమి ప్రభుత్వం దిక్కుమాలిన పనులు మానేసి రైతులకు లాభాలు చేకూరే విధంగా పనిచేస్తే రైతులు మరో పంట వేసుకోనే ధైర్యం వస్తుందన్నారు.రైతుల బాద విమానాల్లో తిరిగేవారికి,రివ్యూ మీటింగ్‌లో కూర్చునే వారికి అర్థం కాదని విమర్శించారు.


అరటి పంటను పరిశీలిస్తున్న శైలజనాథ్

# సామాజిక విప్లవ యోధుడు పూలె

## రచయిత తంగిరాల సోని

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం కంచికచర్ల అంబేద్కర్ విగ్రహం ,కవి రచయిత, తంగిరాల సోని ఆధ్వర్యంలో జరిగింది నిర్వాహకులు సోని మాట్లాడుతూ జ్యోతి రావు పూలే స్త్రీల హక్కులకై, నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం పెనుగులాడుతూ, శూద్ర, అతిసూద్రులకై పోరాటం చేసిన గొప్ప మహనీయుడని, వితంతువులు వివాహం జరిపి వారి పిల్లలను పెంచి ,వారికి విద్యాబుద్ధులు నేర్పించి ,ఒక తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అందుకే పూలే దంపతులు యొక్క స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని తెలియజేశారు.

బుద్ధిస్ట్ మహామంత్ర కర్ల రవికుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే , జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శనీయమని ,అందరూ అలాంటి అడుగుజాడల్లో నడవాలని మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని ఆ రోజుల్లో విద్య కోసం పోరాడిన గొప్ప మానవతావాది సామాజిక యోధుడు పూలేని అని పేర్కొన్నారు.

బర్రె శంకర్రావు మాట్లాడుతూ పూలే దంపతుల జీవితాలను గురించి వారు పోరాటం గురించి త్యాగాల గురించి తెలుసుకోవటం చాలా అవసరమని పేర్కొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్


ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :**ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని పిఏసిఎస్ ఆవరణలో శుక్రవారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్మెల్యే వెంకట్రావ్‌లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటిని నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని అన్‌లైన్ చేస్తున్నామని, వీటి పరిష్కారానికి ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజల అర్జీలు పరిష్కరించటంలో గన్నవరం నియోజకవర్గంలో రాష్ట్రంలో మొదటి రెండు స్థానాల్లో ఉందన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తే సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని యార్లగడ్డ పేర్కొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు నున్న గ్రామంలో రహదారుల విస్తరణ చేపట్టే యోచనలో ఉన్నట్టు చెప్పారు. పి.నైనవరంలో కృష్ణాయూనివర్శిటీ పిజి సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయించామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విలీనం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కావూరి చైతన్య, గన్నవరం ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

29-11pg7exHMNWJQE_29-11pg7exHMNWJQE.qxd 11/29/2025 1:03 AM Page 1



# అనంతపురం శారదనగర్‌లో విషాదం

- తల్లి, కొడుకు మృతి - గొంతు కోయడంతో మృతి చెందిన కుమారుడు - ఉరివేసుకుని చనిపోయిన తల్లి - కూతురు మృతికి అల్లుడే కారణం అంటున్న బంధువులు



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం నగరం శారద నగర్‌లో తల్లి అమూల్య(30) కుమారుడు సహస్ర(4) మృతి రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది. ఇవి హత్యలా..ఆత్మహత్యలా అన్నది అంతుపట్టక పోవడంతో వివిధ కోణాల్లో అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి డిప్యూటీ తహశీల్దారుగా పని చేసే రవికుమార్ సతీమణి అమూల్య, కుమారుడు సహస్ర చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. కుమారుడు సమస్రను గొంతుకోసి చంపివేసి ఆ బాలుడి తల్లి అమూల్య ఉరివేసుకుని చనిపోయిందని ప్రాథమికంగా పోలీసులకు ఫిర్యాదు అందింది. కుమారున్ని చంపివేసి తల్లి ఎందుకు ఆత్మహత్య చేసుకుంది..? ఇది వరకట్నపు వేదింపులా, భార్యభర్తల మద్య గొడవలా, లేక మానసిక కారణాలా అన్నది అంతుపట్టడం లేదు. ఈ సంఘటనలో భాగంగా రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నారు. తన మనవడు సమ్రస, కుమార్తె అమూల్య మృతికి తన అల్లుడు రవికుమార్ కారణమంటూ అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో రవికుమార్ పెళ్లి అయినప్పటి నుంచి తన కుమార్తెను ఇబ్బంది పెడుతూ వచ్చాడని, ఇందుకు రవికుమార్ కారణమంటూ అమూల్య బంధువులు డిమాండ్ చేస్తున్నారు. అమూల్య, సహస్ర మృతదేహాలను అల్లుడు బంధువులకు అప్పగించకుండా అమూల్య తల్లిదండ్రులు కర్నూలుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో గురువారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్ 303 ఫ్లాట్‌లో రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్ నివాసం ఉంటున్నాడు. గురువారం ఉదయం రవికుమార్ డ్యూటీ నిమిత్తం అనంతపురం నుంచి రామగిరికి వెళ్లారు. గురువారం డ్యూటీ నుంచి రాత్రి అనంతపురంకు వచ్చినప్పుడు ఇంటి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని, పోలీసులను పిలిచి తలుపులు బద్దలు కొట్టారు. ఇంటిలోపలికి వెళ్లి చూస్తే అమూల్య ఉరివేసుకుని చనిపోవడం, బాలుడు గొంతుకోయడం వల్ల చనిపోయినట్లు కనిపించింది. ఈ విషాధ సంఘటన తెలుసుకున్న అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు కర్నూలు నుంచి అనంతపురంకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కూతురు అమూల్య, మనవడు సహస్ర మృతికి కారకులైన రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రవికుమార్ అమూల్య పెళ్లి ఐదేళ్ల క్రితం జరిగిందని పెళ్లి సమయంలో 50 తులాల బంగారు, 50లక్షల డబ్బును వరకట్నంగా ఇచ్చామని, ఇంకా డబ్బులు కావాలని తరచూ డిమాండ్ చేస్తూ వచ్చాడని, ఈ వరకట్న వేదింపులే ఇందుకు కారణమని అమూల్య తల్లిదండ్రులు చెబుతున్నారు. అదే సమయంలో అమూల్య మానసిక కారణాలతోనే ఈ ఉదంతానికి ఒడిగట్టిందని ఇందులో రవికుమార్‌ది తప్పేమి లేదని రవికుమార్ బంధువులు చెబుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ సంఘటనపై అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం

- మార్చి2028 నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి
- రాష్ట్రంలోని 7 కీలక జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం
- అమరావతి రైతుల త్యాగాన్ని మరువలేం: సిఎం చంద్రబాబు




**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారతదేశం గర్వపడేలా రాజధాని రూపుదిద్దుకుంటుందని స్పష్టం చేశారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఏ అత్యాధునిక సాంకేతికత వచ్చినా దానిని అందిపుచ్చుకునే హబ్ గా అమరావతి తయారవుతుందని వెల్లడించారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయని సీఎం వెల్లడించారు. 2028కి అమరావతిలో నిర్మాణాలన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. పదవీ విరమణ తర్వాత ఎవరైనా స్థిరపడాలనుకుంటే వారికి సరైన గమ్యస్థానంగా అమరావతి ఉంటుందని అన్నారు. వచ్చే 5 ఏళ్ల కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని సీఎం స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించాలని నిర్మలాసీతారామన్‌ను సీఎం కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని అడిగారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛంధంగా ముందుకొచ్చారని సిఎం చంద్రబాబు అన్నారు. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని అన్నారు. 'ప్రధాని మోడీ రాజధాని పనులను పున:రపారంభం చేశారు. 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. అందుకు ముఖ్య కారణం నిర్మలా సీతారామన్.రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులిచ్చారు. రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు,భీమా సంస్థల భవనాలకు శంఖుస్థాపనలు జరిగాయి. ఒకేచోట అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేయడం ముఖ్యమైన అంశం.దీనివల్ల 6,756 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. నిర్మలా సీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు. జీఎస్టీ సంస్కరణలు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారు. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయింది. వైకాపా ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థిక స్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అందుకనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. అమరావతిని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్ళేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఏపీ కీలకపాత్ర పోషిస్తుంది. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానమవుతాయి' అని చంద్రబాబు అన్నారు.పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉన్నందున తగిన తోడ్పాటు ఇవ్వాలని సీఎం కోరారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో 2 ఏళ్ల పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. అమరావతి అన్ స్థాపబుల్ గా దూసుకెళ్లేందుకు కేంద్రం అన్ని విధాలా సహకరించాలని అన్నారు.

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని అన్నారు. 34,000 ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# పరకామణి చోరీలో కొలిక్కి రాని లబ్ధిదారుల గుట్టు!

- కేసులో అసలు దోషులెవరో తేల్చేదెప్పుడు? - డిసెంబర్ 2తరువాత సంచలనాలేనా!



**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో అమెరికన్ డాలర్లు చోరీచేసి విజిలెన్స్‌కు పట్టుబడిన నిందితుడు రవికుమార్‌ను చట్టప్రకారం అరెస్ట్ గాకుండా తప్పించడమేగాక, లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి కేసు రాజీచేయడం వెనుక లబ్ధిపొందిన వారెవరనేది ఇప్పుడు సిఐడి అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ కేసులో అన్ని విధాలా అక్రమాలకు పాల్పడి నిందితుడికివత్తాసు పలికిన అసలు దోషులెవరనేది తేల్చేపనిలో సిఐడి బృందం విచారణ వేగవంతంచేసింది. ఏప్రిల్‌లో కేసు నమోదు చేసిన తిరుమల పోలీసులు ఆ తరువాత ఐదునెలలకే సెప్టెంబర్‌లో లోక్‌అదాలత్‌లో పూర్వ ఏవిఎస్ఒ దివంగత సతీశ్‌కుమార్‌చేత దొంగతనంపై ఫిర్యాదును వెనక్కుతీసుకునేలా ఒత్తిడి చేసినవారెవరనేది తేల్చాల్సి ఉంది. ఇప్పటికే ఈ కేసులోమాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవిధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను ,పూర్వ విజిఒ గిరిధర్‌ను సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ పలు ఆధారాలతో విచారణ చేశారు. తమ పరిధిలో ఉన్నంతవరకు కేసులో ఎలా వ్యవహరించారనేది వివరాలు వెల్లడించారు. వారందరీ సమాచారాన్ని సిఐడి రికార్డుచేసింది. దీనికంటే ముందే నిందితుడు రవికుమార్‌ను సిఐడి అధికారులు రెండురోజులపాటు తిరుపతిలో పలు కీలక అంశాలపై ప్రశ్నించడం, జరిగిన నేరంపై వివరాలు సేకరించారు. ఇంకా ఆయనకు పరకామణిలో అన్ని విధాలా సహకరించిన వారి వివరాలు రాబట్టారనేది తెలుస్తోంది. శుక్రవారం విజయవాడలోని సిఐడి కార్యాలయానికి హాజరైన మాజీ ఛైర్మన్ వైవిసుబ్బారెడ్డిని రవిశంకర్‌అయ్యన్నార్ బృందం పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది.. రెండుగంటలపాటు ఆయన విచారణ సాగిందని, ఛైర్మన్‌గా ఉన్న మీ హయాంలో పరకామణిలో చోరీ జరిగితే ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ చోరీ కేసు నమోదైనా ఆ తరువాత పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోకుండా ఎవరు అడ్డుకున్నారని ఆరా తీశారు. వీటన్నిటికీ తన హయాంలో జరిగినా తనకు సమాచారం లేదని, తనకు తెలియదని సుబ్బారెడ్డి సమాధానం చెప్పినట్లు తెలిసింది. అయితే దేవునికి కానుకలుగా భక్తులు సమర్పించే నగదును చోరీచేయడం, తదుపరి పరిణామాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన సూచించడం సిఐడి అధికారులను కొంత విస్మయానికి గురిచేసింది. తన పదవీకాలం ముగిశాకే పరకామణి చోరీ విషయం వెలుగులోకి వచ్చిందని సుబ్బారెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తుకు తన పూర్తిసహకారం ఉంటుందని అధికారులకు హామీ ఇచ్చినట్లు ఆయన స్వయంగా వెల్లడించడం విశేషం. అయితే ఆయన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే చివరి బోర్డు సమావేశంలో నిందితుడు రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులు శ్రీవారికి కానుకగా స్వీకరిస్తూ బోర్డు సమావేశంలో రికార్డుల్లో నమోదు చేశారు. ఆ తరువాత చేతులు దులుపుకున్నారనేది సిఐడి వద్ద ఉన్న కీలక సమాచారం. తిరుమలపరాకమణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్‌ను అక్కడికక్కడే పట్టుకున్న పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఆ పై తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేసి అప్పగించారు. దీనిపై 24/2023 కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారు. ఆ తరువాత చట్టప్రకారం పోలీసులు అతనిని విచారణ చేసి అరెస్ట్ చేయాల్సి ఉండగా ఇవన్నీ ఏమీ లేకుండా మూడునెలలకే కేసునురాజీచేసుకునే స్థాయికి తీసుకువచ్చిన ప్రముఖులు ఎవరనేది తిరుమల గత పోలీసుఅధికారులు వెల్లడించాల్సి ఉంది. ఇప్పటికే ఈ చోరీ కేసు రాజీవ్యవహారంలో మాజీ ఇఒ ధర్మారెడ్డి అంతా బోర్డు నిర్ణయం మేరకే చేసిఉంటామని సిఐడికి సమాచారం ఇచ్చారు. పూర్వ సివిఎస్ఒ నరసింహకిశోర్ టిటిడిలో విజిలెన్స్ పాత్ర ఎంతవరకుఅనే వివరాలను తెలియజేశారు. ఇద్దరు మాజీ ఛైర్మన్లు చోరీకేసులో తమకు ఎలాంటి సంబంధంలేదని, తమకు తెలియదని చెప్పడం జరిగింది. ఇక మిగిలింది కీలకంగా తిరుమల పోలీసులు, నిందితుడు రవికుమార్.

ఇప్పటికే ఆ కోణంలో సిఐడి అధికారులు కూడా రవికుమార్ ఫోన్‌కాల్స్,వాట్సాప్ చాటింగ్స్, ఆస్తుల వివరాలు, అనేక చోట్ల ఆస్తులు అమ్మకాలు, కొనుగోళ్ళ విషయంలో రికార్డులు సేకరించారనేది తెలుస్తోంది. మరో నాలుగురోజుల్లో డిసెంబర్ 2వతేదీకి హైకోర్టుకు సమర్పించనున్న నివేదికల్లో ఎవరి బాగోతం ,ఎవరి పాత్ర ఏంటనేది వెల్లడించనున్నారు. డిసెంబర్ 2తరువాత హైకోర్టు ధర్మాసనం ఇచ్చే ఆదేశాలపై ఎవరెవరు అరెస్టులు కానున్నారనేది సంచలనం కానుంది.

# రైల్వేల ఆధునీకరణ, పునరుద్ధరణ పనులు వేగవంతం

## హైటెక్ సిటీ స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 28, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను శుక్రవారం కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి పరిశీలిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి వేగవంతమైందన్నారు. రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణసహా రాష్ట్రంలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు. చర్లపల్లి న్యూ టర్మినల్‌ను ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించారని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లిలో మూడు టర్మినల్స్ ఉన్నాయని, వీటికి తోడుగా చర్లపల్లిలో అదనంగా మరో టర్మినల్ ఏర్పాటు చేసారన్నారు. రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ జరుగుతోందని, వచ్చే సంవత్సరం ముగింపు లోగా రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసే లక్ష్యంతో వ ఖ ం ద ్ ం ె ళ ్ ు న్నామన్నారు. కాచిగూడ స్టేషన్‌లో రూ. 424 కోట్లతో ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎంఎంటీఎస్ వంటి ఇతర సబర్బన్ ట్రైన్లు ఇక్కడ ఆగేలా, ఆధునికంగా పోటీ పడేలా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ. 26 కోట్లతో ఫస్ట్ ఫేజ్‌లో, అలాగే సెకండ్ ఫేజ్‌లో రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్లు, కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మొత్తం రూ. 35 కోట్లతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలి పారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు 62 సబర్బన్ ట్రైన్లు, ఎంఎంట ీఎస్ ట్రైన్లు ఆగుతున్నాయని, హైదరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్, బొరబండ, ఫలక్‌నుమా వంటి స్టేషన్లకు ఈ స్టేషన్ నుంచి కనెక్టివిటీ ఉందన్నారు. ఇప్పుడు మరింత కనెక్టివిటీ, మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు ఈ స్టేషన్ ద్వారా సుమారు 5,400 మంది ప్రయాణికులు సేవలు వినియోగించు కుంటున్నారని అన్నారు. ఆధునీకరణ అనంతరం ప్రయాణికుల సంఖ్య మరింత పెరగనుందని, 4 లిఫ్టులు, 2 ఎస్కలేటర్లు, ఆధునిక వెయిటింగ్ రూమ్స్, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యా లతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేపడుతున్నామన్నారు.

ఈ పనులన్నీ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపల ఫస్ట్ ఫేజ్, వెస్ట్ సైడ్ పనులు పూర్తవుతాయన్నారు. ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, టూరిజం వంటి విభాగాల ప్రయాణాలకు ఈ రైల్వే సేవలు జంట నగరాల్లో ఎంతో ఉపయోగపడ తాయని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్ష అని తెలిపారు. హైటెక్ సిటీ నుంచి ముంబై, కాజీపేట, విశాఖపట్నం వంటి స్టేషన్లకు వెళ్లే రైళ్లు దసరా సమయంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ ఆపడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో సుమారుగా 16 స్పెషల్ ట్రైన్లు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడ ఆగబోతున్నాయని, మరిన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ట్రయల్ బేసిస్‌లో ఇక్కడ మరిన్ని రైళ్లు ఆపబోతున్నామని తెలిపారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లతో పాటు కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం దాదాపుగా పూర్తయిందన్నారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌ను యాదాద్రి వరకు పొడిగించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకోసం టెండర్లు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ఇప్పటికే వందశాతం రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగిందని, వైఫైతో పాటు ఇతర ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే మల్టీ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయు) నిర్మాణ

# పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి రెండోరోజు కస్టడీ

## శనివారం జైలుకు తరలింపు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక భాషల సిని మాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన పైరసీ కూటుగాడు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మంది రవిని సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం నాడు రెండవ రోజు కస్టడీలో సుధీర్ఘంగా విచారించారు. రవిని రెండవ దఫాగా మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం నాడు రవిని చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు ఆరు గ ంటలు విచారించగా రెండవ రోజు శుక్రవారం నాడు మరో ఆరు గంటల పాటు విచారించారు. రెండవ రోజు విచారణలో డేటా క్లౌడ్‌కు సంబంధిం చిన కీలక సమాచారాన్ని రాబట్టారు. సైబర్ నిపుణులు ఈ విచారణలో పాల్గొని రవి నుంచి సమాచారం రాబట్టారు. రవి ఇచ్చిన యూజర్ ఐడిలు, పాస్ వర్డ్‌లతో వున్న క్లౌడ్ సర్వర్‌ను తెరిచి చూడగా అందులో మొత్తం వివిధరకాల ఓటిటి కంటెంట్లతో పాటు 21 వేల సినిమాలు వెలుగు చూశాయి. దీంతో పాటు సినిమాలను పైరసీ చేయడానికి వాడే టెక్నాలజికి సంబంధించిన సమాచారం, విదేశాల్లో ఆర్థిక లావాదేవీల వ్యవహారం కూడా బట్టబయల య్యింది. శనివారం ఇతని రెండవ దఫా కస్టడీ ముగియనుంది. సాయంత్రం ఇతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. అనం తరం రవి వ్యవహారంపై పోలీసులు కోర్టుకు ఒక నివేదికను అందజేసే వీలుంది. రవి మొదటి దఫా ఐదు రోజుల కస్టడీ విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగు చూడడం తెలిసిందే. రవి గోల్‌మాల్ వ్యాపారంలో విదేశాలో జరిగిన లావాదేవీలతో పాటు అక్కడ ఇతనితో పనిచేసిన వ్యక్తులు, బెట్టింగ్ యాప్‌ల యజమానుల గురించి పోలీసులు సమాచారం సేకరించారు. ఐదేళ్లుగా రవి సినీమాలను, ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తున్నట్లు, ఈ క్రమంలో 20 కోట్ల రూపాయలను సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కడే ఈ నేరానికి పాల్పడినట్లు, టెలిగ్రాఫ్ యాప్ ద్వారా సిని మాలను అధునాతన ఉపకరణాలను వాడి డౌన్‌లోడ్ చేసుకుని తన వెబ్‌సైట్‌ల ద్వారా ఉచితంగా చూపిస్తున్నట్లు పోలీసులు తేల్చారు.

ఇందుకోసం ఐ బొమ్మతో పాటు బప్పం టీవీలను ఏర్పాటుచేసి, వీటిని బెట్టింగ్ యాప్‌లు, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ యాప్‌లతో అనుసంధానించి అక్రమంగా డబ్బులు సంపాదించాడని పోలీసులు తేల్చారు. కాగా రవి వ్యవహారంలో మరి కొందరిని అరెస్టు చేసే వీలుందని సమాచారం.

# ఢిల్లీలో రెండోరోజూ కొనసాగిన ఈగల్ దాడులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఈగల్ (పూర్వపు టి.నాబ్) పోలీసు బృందం వరుసగా రెండవ రోజూ నైజీ రియన్ డ్రగ్స్ స్మగ్లర్లపై దాడులు కొనసాగించింది. ఈ సందర్భంగా భారత్‌లో అక్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు చేస్తున్న 59 మంది నైజీరియన్ స్మగ్లర్లను పట్టుకోవడంతో పాటు వారి వద్ద నుంచి మూడున్నర కోట్ల రూపాయల విలువచేసే పలు రకాల మాదకద్రవ్యాలను, కొంత నగదును జప్తు చేశారు. ఈ డ్రగ్స్ ముఠాకు దేశ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ వుందని తేలింది. నగరంలోని మల్నాడు రెస్టారెంట్, మహేంద్ర యూనివర్శిటీలో కొ న్ని నెలల క్రితం వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్‌పై విచారణ చేబట్టిన ఈగల్ పోలీసులు అందులో వెల్లడైన సమాచారం ఆధారంగా ఢిల్లీలో నైజీరియన్ల డెన్‌ను బట్టబయలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

తెలంగాణలో డ్రగ్స్ మాఫియాను రూపుమాపేందుకు ఏర్పాటైన ఈగల్ విభాగం తెలంగాణతో సంబంధం కలిగివున్న ఇతర రాష్ట్రాల డ్రగ్స్ స్మగ్లర్లపై మరోసారి దాడులు చేబట్టింది. ఇంతకు ముందు రాజస్తాన్, యుపి, ఢిల్లీలలో దాడులు చేసి పలువురు స్మగ్లర్లను అరెస్టు చేసిన ఈగల్ పోలీసులు తా జాగా ఢిల్లీలో మరోసారి ఇదే తరహా దాడులకు దిగింది. కొన్ని నెలల క్రితం మల్నాడు రెస్టారెంట్, మహేంద్ర వర్శిటీలో వెలుగు చూసిన డ్రగ్స్ రాకె ట్ దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీని వెనుక నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ల హస్తం వుందని తేలడంతో దీనిపై రంగంలో దిగిన ఈగల్ పోలీసులు పెద్ద బృందంతో ఢిల్లీలో కొన్ని రోజుల పాటు మకాం వేశారు. వీరికి ఢిల్లీ పోలీసులతో పాటు నార్కోటిక్ విభాగం అధికారులు, నోయిడా పోలీసులు కూడా సహకరించారు. ఇలా నాలుగు విభాగాల పోలీసులు ఢిల్లీలో బలంగా వేళ్లూనుకున్న నైజీరియన్ స్మగ్లర్ల అడ్డాలపై దాడులకు దిగారు.
మొత్తం 20 అడ్డాలపై పోలీసు దాడులు జరగగా 59 మంది స్మగ్లర్లు పోలీసులకు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 5340 ఎక్స్టాటసీ పిల్స్‌తో పాటు 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథంపెటమైన్‌ను జప్తు చేశారు. వీటి విలువ మూడున్నర కోట్ల రూపాయలు వు ంటుంది. దీంతో పాటు స్మగర్ల కోసం వున్న 59 మ్యూల్ ఖాతాలలో వున్న భారీ నగదును జప్తు చేశారు. దీంతో పాటు స్మగ్లర్ల తరపున వున్న మరో 107 బ్యాంకు ఖాతాలను జప్తు చేశారు. ఈ డ్రగ్స్ రాకెట్‌కు దేశ వ్యాప్తంగా రెండు వేల మందికి పైగా నమ్మదగ్గ కస్టమర్లు వున్నట్లు వెల్లడయ్యింది. నై జీరియన్ ముఠా తమ కస్టమర్లకు కొరియర్ల ద్వారా డ్రగ్స్‌ను అందించడం లేదా ఎంపిక చేసిన ప్రాంతాలలో వాటిని జారవిడవడం చేస్తాయి. ఇందు కోసం శ్రీమారుతి కొరియర్స్, డిటిడిసి, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్‌రాకెట్, ఇండియా పోస్ట్, డెలివరి, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ కొరియర్ కంపెనీలను స్మగ్లర్లు వాడుకున్నారు. హైదరాబాద్‌లో ఈ ముఠాకు కస్టమర్లుగా వున్నవారు సాయిగోపాల్, డానిష్, దానేశ్వరరావు, పవన్ టంగుటూరి, శేష్ చౌదరి, శివశేషాద్రి రావు, మని, మణిశంకర్ బాబి, నాగవర ప్రసాద్, సైఫ్ ఇబ్రహీం, సూర్య అన్నమనేని, సాగిరాజు దినేష్, సాయి సత్య రాం భాస్కర్, సి ద్దం శశాంక్ సాగర్, అలి అని తేలింది. కాగా ఈగల్ పోలీసులు ఇదే సమయంలో గ్వాలియర్, వైజాగ్‌లలోనూ దాడులు నిర్వహించి మరికొందరిని అరెస్టు చేశారు.

కాగా ఢిల్లీలో దాడుల సందర్భంగా చాలాచోట్ల స్మగ్లర్లు తమ ఇళ్ల తలుపులను తీయకుంటే పోలీసులు వాటిని బద్దలు కొట్టారు. ఈ దాడులకు సహకరించిన నార్కోటిక్ బ్యూరో డిజి అనురాగ్ గుప్తా, డిడిజి నీరజ్ కుమార్ గుప్తా, ఢిల్లీ క్రైం స్పెషల్ సిపి దివేష్ చంద్ర శ్రీవాస్తవ్ తది తరులకు ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా కృతజ్ఞతలు తెలిపారు, ఈ తరహా దాడులు మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# సిటీ పోలీసుల చలాన్లపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ట్రాఫిక్ చలాన్ల విషయమై శుక్రవారం నాడు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిటీ ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తున్న తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు తమ సెల్‌ఫోన్లను వాడుతూ వాటి ద్వారా వాహన దారులకు చలాన్లు విధిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని రాఘవేంద్ర చారి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్పందించిన హైకోర్టు ట్రాఫిక్ చలాన్ల విధి విధానాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. ఈ విషయమై తదుపరి విచారణను డిసెంబర్ తొమ్మిదవ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ట్రాఫిక్ చలాన్లు విధిస్తూ, ఆ తరువాత ఇందులో రాయితీలు ఇవ్వడం,

చట్టంపై వున్న భయాన్ని బలహీనపరచడమేనని హైకోర్టు రెండురోజుల క్రితం వ్యాఖ్య నించడం తెలిసిందే. ఇలాంటి రాయితీలు ఇవ్వడం ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందని హైకోర్టు పేర్కొంది.

## ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (బాచుపల్లి), నవంబరు 27, ప్రభాతవార్త:** వారం రోజులుగా మాన సిక వేదనకు గురైన ఇంటర్ విద్యార్థిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక డబుల్‌బెడ్ ఇంటిలో నివసించే సాత్విక (17) కొంతకాలంగా మానసిక వేదనకు గురయ్యేది. ఈ విషయమై ఇంట్లో వారికి కూడా ఎలాంటి విషయం తెలపలేదు. సాత్విక కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీ డియట్ సెకండ్‌ఇయర్ చదువు తున్నది. వీరి తల్లిదండ్రులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు. గురువారం సాత్విక తల్లి డ్యూటీకి వెళ్లింది. అనంతరం సాత్విక ఒక్కటే ఇంట్లో ఉండిపోయింది. సాయంత్రం సాత్విక తల్లి పనికివెళ్లి సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయి ఉంది. సాత్విక ఆత్మహత్యకు కారణాలు తనకు కూడా తెలియదని సాత్విక తల్లి పోలీసులకు స్పష్టంచేసింది. వారం రోజులుగా సాత్విక తీవ్రమైన డిప్రెషన్‌తో కనిపించిందని కారణాలు మాత్రం తెలపలేదని ఆమె పోలీసులకు వివరిం చింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 28:** నీట్‌సూపర్ స్పెషాలిటీ రాత పరీక్షలను కేంద్ర ప్రభు త్వం వాయిదా వేసింది. నవంబర్‌లో జరగాల్సిన పరీక్షలు డిసెంబరు 26, 27 తేదీలకు వాయిదా పడ్డాయి. కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్ల డించిన వివరాల ప్రకారం.. దక్షి ణాది రాష్ట్రాల్లో వైద్యవిద్య పీజీ కోర్సు పరీ క్షలు, నీట్‌సూపర్ స్పెషాలిటీ పరీక్షలు ఒకేసారి రావడం వల్లనే నీట్‌సూపర్ స్పెషాలిటీ పరీక్షలు డిసెంబరుకు వాయిదా పడ్డాయి. ఈ రెండు పరీక్షలకు సమాయత్తం కాలేక విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని అందువల్ల వీటిని నెలరోజులపాటు వాయిదా వేయాలని కోరుతూ నరస రావుపేట ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు సెప్టెంబరు 8న కేంద్ర మంత్రి జెపి నడ్డాకు లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఆయన నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్‌తో సంప్రదించి పరీక్షలను వాయిదా వేస్తు న్నట్లు ప్రకటన జారీ చేశారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఆయన తాజాగా కృష్ణదేవరాయలుకు లేఖ రాశారు.

29-11pg10_29-11pg10.qxd 11/28/2025 11:31 PM Page 1



# మహిళా క్రికెటర్ల వేలంతో ముంబయి బలోపేతం





## అత్యంత బలహీనంగా బెంగళూరు

## మారిన సీన్

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మెగా వేలంలో వివిధ ఫ్రాంచైజీలు తమ జట్లను బలోపేతం చేసే దిశగా ప్లేయర్లను కొనుగోలు చేశాయి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ బలోపేతం కాగా, అత్యంత బలహీనంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఉన్నాయి. ప్రధానంగా ముంబై, బెంగళూరుతో పాటు, ఉత్తరప్రదేశ్ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఈ వేలంలో పాల్గొని తమ జట్లను పునర్నిర్మించుకున్నాయి. 2 టైటిళ్లను గెలుచుకున్న ముంబై ఇండియన్ వేలంకు ముందు తమ స్టార్ ఆటగాళ్లను నిలుపుకుంది. స్కైవర్‌బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మాథ్యూస్, అమంజోత్ కౌర్, జి. కమలినిని నిలుపుకొంది. రూ.5.75 కోట్లకు ముంబై న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్‌ను రూ.3 కోట్లకు కొనుగోలు చేయడం ద్వారా వేలం ప్రారంభించింది. ఇక ముంబై షబ్నిమ్ ఇస్మాయిల్‌ను తిరిగి తీసుకుంది. ఢిల్లీ కోట దుర్భేద్యంగా ప్లాన్ చేసింది. మహిళల ఐపీఎల్ చరిత్రలో 3 ఫైనల్స్‌లోనూ ఆడిన ఢిల్లీ రూ.5.70 కోట్ల పర్స్‌తో వేలంలోకి వచ్చినా వారి కెప్టెన్ మెగ్ లానింగ్‌ను నిలుపుకోవడంలో విఫలమైంది. అయితే రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వచ్చే సిరీస్‌లో కెప్టెన్‌గా వ్యవహరించే వీలుంది. జెమిమా రోడ్రిగ్స్, షఫాలి వర్మ, అన్నా బెల్ సదర్లాండ్, మారిజాన్ కాప్, నిక్కీ ప్రసాద్‌లో ఒకరిని వైస్ కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. లారాతో పాటు, ఢిల్లీ స్నేహ రానాను రూ.50 లక్షలు, హెన్రీని రూ.1.3 కోట్లకు, శ్రీచరణిని రూ.1.3 కోట్లకు కొనుగోలు చేసింది.

యూపీ వారియర్స్ స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఢిల్లీ రూ.14.5 కోట్ల గరిష్ట బిడ్‌తో ప్రవేశించి ఆల్ రౌండర్ దీప్తి శర్మతో ప్రారంభించింది. ఆర్టీఎం కింద దీప్తిని రూ.3.2 కోట్లకు, సోఫీ ఎక్లెస్టోన్‌ను సొంతం చేసుకుంది. ఈ రెండు పెద్ద కొనుగోళ్ల తర్వాత, మెగ్ లాన్నింగ్‌ను రూ.1.90 కోట్లకు దక్కించుకుని జట్టుకు ఒక ట్రంప్ కార్డ్‌ను జోడించింది. ఆస్ట్రేలియా ఫోబ్ లిచ్‌ఫీల్డ్‌ను ఉత్తరప్రదేశ్ రూ.1.2 కోట్లకు, కిరణ్ నవ్‌గిరేను రూ.40 లక్షల బేస్ ధరకు తన జట్టులోకి చేర్చుకుంది. ఆశా శోభనను కూడా రూ.1.1 కోట్లకు సొంతం చేసుకుంది. గుజరాత్ జెయింట్స్ రూ.9 కోట్లతో వేలంలోకి ప్రవేశించి ఆష్లీ గార్డనర్, బెత్ మూనీ, సోఫీ డివైన్, రేణుకా సింగ్, భారతి ఫుల్మాలి చుట్టూ తమ జట్టును నిర్మిస్తున్నారు. మెగా వేలానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, ఎల్లీస్ పెర్రీలను నిలుపుకుంది. రూ.6.15 కోట్ల తో మెగా వేలంలోకి ప్రవేశించిన అనేక మంది ఆటగాళ్లను తన జట్టులోకి చేర్చుకుంది. సోఫీ డివైన్‌పై ఆసక్తి చూపింది. కానీ

## ఖేలో ఇండియాలో భవ్యకు ఏడవ స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్-2025లో జైన్ యూనివర్సిటీకి చెందిన స్విమ్మర్ భవ్య సచ్‌దేవా ఈత విభాగం వ్యక్తిగత ఈవెంట్లలో గోల్డెన్ డబుల్‌ను గెలుచుకుంది. మరియు మహిళల 4+100 మెడ్లీ రిలేలో ఒక స్వర్ణాన్ని జోడించింది. దీంతో ఆమె మొత్తం సంఖ్య ఏడుకు చేరుకుంది. పోటీలోని మొదటి రెండు రోజుల్లో ఒక వ్యక్తిగత, ఒక రిలే స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న భవ్య నేటి పోటీలో మహిళల 800 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో 9:37.41 సెకన్లతో తన బంగారు పతక మార్చ్‌ను ప్రారంభించింది. కొన్ని నిమిషాల తర్వాత పూల్‌కు తిరిగి వచ్చి 200 మీటర్ల ఫ్రీస్టైల్ ఈవెంట్‌ను 2:13.55 సెకన్ల సమయంతో గెలుచుకుంది. ఇక ఆర్చర్లు అన్షిక కుమారి మరియు దేవాంగ్ గుప్తా వరుసగా పురుషులు, మహిళల రికర్వ్ ఫైనల్స్‌ను గెలుచుకున్నారు. మహిళల రికర్వ్ ఫైనల్‌లో అన్షిక 6-2 తేడాతో పంజాబ్ విశ్వవిద్యాలయం యొక్క సృష్టి జైస్వాల్‌ను ఓడించగా, పురుషుల రికర్వ్‌ఫైనల్‌లో శివాజీ విశ్వవిద్యా లయం యొక్క సాహిల్ షెలార్‌ను 6-4 తేడాతో ఓడించింది. టీమ్ ఈవెంట్‌లో లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ బాలికలు కురుక్షేత్ర యూనివర్సిటీని 6-0 తేడాతో ఓడించగా, పురుషులు శివాజీ యూనివర్సిటీని 6-2 తేడాతో ఓడించారు. అయితే అన్షిక మరియు గుప్తా రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో రాణి దుర్గావతి విశ్వవిద్యాలయకు చెందిన కార్తిక బిచ్‌పురియా మరియు దీపాంశు నందాతో టైబ్రేకర్‌లో పరాజయం పాలయ్యారు. అలాగే లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన రాజ్‌కన్వర్ సింగ్ సంధు 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్‌లో 29 పాయింట్లతో స్వర్ణం సాధించాడు, పంజాబ్ యూనివర్సిటీకి చెందిన దేవాన్ష్ వశిష్ఠపై కేవలం ఒక పాయింట్ తేడాతో విజయం సాధించాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో, యష్ వర్ధన్ ఫైనల్‌లో రాజస్థాన్‌లోని మణిపాల్ విశ్వవిద్యాలయం తరపున 252.7 స్కోరుతో గేమ్స్‌లో మొదటి బంగారు పతకాన్ని సాధించాడు.

## సుల్తాన్ అజ్లాన్ షా కప్ అగ్రస్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ పట్టికలో భారత్ న్యూజిలాండ్‌ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. ఇపోలో జరిగిన సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో న్యూజిలాండ్‌పై భారత్ 3-2 తేడాతో విజయం సాధించి, టోర్నమెంట్ పాయింట్లలో నెంబర్ 1గా అవతరించింది. అమిత్ రోహిదాస్ (4నిముషం), కెప్టెన్ సంజయ్ (32), సెల్వం కార్తీ (54) గోల్స్ చేయడంతో విజయం ఖాయమైంది, న్యూజిలాండ్ తరఫున జార్జ్ బేకర్ రెండుసార్లు (42,48) గోల్స్ చేశాడు. న్యూజిలాండ్ బలంగా ఆడింది, ఓపెనింగ్స్ కోసం ప్రారంభంలోనే పట్టుబట్టినా గోల్ చేయడానికి స్పష్టమైన ప్రయత్నాలను భారత్ అడ్డుకుంది. దీంతో పెనాల్టీ కార్నర్ లభించడంతో భారత్ తమ మొదటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. అమిత్ రోహిదాస్ 4వ నిమిషంలో శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్ ద్వారా భారత్‌ను ఆధిక్యంలో ఉంచాడు. ఆ తర్వాత కొద్దికాలానికే ఆధిక్యం దాదాపు రెట్టింపు చేసి మొదటి క్వార్టర్‌ను 1-0తో ముగించాడు. రెండవ క్వార్టర్‌లో న్యూజిలాండ్ స్కోరును సమం చేయడానికి కష్టపడింది. ఆట మధ్యలో వారికి పెనాల్టీ కార్నర్ లభించిని భారత్ డిఫెన్సివ్ యూనిట్ తమ ఆధిక్యాన్ని కాపాడుకుంది. రెండో అర్ధభాగాన్ని భారత్ జోరుగా ప్రారంభించి, ఆధిక్యాన్ని త్వరగా రెట్టింపు చేసుకుంది. కెప్టెన్ సంజయ్ 32వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోరును పెంచాడు. న్యూజిలాండ్ 42వ నిమిషంలో జార్జ్ బేకర్ గోల్ చేయడంతో స్కోరు 2-1తో ముగిసింది. బ్లాక్ స్టిక్స్ 48వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ నుండి బేకర్ మరో స్ట్రైక్‌తో స్కోరును 2-2తో సమం చేసింది. అయితే కార్తీకి 54వ నిమిషంలో క్లీన్‌గా ముగించి ఆధిక్యాన్ని 3-2 చేశాడు.

## అండర్ 19 ఆసియా కప్ టోర్నీకి..

# భారత్ జట్టు ఖరారు



### కెప్టెన్‌గా ఆయుశ్

### డిసెంబరు 14న భారత్-పాక్ పోరు

**న్యూఢిల్లీ:** అండర్ 19 ఆసియా కప్ టోర్నమెంట్‌కు భారత్ జట్టు ఖరారైంది. ఈ టీమ్‌కు ఆయుశ్ మాత్రేను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు ఈ జట్టు వివరాలను శుక్రవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. డిసెంబరు 12 నుండి 21 వరకూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా అండర్ 19 ఆసియా కప్ టోర్నీ నిర్వహించనున్నారు. వన్డే ఫార్మాట్లో నిర్వహించే ఈ ఈవెంట్లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ ఎ నుండి భారత్, పాకిస్తాన్, క్వాలిఫయర్ 1 విజేత, క్వాలిఫయర్ 3 విజేత పోటీపడనుండగా, గ్రూప్ బి నుండి బంగ్లాదేశ్; శ్రీలంక, అఫ్గనిస్తాన్, క్వాలిఫయర్ 2 విజేత రేసులో ఉన్నాయి. ఇక ఈ టోర్నీలో భారత్ డిసెంబరు 12న ఐసిసి అకాడమీ వేదికగా క్వాలిఫయర్ 1 విజేతతో తమ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఇదే వేదికపై డిసెంబరు 14న దాయాది పాకిస్తాన్‌ను ఢీ కొట్టనుంది. అనంతరం అదే నెల 16న ది సెవెన్స్‌లో క్వాలిఫయర్ 3 విజేతతో తలపడనుంది. భారత్ జట్టులో ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, యువరాజ్ గోహిల్, కనిష్క చౌహాన్, ఖిలాన్ ఎ పటేల్, నమన్ పుష్పక్, డి దిపేశ్, హెనిలన ఫటేల్, కిషషన్ కుమార్ సింగ్ (ఫిట్‌నెస్ ఆధారంగా), ఉద్ధవ్ మోహన్, అరోన్ జార్జ్, స్టాండ్ బై ప్లేయర్లుగా రాహుల్ కుమార్, హేముంచుందేశన్, బీకే కిషోర్, ఆదిత్య రావత్ ఉన్నారు.

## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్..

## సెమీఫైనల్లోకి తన్వీ, ఉన్నతి





**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ 2025 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన తన్వీ శర్మ, ఉన్నతి హుడా సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-అమ్స కరుణన్ కూడా చివరి నాలుగు స్థానాలకు చేరుకున్నారు. శుక్రవారం జరిగిన ఇంటర్నేషనల్ సూపర్ 300 టోర్నమెంట్‌లో టీనేజర్ తన్వి శర్మ తన మంచి ఫామ్‌ను కొనసాగించింది. 16 ఏళ్ల ఆమె హాంకాంగ్‌కు చెందిన సిన్ యాన్ హ్యాపీ లోపై 21-13, 21-19 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించి ఈ సంవత్సరంలో తన రెండవ సూపర్ 300 సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే ఉన్నతి హుడా కూడా ఆల్ ఇండియా క్వార్టర్ ఫైనల్‌లో రక్షిత రామ్‌రాజ్‌పై 21-15, 13-21, 21-16 మూడు గేమ్‌లతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, మిథున్ మంజునాథ్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వీరు శనివారం ఒకరితో ఒకరు పోటీ పడతారు. ట్రీసా జాలీ రెండు విభాగాల్లో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో భారత కొత్త మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-హరిహరన్ అంసకరుణన్‌కూడా సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వారు ఆస్ట్రేలియా జంట అండికా రామదియన్స్యా-నోజోమి షిమిజులను వరుస గేమ్‌లలో 21-18, 21-14 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

# భారత్ జిడిపి భళా!




### ఈసారి వృద్ధి రేటు 8.2శాతం నమోదు

### అంచనాలను మించి మెరుగైన వృద్ధి

**ముంబై, నవంబరు 28:** భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి రాణించింది. భారతదేశ జిడిపి భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. ఆరు త్రైమాసికాల గరిష్ఠానికి చేరింది. 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో 5.6శాతం వృద్ధి చెందింది. ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8శాతం నుంచి కోలుకుంది.

ప్రైవేటు మూలధన వ్యయం అంతంతమాత్రంగానే ఉన్నా... గ్రామీణ స్థాయిలో వినియోగం పెరగడం, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల జిడిపి వృద్ధిలో కీలక భూమిక పోషించాయి. పండగ సీజన్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి హేతుబద్ధీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 22న తగ్గించిన జిఎస్‌టి రేట్లు అమల్లోకి వచ్చాయి. దీనికితోడు పండుగ సీజన్ కొనుగోళ్లు కలిసొచ్చి దేశీయంగా వినియోగం పెరిగి వృద్ధికి ఊతం లభిస్తుందని ఆర్థిక వేత్తలు అంచనా వేశారు. కానీ జిఎస్‌టి రేట్ల ప్రభావం పూర్తిగా కనిపించకముందే మెరుగైన జిడిపి గణాంకాలు నమోదుకావడం గమనార్హం.

ముఖ్యంగా జిడిపిలో 14శాతం వాటా కలిగిన తయారీ రంగం 9.1శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఈ వృద్ధి 2.2శాతంగా ఉంది.

భారతదేశ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) డేటా అనేది ఒక నిర్దిష్ట కాలంలో భారతదేశ సరిహద్దులలో ఉత్పత్తి చేసిన అన్ని వస్తువులు, సేవల మొత్తం ద్రవ్య విలువను సూచిస్తుంది. జిడిపి త్రైమాసిక అంచనాలను బెంచ్‌మార్క్ సూచిక పద్ధతిని ఉపయోగించి గణాంకాలను నిర్ధారిస్తారు, అంటే, గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే త్రైమాసికానికి అందుబాటులో ఉన్న అంచనాలను రంగాల పనితీరును ప్రతిబింబించే సంబంధిత సూచికలను ఉపయోగించి సంకలనం చేస్తారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుండి సేకరించిన డేటా ఈ అంచనాల సంకలనంలో విలువైన ఇన్‌పుట్‌లుగా పనిచేస్తుంది.

శుక్రవారం మూడీస్ రేటింగ్స్ 2025లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. సెప్టెంబర్ చివరలో జిఎస్‌టి రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జిడిపి వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని ఎస్‌బిఐ పరిశోధన నివేదిక అంచనా వేసింది. ఎన్‌ఎస్‌ఒ విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను జిడిపి సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఒ) డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవ త్సరం మొత్తం దేశ జిడిపి 8.2 శాతం చొప్పున పెరిగింది.

# పసిడి ధరలు పైపైకి



### ఔన్స్ 5,000 డాలర్లకు పెరిగే చాన్స్

### వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా

### ఆర్థిక సంక్షోభం, ఫెడ్ రేట్ల కోతలే కారణాలు

### గోల్డ్‌మన్ శాక్స్, జెపి మోర్గాన్ అదేమాట

**ముంబై, నవంబరు 28:** దేశీయంగానే కాక, అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ధరలు రోజురోజుకు పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే బంగారం ధర ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. పైగా వచ్చే ఏడాది మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 5,000 డాలర్ల స్థాయికి చేరవచ్చని డబ్ల్యూజిసి సిఇఒ డేవిడ్ టైట్ జోస్యం చెప్పారు. గత అక్టోబరులో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,381 డాలర్ల వద్ద ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ప్రస్తుతం 4,150 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రానున్న రోజుల్లో ఈ పరుగు కొనసాగి, వచ్చే ఏడాదిలో 5,000 డాలర్ల మార్కును తాకవచ్చని డేవిడ్ టైట్ అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండటం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా సంక్షోభంలోకి జారుకుంటుండటం వంటి అంశాలు బంగారం ధరకు మద్దతుగా నిలుస్తాయని టైట్ వివరించారు. దీనికి తోడు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున పసిడిని కొనుగోలు చేయడం, జపాన్‌లో అధిక ద్రవ్యోల్బణం కూడా బులియన్ మార్కెట్‌కు కలిసొస్తాయని ఆయన పేర్కొన్నారు. కేవలం డబ్ల్యూజిసి మాత్రమే కాదు, గోల్డ్‌మన్ శాక్స్, జెపి మోర్గాన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు సైతం వచ్చే ఏడాది బంగారం ధర 5,000 డాలర్లకు చేరుతుందని గతంలోనే అంచనాలు విడుదల చేయడం గమనార్హం.

## పాక్ పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎఇ

**లండన్, నవంబరు 28:** పాకిస్థాన్ పౌరులకు వీసాల జారీని నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ప్రకటించింది. యూఎఇకి వచ్చిన తర్వాత పాకిస్థానీలు భిక్షాటన, నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణాలతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం యుఎఇ కేవలం దౌత్య, బ్లూ పాస్‌పోర్ట్‌లు ఉన్నవారికి మాత్రమే వీసాలు మంజూరు చేస్తోంది. చాలా తక్కువ మందికి, అది కూడా ఎన్నో ఇబ్బందుల తర్వాత వీసాలు లభిస్తున్నాయని సెనేటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల కార్యదర్శి సల్మాన్ చౌదరి స్వయంగా ధ్రువీకరించారు. సెనేట్ మానవ హక్కుల కమిటీ సమావేశంలో సల్మాన్ చౌదరి మాట్లాడుతూ..యుఎఇ విధించిన ఈ నిషేధాన్ని తొలగించడం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలు, ముఖ్యంగా దుబాయ్, అబుదాబి పాకిస్థానీ ఉద్యోగార్థులకు ప్రధాన గమ్యస్థానాలు. ఏటా 8 లక్షల మందికి పైగా పాకిస్థానీలు గల్ఫ్ దేశాలకు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటారు.

## ఆసియాలో టాప్- 3



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025' లో భారత్ మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలోనిలవగా, చైనా రెండో స్థానంలో ఉంది. నాలుగు, ఐదు స్థానాల్లో జపాన్, రష్యాలున్నాయి. పాకిస్తాన్ 16వ స్థానంలో ఉంది. ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనావేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం వంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకోవడమే కాకుండా, తొలిసారిగా మేజర్ పవర్ హోదాను అందుకుంది. కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థ్యం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ, చైనాతో మాత్రం ఇంకా చాలా వ్యత్యాసం ఉందని నివేదిక స్పష్టంచేసింది. ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా, 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది.

## స్విస్ బ్యాంక్ ఖాతాలపై ఐటీ నజర్




**న్యూఢిల్లీ, నవంబరు 28:** విదేశాల్లో ప్రధానంగా స్విస్‌బ్యాంకుల్లో బడాబాబులు దాచుకున్న సొమ్ముపై ఐటీశాఖ ఆరా తీస్తోంది. స్విట్జర్లాండ్‌తోసహా పలు దేశాలతో కుదిరిన సమాచార మార్పిడి ఒప్పందం (ఎఇఒఐ) ఆధారంగా విదేశాల్లో లెక్కచూపని ఆస్తులు కలిగిన 24, 678 మందిని ఐటీశాఖ అధికారులు గుర్తించింది. వీరికి విదేశాల్లో సుమారు రూ.29,208 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఆస్తులతో పాటు వీరు దాదాపు రూ.1,089.88 కోట్ల విదేశీ ఆదాయాన్నికూడా తమ ఐటీ రిటర్న్‌లలో చూపలేదని అధికారులు గుర్తించారు. విదేశాల నుంచి అందిన సమాచారాన్ని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైల్ చేసిన రిటర్న్‌లతో పోల్చి చూడటం ద్వారా ఈ బడాబాబుల గుట్టు రట్టయింది. ఈ జాబితాలో పలు ప్రముఖ కంపెనీల ఉన్నతోద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ లోగా సవరించిన ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయాలంటూ త్వరలోనే వీరందరికీ నోటీసులు జారీ చేసింది.

## స్వల్ప నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

### పరిమిత శ్రేణిలోనే సాగిన ట్రేడింగ్



**ముంబై, నవంబరు 28:** ప్రపంచ దేశాల ఆర్థిక మందగమనం దేశీయ స్టాక్ మార్కెట్లపై పడింది. దీంతో శుక్రవారం ఫ్లాట్‌గా ముగిశాయి. మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో రోజంతా సూచీలు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 13.71 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 85,706.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 12.6 పాయింట్లు క్షీణించి 26,202.95 వద్ద ముగిసింది. రోజంతా నిఫ్టీ 26,190 నుంచి 26,281 పాయింట్ల మధ్య ట్రేడ్ అయింది. సెన్సెక్స్ షేర్లలో హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యుఎల్), సన్ ఫార్మా, మహీంద్రా మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడి మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. మరోవైపు, పవర్ గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయి సూచీలపై ఒత్తిడి పెంచాయి. రంగాల వారీగా మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ ఐటీ, రియల్టీ, ఆయిల్ గ్యాస్ సూచీలు 0.69 శాతం వరకు నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఆటో 0.62 శాతం, నిఫ్టీ ఫార్మా 0.59 శాతం మేర లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.11 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.27 శాతం చొప్పున నష్టపోయాయి. అమెరికా బాండ్ లాభాలు తగ్గడం, దేశీయ సంస్థాగత మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు కొనసాగడం సానుకూలంగా ఉన్నప్పటికీ, రూపాయి విలువలో అస్థిరత, కొన్ని బ్యాంకు కౌంటర్లలో లాభాల స్వీకరణ కారణంగా ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at plot Nos,: 56, 27, 28 , Block GXX, Autonagar, VIJAYAWADA-520 007. Cell [illegible] Responsible for selection of news under the PRB Act.Regd.: Postal Licence No.H/VJ-292. 2012 / 2014 Air Surcharge: Delhi : 4